
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



నిర్మలా సీతారామన్ రోష్నీ నాడార్ కిరణ్ మజుందార్ షా
ముగ్గురు శక్తిమంతమైన భారతీయ మహిళలు 5

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 316 పేజీలు: 10+4 వెల: 6.50

# 'పుష్ప' అరెస్టు.. బెయిలు



శుక్రవారం హైదరాబాద్‌లో అర్జున్‌ను అరెస్టు చేసి తీసుకువెళుతున్న పోలీసులు

## అల్లు అర్జున్‌కు 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు

## హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిలుతో నేటి ఉదయం విడుదల

### రోజంతా నాటకీయ పరిణామాలతో చంచల్‌గూడ జైలువద్ద కొన్ని గంటలపాటు తీవ్ర ఉత్కంఠ

### హైకోర్టు నుంచి బెయిలు ఉత్తర్వుల కాపీ ఆలస్యం కావడంతో రాత్రంతా జైలులోనే అల్లు అర్జున్

### అండర్ ట్రయల్‌గా పరిగణించి మంజీరా క్లాస్-1 బ్యారక్‌లో ఉంచిన అధికారులు

### సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో అర్జున్‌ను ఎ11గా పేర్కొన్న పోలీసులు

**హైదరాబాద్, (చిక్కడపల్లి. సైదాబాద్) డిసెంబరు 13, ప్రభాతవార్త:** పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటకు సంబంధించినకేసులో శుక్రవారం మధ్యాహ్నం అరెస్టయిన హీరో అల్లుఅర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్‌ఇచ్చినా ఈ ఉత్తర్వులు జైలు అధికారులకు ఆలస్యంగా అందడంతో చంచల్‌గూడ జైలులో రిమాండు ఖైదీగా వుండిపోయారు. అల్లు అర్జున్ విడుదలపై రాత్రి 11 గంటల వరకు సస్పెన్స్ కొనసాగినా చివరకు హైకోర్టు ఉత్తర్వులు ఆలస్యమవడంతో ఆయన విడుదల శనివారం ఉదయానికి వాయిదా పడింది. దీనిపై జైలు అధికారులు హోంశాఖకు సమాచారం అందించారు. మరోవైపు అల్లు అర్జున్‌ను చంచల్‌గూడ జైలు అధికారులు అండర్ ట్రయల్ ప్రిసినర్‌గా గుర్తించి మంజీరా క్లాస్ 1 స్పెషల్ బ్యారక్‌లో విడిది ఏర్పాటు చేశారు. కాగా అల్లు అర్జున్ అరెస్టు, చిక్కడపల్లి పోలీసు స్టేషన్, >>2



శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం రేవంత్ రెడ్డి

## వెనుకబడిన జిల్లాల కోసం 1800 కోట్లు ఇవ్వండి

### ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ. 408 కోట్లు ఏపి నుంచి ఇప్పించండి

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు13:** రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో పార్లమెంట్‌లోని ఆమె ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచిరావల్సిన గ్రాంటుపైచర్చించారు. పునర్విభజనచట్టంలో తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు అంగీకరించారని ఆయన గుర్తు చేశారు.

2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించిన గ్రాంటును ఇప్పటి వరకు విడుదల చేయలేదని, నాలుగేళ్లకు కలిపి పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునర్విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్‌భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల >>2



## ఆ ఘటనతో అల్లు అర్జున్‌కు సబంధం లేదు..

### కేసును విత్‌డ్రా చేసుకుంటా -మృతురాలు రేవతి భర్త భాస్కర్

2లో



## చట్టం ముందు అందరూ సమానులే

### బాధిత కుటుంబానికి జవాబుదారీ ఎవరు? చనిపోయిన మహిళ కుమారుడు ఇంకా కోమాలోనే ఉన్నాడు

### - ఢిల్లీలో ఓ ఛానల్ ఇంటర్వ్యూలో సిఎం రేవంత్

## కాజీపేటలో ఇంటెగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి

7లో

### రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన సిఎం రేవంత్



## మోహన్‌బాబు ముందస్తు బెయిలు పిటిషన్ డిస్మిస్

### వచ్చే గురువారానికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** తనపై నమోదైన హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మోహన్‌బాబు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు తిరస్కరించింది దీనికి సంబంధించిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీనికి సంబంధించిన తదుపరి విచారణను వచ్చే గురువారానికి హైకోర్టు వాయిదా వేసింది. మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయిన విషయం తెలియడంతో పహాడిషరీఫ్ పోలీసులు ఆయనను అరెస్టు చేసేందుకు జల్‌పల్లిలోని ఫాంహౌజ్‌కువెళ్లారు. అక్కడ మోహన్‌బాబు కనిపించలేదు. ఆయన పెద్ద కుమారుడు విష్ణుకూడా లేకపోవడంతో >>2



శుక్రవారం నిజాంసాగర్ నుంచి నీటిని విడుదల చేసి పూజలు చేస్తున్న మంత్రి ఉత్తమ్. చిత్రంలో పోచారం తదితరులు.

## ఐదేళ్లలో 30 లక్షల ఎకరాలకు సాగునీరు

### ఎస్సారెస్పీ, నిజాంసాగర్ ఆధునీకరణతో ఇబ్బడిముబ్బడిగా పంటలు

### రబీ పంటకు నీటి విడుదల చేసిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,డిసెంబరు 13,ప్రభాతవార్త:** శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, నిజామ్‌సాగర్ ప్రాజెక్టులను ఆధునీకరించి వచ్చే ఐదేళ్లలో మరో 30లక్షల ఎకరాలకు సాగునీటి పారకం విస్తరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధం అవుతోందని నీటిపారుదలశాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా మెండోరలో ఎస్ఆర్ఎస్‌పి విశ్రాంతిభవనంలో ఎమ్మెల్యేలతో ఆయన సమీక్ష సమావేశం జరిపారు. సమీక్షలో ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, వేముల ప్రశాంతరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్‌బొజ్జ జిల్లా కలెక్టర్ రాజీవ్ హనుమంతు సహా ఉన్నతాధికారులు పాల్గొని సమీక్ష చేశారు. అంతకు మందు నిజామ్‌సాగర్ నుంచి రబీపంటకు నీటిని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విడుదలచేశారు. ఎస్సారెస్పీ జలాశయం సామర్థ్యం పూడికతో 80టిఎంసిలకు కుదించిబడిందని ఆయనవెల్లడించారు. 112 టిఎంసిలకు సామర్థ్యంను పునరుద్ధరణకు విశ్వీకరణమైన పూడికతీత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని మంత్రి ఆదేశించారు. ఖరీఫ్ రబీసీజన్‌లో 12.5లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తూ ఎస్సారెస్పీ రైతులకు జీవనాధారంగా ఉందని ఆయన తెలిపారు. ఎత్తిపోతల పథకాలను మెరుగు పరచడం, ఆయకట్టు చివరి ప్రాంతాలకు >>2

## నేడు గురుకుల హాస్టళ్ల బాట





### సిఎం రేవంత్, డి.సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేల సందర్శన

### అదే బాట పట్టనున్న కలెక్టర్లు, ఐపిఎస్‌లు

### అక్కడే విద్యార్థులతో పంక్తి భోజనం, పరిస్థితులపై సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు13:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్లో పరిస్థితులను స్వయంగా అంచనా వేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిలతో సహా రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు సీనియర్ ఐఎస్ ఐపిఎస్ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను రేపు శనివారం నాడు వ్యక్తిగతంగా సందర్శించనున్నారు. అక్కడే విద్యార్థులతో కలసి భోజనం చేసి పరిస్థితులను అంచనా వేయనున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల హాస్టళ్లలోని దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు డైట్‌చార్జీలు 40, కాస్మోటిక్‌చార్జీలు 200శాతం పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు రాష్ట్రంలోని పాఠశాలలో రూ. 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించింది. హాస్టళ్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్‌కూడా ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా శ్రీకారంచుట్టింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతంఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటి హాస్టల్లో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించడంతోపాటు మెరుగైన విద్యబోధనా అవకాశాలను పెంపొందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టల్లో పర్యటించి పరిస్థితులను స్వయంగా సమీక్షించనుంది.

**ముఖ్యమంత్రి, మంత్రుల, పర్యటన వివరాలు :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్ జిల్లాలలోని ఏదో ఒక సంక్షేమ హాస్టల్‌లో ఆకస్మిక తనికీ నిర్వహిస్తారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లాలోని ఎంజెపిబిసిడబ్ల్యుఆర్ జెసీ (బాలికలు) మధిర పాఠశాల,బోనకల్‌లో తనిఖీలు నిర్వహించనున్నారు. మంత్రులు దామోదర రాజనరసింహ, భూపాలపల్లి జిల్లాలోని ఎంజెపిబిసిడబ్ల్యుఆర్ జెసి(బాలికలు), మైలారం గ్రామం, ఘన్‌పూర్‌లలో, డి.శ్రీధర్ బాబు, భూపాలపల్లి జిల్లాలోని ఎంజెపిబిసిడబ్ల్యుఆర్ జెసి(బాలికలు), మైలారం గ్రామం, ఘన్‌పూర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం జిల్లాలోని టిజిటిడబ్ల్యుఆర్ జెసి (బాలికలు), మాదిరిపురం, తిరుమలాయపాలెం, పొన్నంప్రభాకర్, టిజిటిడబ్ల్యుఆర్ జెసి(బాలురు),షేక్‌పేట, హైదరాబాద్, కొండాసురేఖ, టిజిటిడబ్ల్యుఆర్‌జెసి(బాలురు), హతనూర, సంగారెడ్డి, డి అనసూయ సీతక్క, ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు), నేరడిగొండ, ఆదిలాబాద్, తుమ్మల నాగేశ్వరరావు, ఏకలవ్య మోడల్ ఆర్ఐ,టిడబ్ల్యుడి, గండుగులపల్లి, దమ్మపేట మండలం, భద్రాద్రికొత్తగూడం, జూపల్లికృష్ణారావు, టిజిటిడబ్ల్యుఆర్ జెసి(బాలికలు), కొల్లాపూర్, నాగర్ కర్నూలలో తనిఖీలు నిర్వహించనున్నారు.

## రైతుల రుణ పరిమితి రూ.2 లక్షలకు పెంపు

### రిజర్వ్ బ్యాంక్ కీలక ఉత్తర్వులు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాత వార్త:** రైతులకు రిజర్వ్ బ్యాంక్ శుభవార్త తెలిపింది. వ్యవసాయ అవసరాలకు బ్యాంకులు ఇచ్చే రుణపరిమితిని పెంపుదలచేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ అవసరాలు, పంటల సాగుకు ఎలాంటిపూచీకత్తులేకుండా బ్యాంకులు ఇవ్వాల్సిన గరిష్ఠ రుణ పరిమితిని ప్రస్తుతం ఉన్న 1.60 లక్షల రూపాయలనుంచి 2 లక్షల రూపాయలకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. వచ్చే నెల ఒకటిలోగా ఈ ఆదేశాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమల్లోకి తీసుకురావాలని ఆదేశించింది. రుణ పరిమితి పెంచినట్లు రైతులందరికీ తెలిసేలా అన్ని >>2

## కాసులు కొడితే ధాన్యం రాశులు!



- బకాయిలు చెల్లించని మిల్లులు
- డబుల్ షిఫ్టింగ్‌ల పేరిట దోపిడికి రంగం సిద్ధం
- ప్రభుత్వ ఖజానాకు భారీగా చిల్లు
- ఆదిలాబాద్ నుంచి గద్వాల వరకు అక్రమాల పంట
- బియ్యం సేకరణకు మళ్లీ గడువు పెంపు

**హైదరాబాద్, డిసెంబరు 13,ప్రభాతవార్త:** రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపుకు బ్యాంకు గ్యారెంటీలు, మిల్లు సామర్థ్యాలు అంటు ప్రమాణాలు పక్కనబెట్టి అమ్యామ్యాల కాసులు కొడితే దండిగా ధాన్యం కేటాయింపులు రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకుంటున్నాయి. తెలంగాణలో సంవత్సరం క్రితం ఏర్పడి కాంగ్రెస్ ప్రభుత్వం కస్టమ్‌మిల్లింగ్ అక్రమాలను అరికట్టడానికి ఎన్ని విధాలుగా ప్రయత్నించినా క్షేత్రస్థాయి అధికారులు, రైసుమిల్లర్లు పాలకులను బురిడి కొట్టిస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం 3368 రైసుమిల్లులు ఉండగా అందులో అందులో 1177 మిల్లులు ఒకటి నుంచి నాలుగైదు సీజన్ల బియ్యం బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వఖజానాకు కన్నం కొట్టాయి. బకాయిలు చెల్లించడానికి రాష్ట్రప్రభుత్వం డిసెంబరు తుదిగడువు పెట్టడంతో తాత్కాలికంగా బయటపడేందుకు జిల్లాలో రైసుమిల్లర్లు అధికారులు కొత్తకొత్త ఎత్తుగడలతో ధాన్యం కేటాయింపు దందాను నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వివాదాస్పదంగా మారిన బియ్యం కోటాను పూర్తి చేయడానికి జనవరి 20 గడువుకూడా పొడిగించారు.రాష్ట్రంవ్యాప్తంగా 2018 ధాన్యం బకాయిల అత్యంత వివాదాస్పదంగా మారింది.

2022-23,2023-24 సంవత్సరాలకు సంబంధించి రెండు సీజన్‌లకు చెందిన సిఎంఆర్ కోటా ఇప్పటికీ పూర్తి పూర్తికాలేదు. 2024 ధాన్యం కెటాయింపులవిషయంలో రాష్ట్రప్రభుత్వం మిల్లర్లనుంచి బ్యాంకు గ్యారెంటీ తీసుకొనేందుకు షర్తు విధించింది. ప్రభుత్వ జరిమానా 25శాతంతో పాటు, మిల్లు సామర్థ్యంపై 25 శాతం >>7

## అధ్యాపక పోస్టుల భర్తీకి విసిల కమిటీ

### మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశం

### ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళా వర్సిటీ బిల్లు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందుకు సంబంధించి శుక్రవారం జరిగిన విసిల సమావేశంలో ముగ్గురు వీసీలతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని వర్సిటీల్లో ఖాళీ అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకం కోసం కమిటీ తగిన మార్గదర్శకాలను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించింది. అలాగే యూనివర్సిటీల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్ యూనివర్సిటీ విసిలకి సూచించారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకం కోసం ముగ్గురు విసిలతో కమిటీని ఏర్పాటు చేశారు. నియామకాలకోసం కమిటీ ఇతర రాష్ట్రాల్లో వ్యవహారిస్తున్న తీరును పరిశీలించనుంది. పరిశీలించిన అనంతరం కమిటీ ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వానికి కమిటీ సమర్పించే సమయంలో గతంలో ఉన్నట్టుగానే నియామకాలను యూనివర్సిటీగానే చేపట్టాల్సి వచ్చినప్పటికీ.. స్క్రీనింగ్ టెస్ట్‌ను నిర్వహించాలని ప్రతిపాదించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గతంలో స్క్రీనింగ్ టెస్ట్ లేకుండా నేరుగా ఇంటర్వ్యూలను నిర్వహించే వారు.. కానీ ఇప్పుడు స్క్రీనింగ్ టెస్ట్ >>2



శుక్రవారం మధ్యాహ్నం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లు అర్జున్, ఆయన తండ్రి అరవింద్

# 'పుష్ప' అరెస్టు

>> గాంధీ ఆసుపత్రికి, నాంపల్లి కోర్టుకు, అనంతరం చంచల్‌గూడకు తరలించిన సందర్భంలో ఆయనను చూసేందుకు ప్రజలు భారీగా తరలిరావడంతో పోలీసులు భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అనూహ్యరీతిలో హీరో అల్లు అర్జున్‌ను పోలీసులు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో అరెస్టు చేయడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. ఈ నెల నాలుగవ తేదీ రాత్రి సంధ్య థియేటర్‌లో పుష్ప ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోగా ఆమె కుమారుడు ఇప్పటికీ చావుబతుకుల మధ్య పోరాడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన తరువాత సంధ్య థియేటర్ యజమాని సహా 11 మందిపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేయడం విదితమే. ఈ కేసులో ఇప్పటి వరకు ఏడుగురు అరెస్టయ్యారు. వీరంతా జైల్లో ఉన్నారు. ఇక ఇదే కేసులో ఏ11గా వున్న అల్లు అర్జున్ తనపై నమోదైన కేసుతో పాటు సంధ్య థియేటర్‌పై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో విచారణ జరుగుతుండగానే చిక్కడపల్లి ఎసిపి రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్‌లు తమ బృందంతో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లోగల అల్లు అర్జున్ ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో ఇంట్లో టీ షర్ట్, షార్ట్ నిక్కర్‌తో అల్లుఅర్జున్ టీ తాగుతున్నారు. పోలీసులు తన ఇంటికి రావడంతో అల్లు అర్జున్ షాక్‌కు గురై ఎందుకు వచ్చారని అడిగారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట కేసుకు సంబంధించి నమోదైన కేసులో అరెస్టు చేస్తున్నట్లు చెప్పి, ఇందుకు సహకరించాలని కోరారు. దీని తరువాత దుస్తులు మార్చుకొని వస్తానని అల్లు అర్జున్ బెడ్ రూంకు వెళ్ళగా పోలీసులు ఆయన వెంట వెళ్లడంతో ఇదేంటి మీరు ఇంట్లోకి వస్తున్నారని అర్జున్ అసహనం వ్యక్తం చేశారు. దీని తరువాత అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించి అరెస్టు ప్రక్రియను చేబట్టారు. అనంతరం 2.50 గంటల సమయంలో అల్లు అర్జున్‌ను వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్యుల చేత పరీక్షలను నిర్వహించి ఆ తరువాత నేరుగా మధ్యాహ్నం 3.20 గంటల సమయంలో నాంపల్లి కోర్టుకు తరలించారు. కాగా నాంపల్లి కోర్టులో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై రెండు గంటలకు పైగా వాడిగా వాదనలు జరిగాయి. అల్లు అర్జున్‌పై నమోదు చేసిన 105, 118 (1) సెక్షన్లు అన్యాయమని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో గురించి పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చామని, ఇందుకు వారు సరేనని సమాచారం ఇచ్చారని అల్లు అర్జున్ తరపు న్యాయవాది తెలిపారు. అయితే దీనిని ప్రభుత్వ తరపు న్యాయవాది ఖండించారు. ప్రీమియర్ షోకు అనుమతి ఇవ్వనప్పటికీ అల్లు అర్జున్ సహా ప్రముఖులు వస్తున్న విషయమై సమాచారం ఇస్తే వారెవరూ రావద్దని పోలీసులు నిర్వాహకులకు పోలీసులు ముందుగానే చెప్పారని ఆయన తెలిపారు. పోలీసుల సూచనలను నిర్వాహకులు పెడచెవిన పెట్టి ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ సహ మరి కొందరు వచ్చారని ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ రావడం వల్లే తొక్కిసలాట జరిగిందని, ఇందుకు నిర్వాహకులతో పాటు అల్లు అర్జున్ కూడా కారణమని పోలీసుల విచారణలో తేలిందని ఆయన వాదించారు. ఇరువర్గాల వాదనలు వాడి వేడిగా రెండు గంటల పాటు సాగాయి. ఓవైపు అల్లు అర్జున్ క్వాష్ పిటిషన్‌తో పాటు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు జరుగుతుండగానే నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌కు రెండు వారాల రిమాండు విధించింది. దీని తరువాత అల్లు అర్జున్‌ను పోలీసులు భారీ బందోబస్తు మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. సాయంత్రం ఐదు గంటల తరువాత అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలులోపలికి వెళ్లిన తరువాత ఆయనకు నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అల్లు అర్జున్‌పై నమోదు చేసిన 105 118 (1) సెక్షన్లు ఎంతవరకు సబబని హైకోర్టు పోలీసులను ప్రశ్నించింది. ఈ సెక్షన్లు అల్లు అర్జున్‌కు వర్తించవని హైకోర్టు పేర్కొంది. అల్లు అర్జున్ సినిమా హీరో అయినప్పటికీ ఆయనకు కూడా జీవించేహక్కు వుందని, సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనలో ఆయన పాత్ర వుందని ఎలా అంటారు?అని హైకోర్టుప్రశ్నించింది. ఈ కేసులో ఆయన పోలీసుల విచారణకు సహకరించలేదా..? ఇంకేమైనా కారణాలు వున్నాయా.... అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ కేసులో ఇదే సెక్షన్లపై అరెస్టయిన మిగతా ముగ్గురిని కూడా విడుదల చేయాలని ఆదేశించింది. ఈ కేసులో మరణించిన రేవతి విషయంలో అల్లు అర్జున్ సానుభూతి వ్యక్తం చేశారని, అటువంటి సమయంలో మొత్తం కేసును అల్లు అర్జున్‌పై మోపడం సరైంది కాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. అల్లు అర్జున్‌కు నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. 50 వేల రూపాయల వ్యక్తిగత పూచీకత్తుతో విడుదల చేయాలని చంచల్‌గూడ జైలు అధికారులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు మధ్యంతర బెయిల్‌కు సంబంధించిన ఉత్తర్వులు అందిన వెంటనే అల్లు అర్జున్‌ను విడుదల చేసేందుకు వీలుగా చంచల్‌గూడ జైలు అధికారులు ఆయనను జైలు సూపరింటెండెంట్ కార్యాలయంలోనే కూర్చునేందుకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో అల్లు అర్జున్ జైలు నుంచి విడుదల అయితే ఇంటికి తీసుకువెళ్లేందుకు కుటుంబ సభ్యులు, ఫ్యాన్స్ బయట వేచిచూసారు. అయితే రాత్రి పదిన్నర గంటల సమయంలో మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల కాపీ జైలు అధికారులకు అందడంతో ఆలస్యం అయిన కారణంగా అల్లు అర్జున్‌ను జైలు అధికారులు విడుదల చేయలేదు. శనివారం ఉదయం ఆయన ను విడుదల చేయనున్నట్లు జైలు అధికారులు తెలిపారు. అనంతరం అల్లు అర్జున్ కోసం జైల్లో మంజీరా క్లాస్ 1 స్పెషల్ బ్యారక్‌లో ప్రత్యేకమైన గదిని సిద్ధం చేసి అందులో వసతి కల్పించారు. ఇదే సమయంలో ఆయనకు అండర్ ట్రయల్ ప్రిజనర్ నంబర్‌ను కేటాయించారు.



పోలీసులతో వెళ్లే ముందు భార్యను చుంబిస్తున్న అర్జున్

# పోస్టుల భర్తీకి విసిల కమిటీ

>> అనంతరం ఇంటర్వ్యూలను నిర్వహించాలని ప్రతిపాదనలను రూపొందించే అవకాశం ఉంది. మహిళా యూనివర్సిటీకి సంబంధించిన నవరణ బిల్లును ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే పెట్టనున్నారని విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్ విసిల సమావేశంలో చెప్పినట్లు తెలిసింది. ఇప్పటికే మహిళా యూనివర్సిటీలో చేరి పీజీ పూర్తిచేసిన వారికి.. డిగ్రీ కోర్సులను కొనసాగిస్తున్న వారికి నష్టం జరగకుండా ఉండేలాగా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల వీసీలతో ఉన్నత విద్యా మండలి శుక్రవారం సమావేశం నిర్వహించింది. సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు. సమావేశానికి ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ మహమూద్, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తో పాటు ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, కాకతీయ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి, మహాత్మాగాంధీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్.. వైస్‌ఛాన్సలర్లు తమ విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లను గుర్తించి వాటిని ముఖ్యమంత్రికి సమర్పించాలని వివరణాత్మకంగా పంపించాలని సూచించారు. విశ్వవిద్యాలయాలలో నియామక విధానాలను, సూపర్ యాన్యుయేషన్ విధానాలు మరియు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఏఎస్) ప్రమోషన్లకు సంబంధించిన సవాళ్లకు పరిష్కరించుటకు ఉన్నత విద్యాశాఖలోని యూజీసీ నిబంధనలు మరియు జీవో ఎంఎస్ నంబర్ 15కు అనుగుణంగా బోధనా సిబ్బంది నియామకానికి సంబంధించిన విధివిధానాలను సిద్ధం చేయడానికి ముగ్గురు వీసీలతో కమిటీని ఏర్పాటుచేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి కమిటీ ఛైర్మన్‌గానూ, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, మహాత్మాగాంధీ వర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్టాఫ్ హుస్సేన్ సభ్యులుగా కొనసాగుతారు. వారితోపాటు ఇద్దరు విద్యారంగ నిపుణులు కమిటీలో కొనసాగుతారు.

# 1800 కోట్లు ఇవ్వండి

>> కమిషన్, జ్యుడిషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకు అయిన రూ.703.43 కోట్లను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని.. అందులో ఆంధ్రప్రదేశ్ వాటా రూ.408.49 కోట్లను తెలంగాణకు చెల్లించాల్సి ఉందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ మొత్తం చెల్లింపునకు ఆంధ్రప్రదేశ్ సమ్మతి తెలిపిందని, కేంద్ర హోం శాఖ సైతం ఆ మొత్తం తెలంగాణకు చెల్లించాలని ఏపీకి లేఖలు రాసిందని సీఎం వివరించారు. అయినప్పటికీ ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ఆ మొత్తాన్ని తెలంగాణకు చెల్లించలేదని...ఆ రూ.408.49 కోట్లను వడ్డీతో సహా తెలంగాణకు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుంచి ఏకపక్షంగా రూ.2,547.07 కోట్ల రికవరీకి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు.

# చట్టం ముందు అందరూ సమానులే: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు13:** సినీ హీరో అల్లు అర్జున్ అరెస్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందిస్తూ ఒక ప్రాణం పోయినా అరెస్ట్ చేయవద్దా? అని ప్రశ్నించారు. తప్పు ఎవరు చేసినా తప్పే... చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు. అల్లు ఆర్జున్ థియేటర్ వద్ద కారులోంచి బయటికి వచ్చి చేతులూపి హడావిడి చేశారని, కారులో వచ్చి సినిమా చూసి వెళ్తే ఎటువంటి సమస్య ఉండకపోయేది కాదని వ్యాఖ్యానించారు. దీంతో జనం పెద్ద ఎత్తున ఎగబడ్డారు కంట్రోల్ కాలేదని, సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనపై క్రిమినల్ కేసు బుక్ అయిందన్నారు. శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో ఓ టీవీ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఒక ప్రశ్నకు స్పందిస్తూ పై విధంగా వ్యాఖ్యానించారు. అల్లు అర్జున్‌ను ఈ కేసులో ఏ11గా పోలీసులు పెట్టారని, అల్లు అర్జున్ అరెస్ట్ చేయడంలో చట్టం తన పని తాను చేసుకుపోయిందన్నారు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని. ఆమె కొడుకు ఇంకా జీవన్మరణ సమస్యతో బాధపడుతున్నారని, ఆ అబ్బాయి ఇంకా కోమాలో ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో సల్మాన్‌ఖాన్, సంజయ్‌దత్‌లు ఎందుకు అరెస్ట్ అయ్యారు?అని ప్రశ్నించారు. దేశంలో అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ఉంది,దానికి అనుగుణంగానే చట్టం పనిచేస్తుందన్నారు. పది రోజుల తర్వాత పోలీసులు అల్లు ఆర్జున్ ఇంటికి వెళ్లారని, జనం ప్రాణం పోయింది అయినా కేసు పెట్టొద్దా? అని ప్రశ్నించారు. ఫిలింస్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా చట్టం ఉండదని పేర్కొన్నారు. రియల్‌స్టేట్‌వాళ్లు స్థలాలు అమ్ముకొని సంపాదించుకుంటారని, ఫిలిం స్టార్ డబ్బులు పెట్టి సినిమాలు తీసి సంపాదించుకుంటారని, అది వ్యాపారంఅని, ఇందులో ఇచ్చిపుచ్చుకోవడం ఏముందన్నారు. అల్లు ఆర్జునన ఏమైనా భారత్-పాకిస్తాన్ బోర్డర్‌లో యుద్ధం చేశాడా? దేశం కోసం పాకిస్తాన్‌తో యుద్ధం చేసిందేమీ లేదన్నారు. తొక్కిసలాటలో చనిపోయిన కుటుంబం ఎలా ఉందని ఎవరు అడగడం లేదన్నారు. చనిపోయిన మహిళ కుమారుడు ఇంకా కోమాలో ఉన్నారు. తిరిగి కోలుంటే వారి అమ్మ కనిపించదని వ్యాఖ్యానించారు. అల్లు ఆర్జున్ మామ చిరంజీవి కాంగ్రెస్ నేత, అల్లు ఆర్జున్‌కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ నేత... నాకు బంధువు,అల్లు ఆర్జున్ భార్య మాకు బంధువు అన్నారు. హోం శాఖ నావద్ద ఉందని, ఈ కేసుకు సంబంధించి నటువంటి రిపోర్ట్ నాకు తెలుసునన్నారు.పుష్ప2 బెనిఫెట్ షోకు మేమే పర్మిషన్ ఇచ్చాం, సరైన ఏర్పాట్లు లేకుండా ఆయనే థియేటర్‌కు వచ్చాడన్నారు. అల్లు ఆర్జున్ కారెక్కి నమస్కారం చేస్తూ ర్యాలీ చేశారని, ఒక మహిళ చనిపోయిందని, ఓబాబు చావు బతుకుల్లో ఉన్నాడని,దీనిపైమేము కేసు పెట్టకపోతే మమ్మల్ని అడగరా? అని సిఎం ప్రశ్నించారు.

# పిటిషన్ డిస్మిస్

>> పనివారితో మాట్లాడి వివరాలను సేకరించారు. మోహన్‌బాబు ఆయన పెద్ద కుమారుడు విష్ణులతో మాట్లాడేందుకు పోలీసులు ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదని తెలిసింది.


మోహన్ బాబు కోసం పహాడీషరీఫ్ పోలీసులు జూబ్లీహిల్స్ నివాసం వద్దకు కూడా వెళ్లి వాకబు చేశారని, అక్కడ కూడా సమాచారం లేదని తెలిసింది. మరోవైపు దీనిపై పహాడీషరీఫ్ పోలీసులు మీడియాతో మాట్లాడుతూ మోహన్‌బాబు ముందస్తు బెయిల్ డిస్మిస్ అయిన మాట వాస్తవమే అయనా ఆయన పరారీలో లేరని తెలిపారు. ఈ విషయమై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను వారు ఖండించారు.

## అర్జున్ రావడంవల్లే
# తొక్కిసలాట
## -కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** సంధ్య థియేటర్‌లో ఈ నెల నాలుగవ తేదీన పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌ను శుక్రవారం మధ్యాహ్నం పోలీసులు అరెస్టు చేయడం సంచలనం రేపింది. దీనిపై సిటీ కొత్వాల్ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ రావడం వల్లే తొక్కిసలాట జరిగందని తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే కొందరు నిందితులు అరెస్టు కాగా అల్లు అర్జున్‌ను శుక్రవారం అరెస్టు చేశామని ఆయన తెలిపారు. ఆయనను కోర్టులో హాజరు పరిచి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆనంద్ తెలిపారు.

# అల్లు అర్జున్ కేసులో మరో ట్విస్ట్
## సంచలనంగా మారిన పర్మిషన్ లెటర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 13 ప్రభాతవార్త:** సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అరెస్టు అయిన అల్లు అర్జున్‌కు గాంధీ ఆసుపత్రిలో వైద్యపరీక్షల అనంతరం నాంపల్లి క్రిమినల్‌కోర్టులో హాజరు పరిచారు. కోర్టు పద్నాలుగు రోజుల జ్యూడిషియల్ కస్టడీ విధించడంతో ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించేందుకు పోలీసులు సన్నద్ధ మవుతున్న తరుణంలో సంధ్యాథియేటర్ యాజమాన్యం బయటపెట్టిన ఓలేఖవైరల్‌గా మారింది. ఈ నెల 4న పుష్ప-2 ప్రీమియర్ షో గురించి ముందుగానే నగర పోలీసుకమిషనర్‌కు థియేటర్ యాజమాన్యంలేఖరాసింది. ఆరోజురాత్రి హీరోతో పాటు పలువురు ప్రముఖులు వస్తున్నారని, అవసర మైన పోలీసుబందోబస్తు కల్పించాలని కోరుతూ లేఖలో కోరారు. ఈ లేఖను విడుదల చేసిన రెండు రోజుల ముందే అందించడం విశేషం. మరోవైపు పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో మాత్రం అనుమతులు తీసుకోలేదని పేర్కొనడంతో ఆయోమయం ఏర్పడింది.


SANDHYA 70 m.m.
(AIR-COOLED)
02-12-2024
To
The Asst. Commissioner of Police,
Chikkadpally PS,
RTC 'X' Roads,
Hyderabad.
Sir,
Sub: Request for arrangement of bandobust on 04-12-2024 and 05-12-2024 at Sandhya 70 MM theatre - Releasing of PUSHPA – 2 – Reg.
&&&&&
We request you to arrange to provide Police Bandobust at SANDHYA 70 MM RTC 'X' Roads, Hyderabad in connection with release of PUSHPA – 2 on 04-12-2024 because there will be heavy fans crowd. The Hero, Heroine and VIPs and Production unit of the film are coming to see the movie.
We are screening picture of Mythri Movies PUSHAPA – 2, Star caste: Allu Arjun, Rashmika Mandana and other stars on 04-12-2024 at 9.30 PM and on 05-12-2024 at 01.50 AM, 05-50 AM, 09-50 AM and 01-50 pm (i.e One show on 04-12-2024 and on 05-12-2024 - Four shows) and continues the movie regular.
We thank you for providing the police bandobust.
Yours faithfully,
For SANDHYA CINE ENTERPRISE 70MM
Manager

# ఆఘటనతో అల్లు అర్జున్‌కు సంబంధం లేదు
## కేసును విత్‌డ్రా చేసుకుంటా: మృతురాలు రేవతి భర్త భాస్కర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 13 ప్రభాత వార్త:** సంధ్యా థియేటర్ వద్ద పుష్ప2 రిలీజ్ రోజు జరిగిన తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అల్లుఅర్జున్‌ను అరెస్ట్ చేసిననేపథ్యంలో చనిపోయిన రేవతిభర్త భాస్కర్ స్పందించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సంధ్యా థియేటర్‌వద్ద జరిగిన ఘటనతో అల్లు అర్జున్‌కు ఏమాత్రం సంబంధం లేదనన్నారు. తన భార్యమృతిపై పెట్టిన కేసును విత్ డ్రా చేసుకుంటానని అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్టు చేస్తున్నట్లు తనకు సమాచారం కూడా ఇవ్వలేదని, తాను ఆసుపత్రిలో తన మొబైల్‌లో న్యూస్‌చూస్తూ ఈ విషయం తెలుసుకున్నానని, తన కొడుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని వెల్లడించారు.

# రుణ పరిమితి రూ.2 లక్షలకు పెంపు

>> మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపింది. వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టేవారికి కూడా ఈ పెంపుదల వర్తిస్తుందని పేర్కొంది. కాగా పంటల సాగుకు రైతులు పెడుతున్న వ్యయం, ద్రవ్యోల్బణం పెరుగుదలను పరిశీలిస్తూ రిజర్వ్ బ్యాంక్ ఈ పరిమితిని పెంచుతూ వస్తోంది. 2004లో ఈ రుణం పరిమితి కేవలం రూ.10వేలే ఉంది. 20ఏళ్ల వ్యవధిలో రైతులకు పంట సాగు ఖర్చులు 20 రెట్లు పెరిగినట్లు అర్థమవుతుందని బ్యాంకు ఉన్నాతాధికారులు వెల్లడించారు. సాధారణంగా భూయజమానులు పంట సాగుచేసినా సాగుచేయకున్నా బ్యాంకుల నుంచి పంటరుణం తీసుకుంటున్నారన్నారు. ఇందుకు ఎలాంటి పూచీకత్తును బ్యాంకులు తీసుకోవద్దని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. అయినప్పటికీ కొన్ని బ్యాంకులు పాస్ పుస్తకాలను పూచీకత్తు కింద పెట్టుకుంటున్నాయని, అది సరికాదని తెలిపింది.

# ఎకరాలకు సాగునీరు

>> నీటిని స్థిరీకరణ చేస్తామని తెలిపారు. నీటిపంపిణీలో నిర్ధారించి సమానంగా అన్నిప్రాంతా లకు పంపిణీచేయాలని లేనిపక్షంలో అధికారు లకు సస్పెన్షన్ తోపాటు ఇతర కఠిన చర్యలు తీసు కొంటామని హెచ్చరించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు 21 ప్యాకేజిని వేగంగా చేయాలని ఎమ్మె ల్యేలు కోరారు. కాళేశ్వరం నీటిని ఉపయోగించక పోయినా 66.07 లక్షల ఎకరాలలో 153 లక్షల టన్నుల వరిధాన్యందిగుబడి అయిందని ఆయన తెలిపారు. కామారెడ్డి జిల్లాలో నిజామ్‌సాగర్ ప్రాజెక్టు వద్ద గంగమ్మ దేవిని ప్రార్థించి నీటిని రబి పంటకు విడుదలచేశారు. ఆయన వెంట ప్రభుత్వ సలహాదారు పోచారంశ్రీనివాసరెడ్డి ఉన్నారు. ఆన్‌ఆఫ్ విధానంతో నీటిని గరిష్ఠంగా వినియోగిం చుకోవాలని ఆయన కోరారు. నాగుల మడుగు లిఫ్ట్‌ఇరిగేషన్ లెండి త్వరగా పూర్తిచేస్తామని తెలి పారు. బిఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టులు నిరుప యోగంగా మారాయని లక్షల కోట్ల రూపాయలు వ్యర్థమైనాయని ఆవేదన చెందారు. రేషన్‌షాపుల నుంచి సన్నబియ్యం జనవరి నుంచి పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.నిజామ్‌సాగర్‌కు ఎస్సారెస్పీకి పూర్వవైభవం తీసుకొస్తామనితెలిపారు.

# వారం - వర్జ్యం

తేది : 14-12-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి సా.4.59
రోహిణి రా.3.54
వర్జ్యం : రా.8.32-10.00
దు.ఉ.6.37-8.09
శుభసమయం : ఉ.8.05-8.40
సా.5.40-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

# వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి ఆస్తి, ధన వస్తులాభాలు పొందుతారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**వృషభం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మిథునం:** పారిశ్రామిక రంగాల వారికి సన్మానయోగం ఉంటుంది. షేర్లు, క్రయ విక్రయాలలో లాభాలు.

**కర్కాటకం :** గృహసంబంధమైన విషయాలు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి.

**సింహం:**కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ఎంతగానో ఉపకరిస్తాయి. దీర్ఘాలోచనలు చేస్తారు.

**కన్య:** ప్రజా సంబంధాలను విస్తృత పరచుకోవడానికి అధిక ప్రాధాన్యత నిస్తారు. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల :** సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి, చిన్న తరహా పరిశ్రమల వారికి అనుకూలంగా ఉంటుంది.

**వృశ్చికం:** వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించు కోగలుగుతారు. ధన లాభం పొందుతారు.

**ధనుస్సు:** కీలక విషయాలలో జీవిత భాగస్వామి సలహాలను పాటిస్తారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మకరం:** స్త్రీ సంతానవల్ల విశేష ప్రేమాభిమానాలు కనబరుస్తారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** వ్యవహారాలలో పురోగతిని సాధిస్తారు. పాత మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు.

**మీనం:** చిరకాల కోరిక నెరవేరుతుంది. కార్యాలయంలో మీ శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 13/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 523201
2nd Prize Rs.7000/- 18114
3rd Prize Rs.3500/-
11685 13087 18264 28197 28956
36387 60439 69365 77164 99989
4th Prize Rs.200/-
0253 3232 3303 3529 7510
7558 7857 8341 9565 9616
5th Prize Rs.100/-
0594 1266 1465 1836 2694
3831 3934 5878 6402 9906
6th Prize Rs.50/-
0051 1648 3963 6055 7429 8769
0147 1967 4034 6182 7572 8944
0705 2074 4378 6212 7658 9006
0826 2221 4380 6322 7714 9027
0835 2818 4469 6362 7795 9029
0902 2882 4528 6384 7871 9085
0904 2933 4777 6432 7991 9711
0915 3130 4810 6610 8051 9721
0949 3353 4940 6624 8054 9784
1053 3374 5006 6884 8104 9822
1206 3457 5211 7037 8138 9844
1401 3614 5225 7048 8226 9869
1414 3663 5375 7096 8304 9901
1421 3688 5517 7275 8309 9969
1493 3775 5643 7375 8333 9995
1584 3843 5669 7390 8454
1636 3951 5956 7413 8734

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 867989
2nd Prize Rs.7000/- 58114
3rd Prize Rs.3500/-
09649 15072 21290 29030 31323
43414 45021 48790 55730 71854
4th Prize Rs.200/-
0280 2083 2323 3575 6101
6478 6839 7379 9143 9362
5th Prize Rs.100/-
3143 3896 4365 4505 5633
6827 6834 8164 8616 9551
6th Prize Rs.50/-
0018 2050 3961 5724 6973 8450
0085 2142 4041 5748 7081 8460
0171 2182 4113 5834 7185 8735
0424 2383 4126 5853 7339 8765
0766 2425 4136 5967 7578 8778
0797 2707 4635 6058 7631 8817
0893 2849 4663 6260 7635 9169
0899 2851 4768 6266 7727 9260
0957 2964 4854 6504 7740 9342
1023 3126 4895 6530 7759 9531
1204 3131 5068 6644 7866 9622
1280 3133 5319 6718 7946 9623
1390 3153 5497 6753 8019 9634
1427 3579 5514 6761 8140 9708
1544 3664 5573 6783 8210 9714
1727 3849 5590 6854 8322
1801 3869 5641 6880 8437

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 211379
2nd Prize Rs.7000/- 91097
3rd Prize Rs.3500/-
01991 20455 23923 34330 35439
55698 64736 86783 89522 98942
4th Prize Rs.200/-
0799 1533 5207 6385 6916
7582 8759 9277 9924 9946
5th Prize Rs.100/-
0563 0697 1352 1904 2463
3325 3992 7486 9637 9751
6th Prize Rs.50/-
0045 2268 3454 4772 6390 8324
0065 2277 3618 4912 6401 8553
0090 2391 3780 4925 6446 8749
0199 2460 3795 5177 6694 8862
0548 2595 3888 5199 6975 8869
0594 2601 3904 5304 7068 8906
0849 2603 4025 5319 7184 8940
0920 2791 4095 5328 7398 9119
1072 2803 4269 5412 7502 9260
1128 2876 4284 5764 7518 9337
1223 2957 4367 5912 7521 9393
1225 3008 4402 5997 7717 9414
1487 3242 4409 6072 7722 9738
1624 3269 4421 6098 7733 9749
1872 3331 4464 6148 8222 9945
1958 3390 4583 6279 8268
2174 3410 4627 6309 8294

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 293453
2nd Prize Rs.7000/- 19653
3rd Prize Rs.3500/-
16209 21763 45019 46124 46239
66790 69878 78740 82359 88994
4th Prize Rs.200/-
1434 1936 2628 3017 3890
5256 6331 6893 8044 9615
5th Prize Rs.100/-
0031 1589 2058 2629 2674
3474 3756 4114 6606 9786
6th Prize Rs.50/-
0019 2042 3742 5007 7076 8393
0076 2289 3814 5187 7241 8396
0116 2325 3835 5224 7405 8510
0289 2507 4040 5242 7443 8684
0306 2679 4075 5295 7464 8693
0317 2841 4238 5488 7569 8855
0391 2954 4296 5507 7596 8965
0438 2968 4306 5529 7693 9031
0525 3093 4374 5568 7719 9141
0542 3095 4377 5610 7748 9550
0716 3205 4482 5829 7809 9597
0792 3334 4575 5856 7836 9708
1075 3571 4582 5988 7930 9731
1484 3601 4613 6017 8073 9768
1539 3628 4736 6413 8183 9899
1639 3641 4884 6944 8193
1714 3663 4914 7039 8333

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 817229
2nd Prize Rs.7000/- 31712
3rd Prize Rs.3500/-
06370 16689 25693 29401 36607
47869 61288 66528 94111 98693
4th Prize Rs.200/-
1318 1412 2229 3363 5201
5767 8134 8375 8921 9797
5th Prize Rs.100/-
0520 0716 1307 1377 2253
2702 2757 4066 7076 7095
6th Prize Rs.50/-
0037 2520 4561 6009 7331 8759
0562 2725 4564 6088 7468 8953
0577 2780 4619 6108 7478 9093
0827 2786 4743 6136 7591 9133
0832 2876 4788 6182 7831 9165
1282 2924 4858 6318 7853 9316
1376 3194 5048 6544 7895 9349
1432 3198 5118 6577 8038 9353
1492 3272 5165 6734 8147 9538
1601 3362 5327 6889 8230 9599
1604 3448 5403 6940 8278 9744
1765 3564 5551 6942 8323 9755
1896 3584 5568 6998 8342 9764
2050 3591 5797 7025 8363 9891
2055 3637 5893 7133 8542 9979
2482 4196 5947 7287 8647
2497 4518 5964 7298 8703

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 334337
2nd Prize Rs.7000/- 55988
3rd Prize Rs.3500/-
13000 17684 18299 22894 36031
43363 53500 56858 64237 73341
4th Prize Rs.200/-
1330 3586 3831 4365 5197
5404 6213 6414 6545 7628
5th Prize Rs.100/-
0340 3018 4215 7233 8129
8627 8683 8993 8999 9023
6th Prize Rs.50/-
0122 1978 3529 5289 6871 8522
0143 2036 3758 5326 6882 8534
0203 2231 3830 5335 6949 8572
0253 2370 3932 5341 7184 8589
0569 2402 4048 5827 7331 8878
0618 2444 4180 5861 7369 8937
0650 2659 4267 5944 7637 9130
0715 2726 4315 6145 7738 9204
1162 2758 4338 6364 8067 9226
1245 2772 4451 6381 8114 9238
1415 2823 4487 6442 8187 9286
1507 2939 4573 6463 8235 9407
1509 3007 4862 6556 8327 9586
1550 3129 4895 6565 8362 9758
1604 3311 5110 6653 8454 9892
1716 3354 5196 6740 8463
1848 3381 5264 6798 8517

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 469398
2nd Prize Rs.7000/- 65410
3rd Prize Rs.3500/-
07702 28889 35453 36536 40878
51401 80776 87140 94046 99417
4th Prize Rs.200/-
0570 0580 1427 1527 2179
2363 2464 7373 7917 8177
5th Prize Rs.100/-
0011 1581 2259 3437 3455
3654 3988 4544 7846 8613
6th Prize Rs.50/-
0015 1778 2815 4603 6780 8782
0128 1860 2838 4725 6885 8784
0218 1908 2931 4975 7099 8944
0440 1925 2952 5071 7412 9090
0589 1964 3093 5082 7708 9144
0731 2193 3110 5171 7772 9229
0779 2201 3149 5360 7828 9232
0801 2257 3197 5427 7870 9400
1125 2277 3506 5578 7950 9487
1161 2286 3541 5779 7962 9511
1232 2387 3706 5839 8086 9609
1241 2486 3821 6097 8094 9711
1437 2499 3981 6163 8262 9719
1438 2593 4298 6458 8430 9801
1492 2643 4358 6501 8480 9814
1547 2650 4415 6537 8639
1719 2769 4486 6547 8722

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 163349
2nd Prize Rs.7000/- 85892
3rd Prize Rs.3500/-
13855 51447 58410 60742 61632
66132 70381 75428 93629 98336
4th Prize Rs.200/-
0439 0865 2157 2402 2419
7040 7595 7809 8440 9597
5th Prize Rs.100/-
0599 3941 4984 7481 7803
8218 8747 8985 9274 9374
6th Prize Rs.50/-
0062 1250 2764 3726 5805 6771
0116 1418 2769 3907 6073 6878
0354 1425 2844 4053 6129 6972
0578 1476 2848 4271 6238 7044
0660 1554 2894 4327 6263 7140
0700 1617 2896 4377 6274 7258
0783 1636 2906 4461 6292 7494
0796 1691 3069 4476 6330 8174
0803 1703 3071 4569 6363 8310
0818 1853 3093 4588 6400 8377
0838 2349 3102 4646 6530 8522
0848 2399 3151 5164 6574 9368
1194 2460 3214 5489 6581 9428
1204 2493 3560 5661 6601 9843
1211 2528 3625 5677 6671 9943
1213 2577 3656 5745 6698
1215 2582 3657 5762 6739

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 922222
2nd Prize Rs.7000/- 56138
3rd Prize Rs.3500/-
02394 06625 14662 40185 41573
43156 46942 78121 86319 96079
4th Prize Rs.200/-
2106 2112 3337 4879 5979
6149 6417 6432 6857 7480
5th Prize Rs.100/-
1589 1891 2441 2581 3485
4819 5683 8060 8338 9072
6th Prize Rs.50/-
0098 2770 4171 5720 6864 8208
1032 2780 4202 5768 6897 8315
1106 2786 4209 5778 6925 8463
1196 2798 4492 5780 6934 8534
1228 2853 4560 6014 7022 8916
1409 2875 4780 6071 7115 8918
1504 2985 4890 6104 7241 8994
1531 3192 4936 6145 7273 9146
1594 3227 5058 6184 7423 9197
1772 3427 5095 6223 7650 9218
2010 3708 5214 6299 7713 9241
2031 3764 5310 6388 7862 9410
2065 3774 5325 6511 7899 9520
2195 3947 5532 6518 7966 9532
2406 4052 5610 6767 8057 9712
2675 4149 5647 6788 8085
2733 4155 5699 6838 8104

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 536523
2nd Prize Rs.7000/- 62533
3rd Prize Rs.3500/-
12610 28453 43936 54122 56418
70522 72774 88453 90560 91825
4th Prize Rs.200/-
3060 3742 4374 4526 4625
5709 6278 6755 8188 9345
5th Prize Rs.100/-
1506 2816 2875 3124 4008
4235 6573 6667 7397 9286
6th Prize Rs.50/-
0152 2154 3328 4822 7234 8801
0271 2263 3484 4936 7242 8875
0326 2266 3750 5034 7370 9043
0345 2279 3765 5069 7417 9079
0389 2281 3888 5110 7426 9324
0523 2311 3966 5208 7431 9392
0680 2317 4023 5752 7501 9442
0861 2381 4072 5759 7521 9489
0862 2382 4094 5901 7529 9593
0998 2703 4372 6081 7860 9714
1349 2853 4460 6193 7863 9720
1519 2964 4468 6631 7992 9764
1633 3030 4609 6686 8003 9911
1647 3039 4695 6719 8177 9933
1682 3097 4698 6784 8320 9946
1700 3138 4799 7092 8467
2140 3238 4820 7222 8729

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 697681
2nd Prize Rs.7000/- 86792
3rd Prize Rs.3500/-
18570 29549 31413 42128 53333
53652 64280 75214 86407 97540
4th Prize Rs.200/-
0979 1794 3478 4135 4637
4849 5468 8175 8346 9448
5th Prize Rs.100/-
1784 2616 3196 3691 5220
7495 7842 9051 9118 9854
6th Prize Rs.50/-
0034 1985 3234 4591 6578 8532
0091 1989 3320 4622 6600 8713
0106 2081 3439 4656 6673 8909
0161 2082 3623 4966 6682 8915
0166 2117 3648 5156 6919 9005
0342 2133 3694 5352 6940 9020
0472 2145 3779 5402 7201 9052
0532 2162 3804 5458 7310 9102
0687 2220 3887 5521 7500 9143
0735 2479 3909 5577 7567 9185
0774 2484 3937 5625 7590 9252
0780 2899 3952 5792 7625 9524
0864 2930 3997 5987 7848 9699
0894 3035 4058 6094 8043 9812
1363 3087 4240 6218 8286 9863
1585 3089 4385 6219 8418
1914 3217 4526 6489 8520

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 139962
2nd Prize Rs.7000/- 96913
3rd Prize Rs.3500/-
17565 17910 28843 39170 41635
52444 63195 63852 74637 85547
4th Prize Rs.200/-
1439 2243 2401 3803 4440
4528 4965 5896 9239 9349
5th Prize Rs.100/-
1564 2408 4796 5170 6392
8381 8464 8792 8839 9438
6th Prize Rs.50/-
0146 2410 3705 5602 7586 8534
0153 2476 3737 5612 7736 8585
0308 2489 3822 6007 7750 8725
0524 2493 4012 6024 7789 8795
0610 2538 4163 6046 7856 9016
0625 2616 4290 6233 7879 9024
0679 2626 4496 6384 7885 9041
1262 2702 4524 6576 7940 9104
1379 2768 4565 6769 8113 9355
1552 2859 4750 7048 8131 9409
1721 2881 4932 7071 8168 9460
1746 2989 5013 7107 8182 9493
1790 2990 5105 7152 8399 9744
1940 3020 5144 7299 8452 9760
1952 3194 5280 7362 8479 9799
2201 3400 5300 7417 8499
2323 3487 5522 7468 8511

# కరెంటు మీటర్ల టాంపరింగ్‌కు చెక్

## అందుబాటులోకి ప్రత్యేక మిషన్లు

## అడ్డదారి వినియోగంపై విద్యుత్ పంపిణీ సంస్థలు అప్రమత్తం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** కరెంట్ మీటర్లు ట్యాంపర్ చేసి బిల్లు ఎగ్గొట్టే వారి పట్ల విద్యుత్ శాఖ అప్రమత్తమైంది. మీటర్లను ట్యాంపరింగ్ చేసే వాళ్లకు చెక్ పెట్టింది. గ్రామాల్లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వల్ల ట్యాంపరింగ్ చేసే వారి సంఖ్య పెరిగింది, 200 యూనిట్లు దాటిన కూడా కొంతమంది 200 కంటే తక్కువ యూనిట్లను నమోదు చేయిస్తున్నారు. దీనిని గమనించిన విద్యుత్ శాఖ ఈ నిర్ణయంతో ఆ ట్యాంపరింగ్‌లకు చెక్ పెట్టాలని భావించి అందుకు శ్రీకారం చుట్టింది. మీటర్ రీడింగ్ ట్యాంపరింగ్ అరికట్టడం కోసం గ్రామాల్లో, పట్టణాలలో విద్యుత్ శాఖ ఈ కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందు కోసం బిల్ ఆపరేటర్‌కు ప్రత్యేక మిషన్ సమకూర్చుతోంది. విద్యుత్ వినియోగంపై ఈ మిషన్ పూర్తి లెక్కలు తీయనుంది. ఇప్పటి వరకు, బిల్లింగ్ ఆపరేటర్లు మీటర్ రీడింగ్‌లను ఎంటర్ చేసే విధానం అవుట్‌డేటెడ్‌గా మారింది. ఈ విధానానికి విద్యుత్ శాఖ అధికారులు స్వస్తి పలికారు. తాజాగా ఈ స్కానింగ్ మిషన్లను విద్యుత్ శాఖ బిల్లింగ్ ఆపరేటర్లకు అందజేసింది. వీటిని ఉపయోగించి, మీటర్ స్కాన్ చేస్తే, వినియోగం సంబంధించి ప్రతి యూనిట్‌ను రికార్డ్ చేయవచ్చు. ఈ పరికరాలు పూర్తి కచ్చితత్వంతో విద్యుత్ వినియోగం డేటాను సేకరిస్తాయి. దీంతో డేటా లోపాలు లేకుండా కచ్చితమైన బిల్ జనరేట్ అవుతుంది. ఇంతకు ముందు, చాలా మంది రీడింగ్ ట్యాంపరింగ్ చేసినట్లుగా కంప్లైంట్లు రావడంతో, ఈ కొత్త విధానాన్ని అధికారులు అమల్లోకి తీసుకువచ్చారు. ఇంతకు ముందులా విద్యుత్ రీడింగ్ మీటర్లను ట్యాంపర్ చేసి, ఎక్కువ వినియోగించినా దానిని తక్కువగా చూపించేవారిని అడ్డుకోవడానికి ఇది ప్రాపర్‌గా పని చేయనుంది. ఇప్పటివరకు, మీటర్ రీడింగ్‌కి సంబంధించిన కొన్ని సమస్యలు వస్తే, డోర్ లాక్ ఉన్నప్పుడు లేదా మీటర్ పనిచేయకపోతే, నామినల్ యూనిట్లను నమోదు చేసేవాళ్లు. కాని ఇప్పుడు ఈ కొత్త డివైజ్‌తో అటువంటి అవకాశం ఉండదు. డోర్ లాక్ ఉన్నా, విద్యుత్ మీటర్ వినియోగంలో లేకపోయిన ఆ ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయడం తప్పనిసరి. ఈ విధానం వల్ల, మీటర్ రీడింగ్‌కి సంబంధించి ఎలాంటి మోసాలు జరగకుండా కాపాడవచ్చు అని విద్యుత్ శాఖ అధికారులు భావిస్తున్నారు.



# పార్లమెంటుపై దాడికి 23 యేళ్లు

## నాటి అమరవీరులకు ప్రధాని, ప్రముఖుల నివాళులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** పార్లమెంటుపై దాడి జరిగిన నేటికి 23 ఏళ్లు పూర్తి కావచ్చింది. ఈ సందర్భంగా ఆనాటి ముష్కరుల దాడిలో అమరులైన వీరులను స్మరించుకుంటూ ప్రధాని మోడీతోసహా పలువురు ప్రభుత్వ ప్రముఖులు నివాళులర్పించారు. ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోడీ, లోక్‌సభ స్పీకర్‌ఓం బిర్లా కేంద్ర మంత్రులు, ఎంపిలు శుక్రవారం అమర వీరుల స్మృతిచిహ్నం వద్ద ఘనంగా నివాళులర్పించారు. 2001 డిసెంబరు 13న పార్లమెంటుపై ఉగ్రవాదులు దాడులుచేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖార్గే, హోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్‌రిజిజు తదితర ప్రముఖులు పాత పార్లమెంటుభవన్‌లోని సంవిధాన్‌సదన్ వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమాలో పాల్గొని నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా నిమిషంపాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో కేంద్ర పారిశ్రామిక భద్రతాదళం సిబ్బంది ఈ వేదిక వద్ద గౌరవవందనం చేసారు.

# యూనిట్‌కు రూ.1.69 వసూలు

## విద్యుత్ నియంత్రణ కమిషన్‌లో డిస్కంల పిటీషన్లు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఓపెన్ యాక్సెస్‌లో విద్యుత్తును కొనుగోలు చేసేవారి నుంచి యూనిట్‌కు రూ.1.69 వసూలు చేయాలని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. రానున్న 2025-26 ఆర్థిక సంవత్సరంలో తొలి ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వరకు గాను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్‌లో పిటిషన్లు దాఖలు చేశాయి. ఆర్థిక సంవత్సరంలోని తొలి అర్థికంలో 18180 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్‌ను ఓపెన్ యాక్సెస్ వినియోగదారులు బహిరంగ మార్కెట్ నుంచి కొనుగోలు చేసే అవకాశాలున్నాయని అంచనా వేశాయి. కాగా ఈ పిటిషన్లపై జనవరి 20న ఉదయం 11 గంటలకు రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి బహిరంగ విచారణ చేపట్టనున్నది.



# ఫ్రాన్స్ ప్రధానిగా ఫ్రాంకోయిస్ బేరౌ

**పారిస్, డిసెంబరు 13:** ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ శుక్రవారం తన కొత్త ప్రధానినినియమించారు. ఫ్రాంకోయిస్ బేరౌను నాలుగవ ప్రధానమంత్రిగా నియమిస్తున్నట్లుప్రకటించారు. మధ్యేవాద భావజాలం కలిగిన ఈ వృద్ధనేత ఇపుడురాజ్యాంగ సంక్షోభంనుంచి దేశాన్ని బయటపడేసేందుకు కృషిచేసే సవాళ్లను ఎదుర్కొంటున్నారు. బౌరో వాస్తవానికి మ్యాక్రాన్‌కు అత్యంత సన్నిహిత మిత్రుడు. 2024 బడ్జెట్ ఆమోదానికి కీలకంగా పనిచేసారు. అంతేకాకుండా 2025 చట్టసవరణలకు కూడా ఆయన కీలకంగాపనిచేసారు. మైఖేల్ బార్నియర్ రాజకీయ పతనంతో 73 ఏళ్ల బైరో ఇపుడు తెరపైకి వచ్చారు. ఆయన మంత్రివర్గాన్ని రానున్న కొద్దిరోజుల్లోనే నియమించుకోవాల్సి ఉంది. మూడు గట్టి విపక్ష వాదనలు వినిపిస్తున్న కూటములనుంచి దేశాన్ని బయటపడేసే రాజకీయ అనుభవంబైరోకు ఉందని మ్యాక్రాన్ విశ్వసిస్తున్నారు. ఫ్రాన్స్‌లో బలపడుతున్నరాజకీయ వివాదాలు చూస్తుంటే మాక్రాన్ రెండోసారి అధ్యక్షకాలం పూర్తి చేసుకుంటారా అన్నసందేహాలు వస్తున్నాయి. ఆయన పదవీకాలం 2027తో ముగుస్తుంది. యూరోప్‌కు గుండెకాయలాంటి దేశాలో రాజకీయ సంక్షోభం రావడం, ఫ్రెంచ్ రుణరపతి వ్యయాలు భారీగాపెరిగిపోవడం, అధికార మార్పిడిలో ఖాళీ రావడం వంటివి మ్యాక్రాన్‌కు సవాళ్లుగా తెచ్చిపెట్టాయి. బార్నియర్ పదవీచ్యుతితో మ్యాక్రాన్ కమ్యూనిస్టులు, కన్సర్వేటివ్‌లతో ఎక్కువ సమయం వెచ్చించారు. బేరౌకు మద్దతుకోసమే ఇదంతానని ఆయన సొంతపార్టీనేతలు చెపుతున్నారు. కొత్తగా వస్తున్న బేరౌ అవిశ్వాసం ఓట్లను కనీసం జులైవరకూ వాయిదా వేయగలరన్న నమ్మకంతో మాక్రాన్ ఉన్నారు. కొత్తపార్లమెంటరీ ఎన్నికలు జరిగేంతవరకూ వాయిదాలు వస్తే భవిష్యత్తును తనకు అనుకూలంగా మలుచుకోవచ్చన్నది మ్యాక్రాన్ ఆలోచన.



# మహాకుంభమేళాలో ప్రమాదాల నివారణకు రోబోటిక్ ఫైర్‌టెండర్ల ఏర్పాటు : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనమైన మహ కుంభమేళా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వచ్చే ఏడాది జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్రమోడీ మహాకుంభమేళాకు సంబంధించి పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ ఉత్సవాల్లో తొలిసారి ఎఐ, చాట్‌బాట్ సేవలు వినియోగించుకోబోతున్నామని పేర్కొన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశప్రజలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహించనున్న మహా కుంభమేళాకు ఏర్పాట్లు చేస్తున్న కార్మికులను, అధికారులను ప్రధాని అభినందించారు. ఈ ప్రయాగ్‌రాజ్ భూమిపై కొత్త చరిత్ర సృష్టించబోతోంది. మహా కుంభమేళాతో దేశం సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితికి చేరుకుంటుంది. ఈ వేడుకను ప్రపంచ దేశాలు చర్చించుకునే మహా యజ్ఞంగా నిర్వహిస్తాం. భారత్ అంటేనే పవిత్ర స్థలాలకు పుట్టినిల్లు అని ప్రధాని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో సిబ్బంది చేరుకోలేని ప్రాంతాలకు వెళ్లేందుకు మూడు రోబోటిక్ ఫైర్ టెండర్లను ఉపయోగిస్తారని, ఈ రోబోలు మెట్లు ఎక్కడంతో పాటు మంటలను సైతం అదుపు చేస్తాయని అధికారులు పేర్కొన్నారు. దీంతోపాటు 35 మీటర్ల ఎత్తు నుంచి నీటిని స్ప్రే చేసే ఆర్టి క్యూలేటింగ్ వాటర్ టవర్‌లు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అగ్నిమాపక సేవల కోసం గత కుంభమేళాకు రూ.6 కోట్లు కేటాయించగా ప్రస్తుతం దాన్ని రూ.67 కోట్లకు పెంచినట్లు తెలిపారు.

# సరస్వతి పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయండి

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

## సమీక్షలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో అంత ర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ పుష్కరాలకు మన రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తారనీ, అందువల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ సచివాలయంలో సరస్వతీ నదికి వచ్చే ఏడాది పుష్కరాలు రానున్న నేపథ్యంలో దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, సమాచార, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి శాఖల అధికారులతో మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు వచ్చే



ఏడాది సరస్వతీ పుష్కరాలు జరుగ నున్నందున వాటి నిర్వహణకు అధికారులు అంచనా నివేదికలు సిద్ధం చేయాలన్నారు. కాళేశ్వరం ఆలయ చరిత్రప్రకారం గురు మిథున రాశిలోని ప్రవేశించినప్పుడు సర స్వతీ నదికి పుష్కరాలు వస్తాయని అధికారులు చెప్పగా అందుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో సరస్వతీ పుష్కరాలకు 30 వేల మంది భక్తులు పుష్కర స్నానం చేశారనీ, ఈ సారి పుష్కరాలక దాదాపు 50వ వేల మంది వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక, శాశ్వత మరుగుదొడ్లు నిర్మిం చాలనీ, భక్తులకు స్నానాల కోసం నల్లాలు, మహి ళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను నిర్మించాలని సూచించారు. పుష్కరాలు జరిగే 12 రోజులపాటు ప్రతీరోజు ఒక్కో రకమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలనీ, అత్యవసర వైద్య సేవలకు మహదేవపూర్, కాటా రంలో ప్రత్యేక రూం లు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు.

# కిషన్‌రెడ్డికి రేవంత్ సన్మానం ఎందుకు?

## మాజీ మంత్రి కెటిఆర్ ప్రశ్నల వర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** తాజాగా ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి.. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో సమావేశమై ఆయన్ను సన్మానించిన విషయం తెలిసిందే. ఆ ఫోటోను ఎక్స్‌లో శుక్రవారం పోస్టు చేసిన కేటీఆర్ సీఎం రేవంత్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. ఎందుకు ఈ సన్మానం? బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టనుపో అని చెప్పినందుకా? లేక, అమృత్‌స్కాంలో నీ బావ మరిదిని కాపాడుతున్నందుకా?, పొంగులేటి ఇంట్లో జరిగిన ఇడి సోదాల్లో మీ వివ రాలు బయటకి రాకుండా ఆపి, కేసులు పెట్టకుండా ఆపినందుకా? అని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

**రవీందర్ గుండెను ఆపింది నీ హైడ్రా బుల్డోజరే!**

మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న రవీందర్ ఇంటిని అధికా రులు మార్క్ చేయడంతో గుండెపోటుతో రవీందర్ కన్నుమూశాడు.. దీనిపై కెటిఆర్ స్పందిస్తూ, రవీంద్ గుండెను ఆపింది నీ హైడ్రా బుల్డోజరే అంటూ ట్వీట్ చేశారు.. గతంలో బుచ్చమ్మ అకాల మరణానికి బాధ్యుడివి నువ్వే! అంటూ రేవంత్ నిలదీశారు. ఈ చావుకు కారణం నువ్వు కాదా? నీ హైడ్రా బుల్డోజర్లు కారణం కాదా? ప్రశ్నల వర్షం కురిపించారు. హైడ్రాతో పేదల్లో భయం నింపింది నువ్వు కాదా? పేదల గూడులను కూల్చమన్నది నువ్వు కాదా? అని నిలదీశారు. డిపిఆర్ లేదంటూనే ఇళ్ల మీద మార్కింగ్‌లు వేసి ప్రజలను భయభ్రాం తులకు గురిచేసింది నువ్వు కాదా? అని క్వశ్చన్ చేశారు. అమాయ కులను బలితీసుకొని! వారి బతుకులను ఛిద్రం చేసి! వాళ్ల కుటుంబాలను చిన్నాభిన్నం చేసి, వారి గుండెలను ఆపేసి? ఏం బావుకుంటావ్ రేవంత్..! అని ట్విట్టర్‌లో కెటిఆర్ ప్రశ్నించారు.

# వలస కార్మికుల ఆస్తిపై కేటుగాళ్ల కన్ను

## చనిపోయినట్టు నకిలీ ధ్రువపత్రం సృష్టి

## దర్జాగా ఫోర్జరీ డాక్యుమెంట్లు

## హైదరాబాద్ ముఠాను అరెస్టుచేసి రిమాండుకు తరలించిన పోలీసులు



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న పట్టణ సి.ఐ.

**షాద్‌నగర్, ప్రభాతవార్త, డిసెంబరు 13 :** వలస కార్మికుల ఆస్తిపై కన్నేసిన ఆ కేటుగాళ్లు ఎలాగైనా దానిని స్వాధీనం చేసుకోవాలనుకున్నారు. ఆన్‌లైన్‌లో రికార్డులు చూసి ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో వారిపని సులువుగా జరిగిపోతుందని భావించారు. ఇంకేముంది పథకం ప్రకారం తమ ప్లాన్‌ను అమలుచేసి ఆస్తిని కొల్లగొట్టే ప్రయత్నంలో సఫలీకృతమయ్యారు. ఇందుకు బ్రతికున్న వ్యక్తి చనిపోయినట్లు నకిలీ ధృవపత్రం తయారు చేశారు. అంతేకాదు వారసత్వపు ధృవపత్రాన్ని తయారుచేసి దర్జాగా రిజిష్టరు చేసుకున్నారు. ఏళ్ళ తరువాత అసలు యజమానికి విషయం తెలిసి పోలీసులను ఆశ్రయించడంతో నిందితులు కటకటాల పాలైన సంఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శుక్రవారం షాద్‌నగర్ పట్టణ సి.ఐ విజయ్ కుమార్ ఈ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. బిహార్ రాష్ట్రానికి చెందిన కిరణ్ తివారి అనే మహిళ తన భర్త, కుమారునితో కలసి ఫ్యాక్టరీలలో పనిచేస్తూ పట్టణంలోని ఆర్.టి.సి కాలనీలో నివాసం ఉంటుంది. కష్టపడి పనిచేసి సంపాదించిన సొమ్ముతో 2013 సంవత్సరంలో ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనంలో గల బిల్డింగ్ బ్లాక్స్‌వెంచర్‌లో 133 గజాల ప్లాట్ కొనుగోలు చేసింది. అయితే ఆన్‌లైన్‌లో రికార్డులు తనిఖీ చేసిన కాళీకమాన్, చార్మినార్ ప్రాంతానికి చెందిన నిరుడ గోపాల్ ఎలాగైనా ఆ ఆస్తిని కాజేయాలనుకున్నాడు. వెంటనే కిరణ్ తివారి మరణించినట్లు నకిలీ డెత్ సర్టిఫికెట్ తయారు చేయించాడు. అంతే కాకుండా కిరణ్ తివారి అనే మహిళకు వారసులు లేరని వారసత్వపు హక్కు తన భర్త దీపక్ కుమార్ తివారి చెందుతాయని లీగల్ హేర్ సర్టిఫికెట్‌ను సంపాదించాడు. ఇక ప్లాట్‌కు సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయాయని మీసేవలో ధరఖాస్తు చేసిన రశీదును చూపిస్తూ 2021లో అశోక్ అలియాస్ టిల్లు అనేవ్యక్తిని దీపక్ కుమార్ తివారిగా చూపిస్తూ అతను అమ్మినట్లుగా నిరుధ గోపాల్ తన పేరు పై ప్లాట్‌ను సేల్‌డీడ్ చేసు కున్నారు. ఆ తరువాత 2022లో నిరుధ గోపాల్ తన అనుచరుడైన చార్మినార్ ప్రాంతానికి చెందిన దర్గా గోపేశ్వర్ పేరుపై మరోసారి ప్లాటు రిజిష్టరు చేశాడు.

కుటుంబ అవసరాల నిమిత్తం ప్లాటు అమ్మకం చేయాలని బావించిన బాధితురాలు కిరణ్ తివారి విషయాన్ని ఆలస్యంగా తెలుకుని 2023 సెప్టెంబర్ నెలలో షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి పిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించారు. ఈ నెల 5వ తేదిన నిరుధ గోపాల్‌ను అరెస్టు చేయడం జరిగిందని, అతడు ఇచ్చిన సమాచారం మేరకు అతని అనుచరుడైన గోపేశ్వర్‌ను గురువారం అరెస్టు చేయగా అశోక్ అలియాస్ టిల్లు ఆచూకి లభించలేదని అరెస్టు చేసిన నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పట్టణ సి.ఐ విజయ్ కుమార్ తెలిపారు. కాగా ఫోర్జరీ చేసిన డాక్యుమెంట్‌లో సాక్షులుగా ఉన్న వ్యక్తులతో పాటూ అప్పటి సబ్ రిజిస్ట్రారు సతీష్ పాత్ర పై అనుమానం వ్యక్తం చేస్తూ బాధితురాలు ఫిర్యాదు చేసిందని తెలిపారు. కేసు దర్యాప్తులో చురుకుగా వ్యవహరించిన ఎస్.ఐ. సుశీల సిబ్బంది కరుణాకర్ జ్యోత్స్నలను ఆయన ప్రత్యేకంగా అభినందించి వారికి తగిన రివార్డులను ఉన్నతాదికారుల ద్వారా అందజేస్తామని తెలిపారు.



మావోయిస్టుల మృతదేహాలు, స్వాధీనం చేసుకున్న సామాగ్రి

# బీజాపూర్‌లో ఎదురుకాల్పులు

## ఇద్దరు మావోయిస్టులు మృతి

**చర్ల, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేడ్ర అటవి ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. నేంద్ర అడవుల్లో పెద్ద సంఖ్యలో నక్సల్స్ ఉన్నట్లు నిఘా వర్గాలు బీజాపూర్ జిల్లా పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసు అధికారులు సిఆర్‌పిఎఫ్ బస్తర్ ఫైటర్స్ ఉమ్మడి బృందాన్ని సెర్చ్ ఆపరేషన్ కోసం పంపారు. కూబింగ్ ఆపరే షన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావో యిస్టులు తారస పడటంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ప్రాంతంలో అడపదడపా కాల్పులు జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎదురుకాల్పుల్లో మృతిచెందిన కవ్వాసి హంగా సొమద కల్ములపై బాసగూడ పోలీస్‌స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయన్నారు. సొమదా కల్ముపై ఆవుపల్లి పోలీసుస్టేషన్‌లో శాశ్వత వారెంట్ పెండింగ్‌లో ఉండగా అతనిపై లక్ష రివా ర్డు ఉందని కాగా తిమ్మాపూర్ అంగన్‌వాడీ కార్య కర్త హత్య ఘటనలో ప్రవేయం ఉందన్నారు. ఎన్ కౌంటర్ అనంతరం ఆ ప్రాంతంలో గాలించిన భద్రతా బలగాలకు 12 బోర్ సింగిల్ షాట్‌గన్ కంట్రీమేట్ గన్ 5 కిలోల టిఫిన్ బాంబ్ ప్రింటర్ పర్స్ మావోయిస్టు యూనిఫాం వైర్‌లెస్ సెట్ బ్యాటరీలు సాహిత్య పుస్తకాలు ఇతర వస్తువులు లభించినట్లు ఆయన తెలిపారు.

# రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాసం నోటీసు

## అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదాలు

## 16వ తేదీకి రాజ్యసభ వాయిదా



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** అధికార ప్రతిపక్షాలమధ్య సుదీర్ఘంగా జరిగిన వాడివేడి వాగ్వాదాల తర్వాత రాజ్యసభ ఈనెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. ఛైర్మన్‌పై ప్రతిపాదించిన అవిశ్వాసం తీర్మానంపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. అధికార ప్రతిపక్ష సభ్యులమధ్య వాడివేడి వాదనలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ నోటీస్‌పై చర్చజరగాలని ప్రతిపక్షం పట్టుబడితే అధికారపక్ష సభ్యులంతా ఒక్కసారిగా లేచి అభ్యంతరం తెలిపారు. నిరంతరం ఇదే సమస్యలు తలెత్తుతుండటంతో రాజ్యసభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాజ్యసభ ఛైర్మన్‌పక్షపాతంతో వ్యవహరిస్తే ప్రతిపక్ష వాణిని అణిచి వేస్తున్నారంటూ అందువల్లనే ఛైర్మన్‌పై సభా హక్కుల ఉల్లంఘన, అభి శంసన తీర్మానం ప్రవేశపెడుతూ నోటీసులు ఇచ్చామని కాంగ్రెస్ నేత ఖర్గే వాదనను ప్రారంభించారు. అధికారపక్ష సభ్యులకే ఛైర్మన్ మద్దతి స్తున్నారని, వారికే మాట్లాడే అవకాశాలిస్తున్నారని ఆరోపించారు. ఆతర్వాత విపక్ష నేత ఖర్గేతోపాటు అధికారపక్ష నేత జెపినడ్డాను తమ ఛాంబర్‌లో కలవాలని సూచించారు. ప్రతిష్టంభనను తొలగించేందుకు చర్చలు జరిపారు. ఆ తర్వాతనే సభాకార్యక్రమాలు ప్రారంభమైన తర్వాత ఈ నెల 16కు వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు. దీనితో సోమవారానికి సభ వాయిదాపడింది.

# హత్యకేసులో అరెస్టయిన నటుడు దర్శన్‌కు బెయిల్



**బెంగళూరు, డిసెంబరు 13:** తన అభిమాని, చిత్రదుర్గకు చెందిన రేణు కా స్వామి హత్య కేసులో అరెస్టయిన కన్నడ నటు డు దర్శన్‌కు ఊరట లభించింది. ఈ హత్య కేసులో కర్ణాటక హైకోర్టు దర్శన్‌తోపాటు అతడి స్నేహితురాలు పవిగ్రగౌడకు బెయిల్ మంజూరు చేసింది. అలాగే, ఈ కేసులో ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న మరో ఏడుగురికి బెయిల్ వచ్చింది. చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో జూన్ 11న దర్శన్ అరెస్టు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. తన స్నేహితురాలు పవిత్రా గౌడకు అసభ్యకర మెసేజ్ పంపాడని అతడిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవహారంలో దర్శన్, అతని స్నేహితురాలు పవిత్రగౌడ సహా 15 మందిని అరెస్టు చేశారు. రేణుకాస్వామిని నిందితులు అత్యంత పాశవికంగా కొట్టినట్లు తేలింది. అతడికి కరెంట్ షాక్ సైతం పెట్టినట్లు పోస్టుమార్టం నివేదిక పేర్కొంది. ఈ కేసులో ఇప్పటికే తాత్కాలిక బెయిల్‌పై ఉన్న దర్శన్ తనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలంటూ మరో పిటిషన్ వేయగా ఉపశమనం కలిగింది.

# రేపు కొండపై కార్తీకదీపం

## పౌర్ణమి గరుడసేవ రద్దు

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాత వార్తప్రతి నిధి:** పవిత్రమైన పౌర్ణమి ఘడియల్లో కలియుగ వైకుంఠ వాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 15వతేదీ (రేపు)ఆదివారం సాయంత్రం కార్తీకదీపోత్స వాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగ మోక్తంగా వేడుకగా జరిపిస్తారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు, అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళ వాయిద్యాల



నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారువాకిలిలోపల కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరద రాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు. అనంతరం ఆలయంలోపల స్వామివారికి విశేష పూజలు, హారతి ఇస్తారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం సహస్ర దీపాలంకార సేవ రద్దయ్యింది. గరుడసేవ కూడా రద్దు చేశారు.

# అవగాహనతో పరిశ్రమల్లో భద్రత

## సిఐఐ సమావేశంలో పారిశ్రామికవేత్తలు

**తిరుపతి, డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** పరిశుభ్రమైన వాతావరణంలో కొన్ని మెళకువలు పాటిస్తూ పరిశ్రమల్లో పనిచేస్తే భద్రత ఉంటుందని సిఐఐ ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా రసాయనాల తయారీ, రసాయనాలతో కూడిన ఉత్పత్తులు తయారుచేసే ఫ్యాక్టరీల్లో ఉద్యోగులు, సిబ్బంది జాగ్రత్తలతో పనిచేసుకోవాలని సూచించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ) ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కార్మికుల భద్రత, పనిచేసే విధానంపై మెళకువలను తిరుపతిలో రెండవవిడత అవగాహన సమావేశం నిర్వహించారు. శుక్రవారం తిరుపతిలో జరిగిన ఈ సమావేశంలో పుష్పిత్‌స్టీల్స్ లిమిటెడ్ అధ్యక్షుడు (ఆపరేషన్స్)హరీష్‌చంద్ర పట్నాయక్, చెన్నైకి చెందిన ఫ్లావర్ ప్రాగ్రన్స్ కార్పొరేట్ సంస్థ ఇహెచ్‌ఎస్ మేనేజర్ ఎం. ఓంకార్ విద్యుత్ పరికరాల వినియోగం సమయంలో, అగర బత్తీలు, సువాస నలు ఫర్ఫ్యూమ్స్ తయారీ ఫ్యాక్టరీల్లో కార్మికులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# మొదటిఘాట్‌లో అక్కగార్లకు కార్తీకపూజలు



**తిరుమల,డిసెంబరు 13 ప్రభాత వార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల కొండపై నుండి తిరుపతికి దిగే మొదటి ఘాట్‌లో అవ్వాచారికోన ప్రాంతం లో కొలువైన అక్కగార్లకు శుక్రవారం ఉదయం కార్తీకమాస పూజలు నిర్వహించారు. కనుమరహదారిలో రోడ్డుకు ఆనుకునే ఉన్న ఏడుగురు అక్కగార్లకు టిటిడి రవాణా విభాగం ఆద్వర్యంలో ప్రతి ఏటా కార్తీకమాస సారే సమర్పించడంత, విశేష అభిషేకాలు, పూజలు చేసి అలంకరించడం ఆనవాయితీ. టిటిడి రవాణా విభాగం డ్రైవర్లు, స్థానికులు కలసి ఈ పూజలు అక్కగార్లకు ఘనంగా జరిపిస్తారు. కనుమరోడ్డులో భక్తులు సురక్షితంగా ప్రయాణాలు సాగించాలని, భక్తులను కాపాడాలని వేడుకుంటారు. అక్కగార్ల అనుగ్రహం కలిగి భక్తులు ప్రశాంతంగా సాఫీగా ప్రయాణిస్తారు. ఈ వేడుకల్లో టిటిడి లా అధికారి వరప్రసాదరావు, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, ఆశాజ్యోతి,రవాణా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం

**మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయము :: నాగర్‌కర్నూల్**

**నాగర్‌కర్నూల్ జిల్లా**

టెండర్ ప్రకటన నం.E2/1132/2024, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన** తేది: 13.12.2024

నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో పట్టణ ప్రగతి నిధుల క్రింద ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై 2024-25 సంక్షేమ మరియు అభివృద్ధి కార్యకలాపాల పని కొరకు (2) పనులకు టెండర్ పిలవడమైనది. అంచనా విలువ: **రూ.3995381/-.** పని పేరు: పట్టణ ప్రగతి నిధుల క్రింద, నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో వార్డ్ నం.01 నుండి 14కు CC రోడ్లు వేయుట. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ, సమయం: 13.12.2024 మ.01.00 గం. బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 16.12.2024 సా.04.00 గం. అంచనా విలువ: **రూ.1580578/-.** పని పేరు: అదే మునిసిపాలిటీలో పైన పేర్కొన్న నిధుల క్రింద వార్డ్ నం.15 నుండి 24కు CC రోడ్లు వేయుట. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ, సమయం: 13.12.2024 మ.01.00 గం. బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 16.12.2024 సా.04.00 గం. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ "www.eprocurement.gov.in" వద్ద చూడవచ్చును. బిడ్స్ ఆహ్వానించు అధికారి, కమిషనర్, నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీ, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, సెల్ నం.9100972045, 7330690590.

సం/- కమిషనర్, నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీ

DIPR.No.7859-PP/CL/Advt/1/2024-25, తేది: 13.12.2024

ప్రతి ఒక్కరికి తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.

-సిసిరో

# 'జమిలి'కి మరో ముందడుగు

ఏమైతేనేం 'జమిలి' ఎన్నికల కోసం ఎన్డీఏ కూటమి సర్కారు ముందుకెళ్లేందుకు నిర్ణయించుకుంది. గత లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలోనే బిజెపి 'జమిలి' ఎన్నికపై ప్రస్తావన తెచ్చింది. ఇప్పుడు సానుకూల పరిస్థితులొచ్చాక దూకుడు ప్రదర్శిస్తోంది. దేశంలో ఎన్నికల సమూల మార్పుల కోసం చేపట్టిన సంస్కరణలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అంశంపై నివేదికను సమర్పిస్తూ అన్న మాటలివి. ఐతే జమిలిని ఆమోదించే ప్రక్రియలో అసలు సిసలైన మరో అంకం ఇప్పుడు మొదలైంది. ఇటీవల కాలంలో ఓటమి చవిచూసిన రాజకీయ పార్టీల్లో చాలాపార్టీలు జమిలి ఎన్నికలపై ఆశలు పెట్టుకున్నాయి. 'ఈసారి మేమే' అనే ధోరణి లో అంతర్గత సమావేశాల్లో బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. 'జమిలి' ఎన్నికలు త్వరలోనే వచ్చేస్తాయన్న భావనలో వారున్నందున, అధికారం లేకుండా ఖాళీగా ఉన్నందున అలా అనుకోవడంసహజం. కాని ఇప్పుడు రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న ఏపార్టీ కూడా ఉన్నట్టుండి మరో అగ్నిపరీక్షకు సిద్ధమవ్వాలని కోరుకోవడం లేదు. ఆ తంతంగంలో ఎన్ని ఆటంకాలు, మరెన్ని అవరోధాలు ఏర్పడతాయో అవన్నీ ఇప్పుడు చెప్పగలిగేవి కాదు. ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు, బిల్లు ముసాయిదాను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలైన రాజ్యాంగ సవరణ బిల్లును శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు అన్ని అడ్డంకులు తొలిగాయి. ఎన్డీయే ప్రభుత్వం 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు జెపిసికి అప్పగించే సంప్రదాయాన్ని పాటించే అవకాశం కన్పడ్తోంది. ప్రస్తుతం పార్లమెంటులో ఎన్డీయేకు 545 స్థానాలుండగా 2/3 మెజారిటీ అంటే 364 సభ్యుల బలం. కానీ అంతలేవు అందుకే జెపిసి యోచన చేస్తున్నారు. ఇదంతా కాలయాపన ప్రక్రియల లాగానే కన్పిస్తోంది. 'జమిలి' బిల్లు తతంగంలో ఆరు రాజ్యాంగ సవరణలు తప్పని ప్రతి సవరణ ఆమోదించబడాలంటే మూడింట రెండువంతులు మెజారిటీ అవసరం. వాటి విషయంలో రాజకీయ పార్టీల ఆలోచనలు ఎటువైపు మొగ్గుతాయన్నది కాలగమనంలోనే తెలుస్తుంది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలు ఎన్నికలు ఏక కాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలోని 83,172 ఆర్టికల్స్‌ను సవరించాల్సి ఉంటుంది. ఆర్టికల్స్ 85, 174, 356 లలో కూలంకషంగా చర్చించాలంటే ప్రస్తుత చట్టసభల పదవీకాలాన్ని కుదించడం, వేరే విధంగా మార్పు చేయాలనుకోవడం వంటి అంశాలకు సంబంధించినవి. ఇన్నాళ్లూ రాజ్యసభలో బలం కోసమే ఎన్డీయే ప్రభుత్వ ఈ సవరణల జోలికి పోలేదు. ఇప్పుడు కూడా కొన్ని రాష్ట్రాలు ఈ బిల్లును ఆమోదించేందుకు ముందుకు రాకపోవచ్చు. నిన్నమొన్నటి జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల్లో చెరొకటి గెలుపొందాకనే 'జమిలి' కోసం ముంద డుగు వేసే ఆలోచన ఫలవంతమయ్యింది. దాదాపు ఈ అంశంపై లోతుగా అధ్యయనాలన్నీ పూర్తయినట్లే. తరచు ఎన్నికలు రావడం, ఆయా ప్రాంతాల అభివృద్ధి పనుల్లో కుంటుపడడం, ఆర్థికంగా ప్రభుత్వం మీద భారం పడడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే ఈ ఆలోచన చేసినట్లు బిజెపి ఏనాడో చెప్పింది. ఇక కోవింద కమిటీకి 47 రాజకీయ పార్టీలలో 32 రాజకీయ పార్టీలు మాత్రమే ఈ విధానాన్ని సమర్థించాయి. కాగా కొన్ని అంశాల్లో లోక్‌సభ, అసెంబ్లీ పదవీకాలం అయిదేళ్ల పూర్తిగా నిలబడలేనప్పుడు ఆయా ప్రభుత్వాలను రద్దు చేసినప్పుడు ఎలాంటి చర్యను తీసుకోవాలనే విషయంలో ఇంకా ఓ నిర్ధారణ లేదు. స్పష్టతకు రాలేదు. సభలో చర్చించినప్పుడే వాటిపై ఓ క్లారిటీ వస్తుంది. అన్ని న్యాయ సాంకేతిక అంశాలు ప్రభుత్వ సరళిలో యోచించినప్పటికీ, చర్చలో పాల్గొన్న సభ్యులు చెప్పిన సూచనలు ఎలా ఉంటాయో వేచి చూడాలి. ఏది ఏమైనా 'జమిలి' ఎన్నికల ప్రక్రియ మొదలయ్యేసరికి ఎంతకాలం పడ్తుందో ఇప్పటికిప్పుడు తేలుతుందని అధికారంలో ఉన్న పార్టీలు ఏవీ భావించడం లేదనే చెప్పాలి. 'జమిలి' ప్రతిపాదనను వ్యతిరేకించే పార్టీలలో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ప్రధానంగా ఉన్నాయి. కాగా తాజాగా 'జెపిసి' ద్వారా ఏకాభిప్రాయ సాధన ద్వారా త్వరలో ఎన్నికల కోసం ఎదురుచూసే పార్టీల మద్దతును కూడకట్టే ప్రయత్నం చేయవచ్చునని కేంద్రం అభిలషిస్తోంది. 'జమిలి'కి ఒకడుగు ముందుకు పడినా రెండడుగులు వెనక్కి లాగే అవకాశాలు లేకపోలేదు. వీటన్నిటినీ అధిగమించడానికి పరిస్థితులు సానుకూలంగా ఉన్నా ఆమోదం ప్రక్రియకు ఎంతకాలం పడుతుందో చెప్పే పరిస్థితిలేదు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ దీని విషయంలో పూర్తిస్థాయిలో వ్యతిరేకించేందుకు సర్వశక్తులు ఒడ్డేపరిస్థితి కనపడుతోంది. ఈలోగా జనాభా గణన కార్యక్రమం పూర్తవ్వాల్సి ఉంది. అది పూర్తయితే అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల పరిధులు మార్చే ప్రక్రియ ఉంటుంది. ఇవన్నీ జరిగితే రాష్ట్రాల వారీ లోక్‌సభ సీట్లు ఖరారు, వాటి పరిధులుమార్పు. 'జమిలి' కి సగంకన్నా ఎక్కువ రాష్ట్రాల ఆమోదం లేకుండా ముందుకు సాగదు. అవసరముంటుంది. ఏకకాలపు ఎన్నికల వలన పారదర్శకత పెరుగుతుందని, సుపరి పాలన, ఆర్థిక వనరుల ఆదా తగ్గించుకోవచ్చునన్న ఏకైక లక్ష్యంతో కేంద్రం ముందుకు కదులుతున్నందున అదే జరిగితే ఈ విధానానికి పూర్తి ఆమోదం లభించినట్లే, ఇదిలా ఉండగా ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే జిడిపికి 1 నుంచి 1.5 శాతం వృద్ధి కన్పిస్తుందని ఆర్థిక నిపుణులు అంచనా వేసారని కూడా నివేదికలో పేర్కొన్నారు. ఏదిఏమైనా జమిలి ఎన్నికలకు మరో ముందడుగు పడినట్లే.

దిగజారడం ప్రారంభించనేకూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.



హెచ్. లాంగ్‌ఫెలో

పుస్తకం విలువ దాని ఖరీదుతో వెలకట్టకండి. ఆ పుస్తకం ఇచ్చే అపార విజ్ఞానంతో వెలకట్టండి.



ఆస్కార్ వైల్డ్

## ప్రజావాక్కు



### ఇలా అయితే జనం మెచ్చరు!

జనం మెచ్చేలా మనంనచ్చేలా పాలన అని ముఖ్యమంత్రి గారు అంటున్నారు!ప్రజలు కేవలం ఏవో కొన్ని సంక్షేమ పథకాల అమలుతో, రోడ్లపై గుంతలు పూడ్చటంతోనో మెచ్చుకుంటారనుకుంటే భంగపాటు తప్పదు.గత పాలకులు కూడాఅలాగే భ్రమల్లో ఉండి మట్టికరిచారు. పనికిమాలిన వాళ్లకి, క్రిమినల్ కేసులు ఉన్న వారికి, పక్క రాష్ట్రాలవారికి ఏనాడు ప్రజలకు పైసా సహాయం చేయని వారికికండువాలు కప్పిపదవులు కట్టబెడుతుంటే ప్రజలు, పార్టీ కార్యకర్తలు కూడా మెచ్చరు. ప్రజలు ఈ తప్పుడు విధానాలుపట్టించుకోరు అనుకోవడంఆత్మవంచన! 2019 ఎన్నికల్లో ఓటమితర్వాత కూడా ముఖ్యమంత్రి వ్యవహార శైలిలో ఏ మాత్రం మార్పు రాలేదని పార్టీ కార్యకర్తలు వాపోతున్న మాటనిజం.ముఖ్యమంత్రిలోమార్పు ఆశించడం అత్యాశే అన్న నిర్ణయానికి కార్యకర్తలు వచ్చేశారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా.

### మొబైల్స్‌పై పరిమితి విధించాలి

రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యాసంస్థల్లో మొబైల్ ఫోన్ల వినియోగం పరిమితిపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలి.కొంతమంది గంటలతరబడి మొబైల్స్ ఉపయోగిస్తున్నారు. వీటివల్ల విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల నిమిత్తం వచ్చే సాధారణ పౌరులకు పనులుకాకుండా అసౌకర్యంగాఉంటుంది.కావున మొబైల్స్ పై పూర్తి స్థాయిలో నిషేధంకానున్న పరిమితిసమయంపై ప్రభుత్వంనిర్ణయం తీసుకోవాలి.పరిమితి విధిస్తే ఉద్యోగులు వారి పనిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశం ఉంటుంది.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### మంట గలుస్తున్న మానవత్వం

ఇటీవలికాలంలో సమాజంలో అనేకరకాలనేరాలు జరుగుతున్నాయి. వాటిల్లో హత్యలు ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయి.క్షణికావేశంలో కొందరు ఉన్మాదంతో అనుమానంతో అప్పులతో నేరాలకు పాల్పడుతున్నారు. అనవసర ఆడంబరాలు అత్యాశకుపోయి డబ్బు పోగొట్టుకున్నవారు. షేర్లు చిటీలలో వ్యాపారంలో నష్టాలు వచ్చి ఇంకొందరు, అసువులుతీసుకుంటున్నారు.చిన్నపిల్లలువృద్ధులను కూడా చూడకుండా హత్యలకు పాల్పడుతున్నారు.అలాగే అస్తుల కోసంతల్లిదండ్రులనుతోబుట్టువులను హతమరుస్తున్నారు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### కఠిన చట్టాలు అవసరం

పేదదేశాల్లో కూడా ప్రస్తుతంఇంటర్నెట్ కారుచౌకగా లభిస్తుంది. ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్దీ సోషల్ మీడియా ప్రభావం మరింతగా పెరుగుతూ వస్తుంది. సామాజిక మాధ్యమాల బారినపడి మైనర్లు కూడా తీవ్ర ఆకృత్యాలకు పాల్పడుతుండడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. 16 ఏళ్లలోపు మైనర్లకు సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులో లేకుండాఆస్ట్రేలియా తాజాగాచట్టం అమల్లోకితెస్తుంది. మన దేశంలో ఐటీ చట్టం అమలు అంత ప్రభావశీలంగాలేదు. మన ప్రభుత్వాలు ఈదిశగా కఠినమైన చట్టాలు చేయాల్సిన అవసరం ఉంది.

-ఎం.ముత్యంరెడ్డి, అందె, సిద్దిపేట జిల్లా

### అడుగంటుతున్న ప్రజాస్వామ్య విలువలు

అదానీపై వచ్చిన ఆరోపణల మీద విపక్షాలు మాట్లాడేందుకు అనుమతించని కారణంగా రాజ్యసభ ఛైర్మన్ ఉప రాష్ట్రపతి అయినజగదీప్ ధన్‌ఖడ్‌పై ఇండియాకూటమి తరపున కాంగ్రెస్ నేతలు జైరాంరమేష్, నసీర్ హుస్సేన్ లు నోటీసులు ఇచ్చారు. సంతకం కేవలం అరవైమంది మాత్రమే చేసారు. మరి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ,ఇంకా చాలామంది సంతకాలు చేయలేదెందుకో. ఈఅవిశ్వాసం ఎలాగూ వీగిపోతుందని తెలిసే చేయలేదా? మరెందుకీ తీర్మానం? ఏమయినా స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఇదొక చెరగని అధ్యాయంగా మిగిలిపోతుంది. ప్రజాస్వామ్య విలువలు నానాటికి అడుగంటి పోతున్నాయనటంలో సందేహం లేదు. భవిష్యత్ ఎలా ఉండబోతోందో.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రభుత్వ పాఠశాలల తీరు మారాలి

ప్రభుత్వాలు విద్యారంగం అభివృద్ధి కోసం వందల కోట్లు ఏటా ఖర్చు చేస్తున్నాయి. అయినాప్రభుత్వ బడులలో ఎప్పటిలాగానే అనేకసమస్యలు తిష్టవేసుకొని కూర్చున్నాయి. ప్రభుత్వ పాఠశాలలలో సౌకర్యాలను మెరుగుపరిచి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామన్న విద్యాశాఖ ప్రకటనలు కేవలం నీటి మీద రాతలుగా మారిపోయాయి.పాఠశాలలతీరు ముఖ్యంగా ప్రైవేటు బడుల పద్ధతి మారలేదు. పిల్లలపై పుస్తకాల బరువు తగ్గడం లేదు. తల్లిదండ్రులకు ఫీజుల మోత ఆగడం లేదు. ఈ విద్యా సంవత్సరం నుండిపిల్లల పుస్తకాల బ్యాగుల మోతను తగ్గించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పనిసరిగా అమలుచేస్తామని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా ప్రకటించాయి.

-సి.హెచ్.ప్రతాప్. కోటి వీధి, శ్రీకాకుళం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పెరుగుతున్న వేగం తరుగుతున్న భద్రత

**మద్యం వల్ల జరుగుతున్న ఈ అనర్థాలను పాలకులు గుర్తించడం లేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలు లెక్కలోకి రావడం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. కోట్ల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకు ఈడుస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లోగా మరణాలకు కారణమైన వాహన చోదకుల జీవితకాలంలో మళ్లీ స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.**

దామెర్ల సాయిబాబ

వేగం కన్నా ప్రాణం మిన్న రహదారి భద్రతలో ప్రధాన సూత్రమిది. వినడానికి, ప్రచారానికి బాగానే ఉంటుంది. కానీ పట్టించుకునేవారేరీ. ఉరుకుల, పరుగుల యుగంలో ప్రయాణం కాలహరణను తగ్గించేందుకు రహదారులను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేస్తూనే ఉన్నారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికే లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తూనేఉన్నారు. మరోకపక్క అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత వేగంగా గంటకు నూటయాభై కిలోమీటర్ల నుంచి రెండువందల కిలోమీటర్లు దాటి స్పీడుతో దూసుకువెళ్లే వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. వాహన చోదకులు రహదారి నిబంధనలను, భద్రతా చర్యలను గాలికివదిలేస్తున్నారు. మితిమీరిన వేగం రహదారిని దాటేందుకు సరైన మార్గాలు లేకపోవడం, ప్రభుత్వాల అలసత్వం తోడుకావడంతో నిండు ప్రాణాలు రోడ్లకు బలైపోతున్నాయి. వేగనియంత్రణ పర్యవేక్షణ లేకపోవడంతో పాటు మద్యం మత్తులో వాహనాలను నడపడంతో వేలాది మంది అమాయకులు బలైపోతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వందల వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాస్తున్నారు. కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పాలకులు ఎంతగా చెబుతున్నా ఎన్ని సమీక్షలు జరుపుతున్నా ప్రమాదాలు పెరుగుతున్నాయే తప్ప ఏమాత్రం తగ్గడంలేదు. గత రెండున్నర దశాబ్దాలుగా జరిగిన ప్రమాదాలు బాధితుల వివరాలను పరిశీలిస్తే ఆవేదన కాదు,ఆందోళన కలుగుతుంది. 2020 వరకు రెండు దశాబ్దాల్లో జరిగిన తొంభైఆరు లక్షల అరవైరెండువేల ప్రమాదాల్లో దాదాపు ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికారగణాంకాలే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రుల సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. రోడ్లపై గుంటలు ఏర్పడిన కారణంగా గత నాలుగేళ్లలో ఇరవై తొమ్మిది వేలకుపైగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ప్రమాదాలకు గురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందించక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలినవారు వేల సంఖ్యలోనే ఉన్నారు. అమెరికాలో రోడ్డుప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీనష్టమే జరుగుతున్నది. దేశంలో 2019లో జరిగిన రోడ్డు ప్రమాదాల కారణంగా దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు ఒక అధ్యయనంలో వెల్లడయింది. ఇది దేశ జిడిపిలో 1.3శాతమని పేర్కొన్నారు. ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నట్టు చెప్పొచ్చు. మితిమీరిన వేగంతోపాటు మద్యంమత్తులోకూడా ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కొన్నిసార్లు వేగం 120కిలో మీటర్లకుపైగా ఉండి బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డులోకి రాని మరణాలు ఎన్ని ఉన్నాయోచెప్పలేం. ఈ చనిపోయిన వారిలో 60శాతం మంది పద్దెనిమిదేళ్ల నుంచి ముప్పైనాలుగేళ్లలోపు వయసు ఉన్నవారే.సంపాదన చేస్తున్న భర్తో, కుమార్తెనో,చేతికి అందివస్తున్న కుమారుడినో కోల్పోయిన కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటికాదు, రెండు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు బజారునపడుతున్నాయి. వారిపరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాద గాథలు వింటుంటే ద్రవించని హృదయం ఉండదు.ప్రకృతి బీభత్సాలతో వందో, రెండువందల మందో అసువులుబాస్తే, భూమి, ఆకాశం దద్దరిల్లేటట్లు కేకలు వేసే నాయకులు ఈ ప్రమాదంలోఇంత పెద్దఎత్తున మరణించినా, మరణిస్తున్నా వారి గురించి ఏ మాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్నవారిని ఆదుకోవద్దని చెప్పడంలేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాది మంది రోడ్డుప్రమాదాల్లో అసువులుబాస్తుంటే పట్టించుకోక పోవడం క్షంతవ్యంకాదు. ఈ ప్రమాదాల గూర్చి పాలకులకు తెలియంది కాదు. ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడో పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడో ప్రమాదాలను నివారిస్తామని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో అవి జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆతర్వాత మరచిపోవడం సంప్రదాయంగా మారింది. విజయవాడలో రోడ్డు ప్రమాదంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ముఖ్య కార్యదర్శి స్కూటర్‌పై వెళుతుండగా ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో మరణించినప్పుడు దాదాపు రాష్ట్రయంత్రాంగం అంతా విజయవాడకు తరలివెళ్లింది. సమీక్షలు,సమావేశాలు చేశారు. అక్కడే నిర్ణయాలు తీసుకునేందుకు అంకురార్పణ జరిగింది. రోడ్డుభద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా అదే రెండుగా ఏర్పడి ఇద్దరు అధికారులను నియమిస్తున్నా పనిచేయకుండా కేవలం సంతకం పెట్టివెళ్లే పరిస్థితి కల్పించారు. ఆ విభాగానికి నేటికీ వనరులు కానీ, సిబ్బందికానీ ఏమీలేవనే చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి ఉన్నతాధికారి జీతభత్యాల రూపంలో లక్షలాది రూపాయలు ప్రజాధనం చెల్లిస్తూ మూలన కూర్చోబెడుతున్నారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థలను నిర్వీర్యం చేశారనేందుకు ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ.తమకు నచ్చని, తమ మాట వినని, అధికారులకు పనిష్మెంట్‌గా ఈ పోస్టుల్లో కూర్చోబెడుతున్నారు. సమర్థులుగా పేరు తెచ్చుకున్న ఎందరో అధికారులు రాష్ట్రంలో అధికారంలో పార్టీ మార్పులు జరగగానే అలాంటి పోస్టులకు బదలీ అవుతున్నా రు. సిబ్బంది ఉండరు, వాహనాలు లేవు. అసలు అలాంటి విభాగం ఉందని తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి.రోడ్‌సేఫ్టీ అథారిటీ ప్రమాదాల నివారణకు ఇప్పటివరకు ఒక్క టంటే ఒక్కచర్య తీసుకున్న దాఖలాలులేవు. అయితే ఒకటి,రెండుసార్లు ఈ రోడ్‌సేఫ్టీ అథారిటీని బలోపేతం చేయాలని ప్రయత్నాలు చేశారు.ప్రధానంగా కొణిజేటి రోశయ్య ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈవిషయంపై దృష్టిసారించారు. సచివాలయంలో ఇందుకు సంబంధించిన అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేశారు. కొన్నిప్రతిపాదనలు వచ్చాయి. కానీ ఎవరికివారు తమ అధికారాలకు, ప్రధానంగా ఆదాయాలకు గండి పడుతున్నదేమోనని ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండా వాయిదా వేయించగలిగారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్నోసార్లు ప్రయత్నాలు చేసింది.ఎన్నోకమిటీలు, అధ్యయనాలు, చట్టాలు తీసుకు వచ్చారు. 2005లో కేంద్ర కేబినెట్ కమిటీ సూచన మేరకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిర్వహణ అంశంపై ఎస్. సుందరం నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. దేశ వ్యాప్తంగా ఆ కమిటీ పర్యటించి అధ్యయనం చేసి 2007లో ఒక నివేదిక సమర్పించింది. 80 శాతం ప్రమాదాలు డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడం ద్వారా జరుగుతున్నాయని పేర్కొంది. చాలా మంది డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు తెలియడం లేదని, కొన్ని రాష్ట్రాల్లో డ్రైవింగ్ లైసెన్సు జారీ ఒక పెద్ద ప్రహసనంగా మారిందని, కనీసం సంతకం చేయలేనివారు లైసెన్సులు పొందుతున్నారని ఆ నివేదిక వెల్లడించింది. ఆ తర్వాత కూడా ఎన్నో కమిటీలు వచ్చాయి. చట్టాల్లో కూడా కొన్ని మార్పులు చేశారు. నిబంధనలు రూపొందించారు. భారీగా జరిమానాలు విధిస్తున్నారు. అయినా ఇవేమీ ఈ ప్రమాదాలను ఆపలేకపోతున్నాయి. చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. వీటన్నింటి కంటే మించి మద్యం వాడకం ఈ ప్రమాదాల్లో కీలకపాత్ర వహిస్తున్నది. మద్య నిషేధాన్ని అమలు చేయలేని పాలకులు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతిస్తున్నారు. రహదారుల వెంట ఉన్న మద్యం షాపులు, వాహన డ్రైవర్లను మత్తులో ఉంచుతున్నాయి. మద్యం వల్ల జరుగుతున్న ఈ అనర్థాలను పాలకులు గుర్తించడం లేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలు లెక్కలోకి రావడం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. కోట్ల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకు ఈడుస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లోగా మరణాలకు కారణమైన వాహన చోదకులు జీవితకాలంలో మళ్లీ స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి. •

## ఒక్క మాట

# ఆరోగ్య భద్రత అందని ద్రాక్షేనా!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

పౌర సమాజ శ్రేయస్సు, స్థిర జీవనం, ఉత్పాదకత, సంపాదన లాంటి అంశాలకు వ్యక్తిగత ఆరోగ్యాలు ఆధారపడి ఉన్నాయి. ఐరాస గుర్తించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 2030 సాధనకు ఆరోగ్యకర ప్రపంచ జనాభా అత్యవసరం. గత రెండు దశాబ్దాలుగా కుటుంబాల వైద్య ఆరోగ్యఖర్చులు విపరీతంగా పెరగడం గమనించారు. ప్రపంచ జనాభాలో 2 బిలియన్ల ప్రజలు వైద్య ఖర్చులతో నలిగిపోతున్నారని, అనారోగ్య కారణాలతో 1.3 బిలియన్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయి నిరుపేదలుగా మారారని గణాంకాలు వివరిస్తున్నాయి. ముఖ్యంగా తల్లులు, పిల్లల ఆరోగ్య సమస్యలు కుటుంబాల ఆర్థిక స్థితిని దిగజార్చడం, రోగ నిర్ధారణతో పాటు వైద్య ఖర్చులు భరించలేక కొన్నిసందర్భాల్లో ప్రాణాలు సహితం కోల్పోవడం కనిపిస్తున్నది. వైద్య ఆరోగ్య అభద్రత కారణంగా ప్రపంచ మానవాళి ఆర్థిక స్థితులు తీవ్రంగా ప్రభావితం కావడాన్ని గమనించిన ఐరాసతో కూడిన అంతర్జాతీయ సమాజం ఈవిషయం పట్ల అవగాహన కల్పించాలి. ఆరోగ్య భద్రతలో భాగంగా నాణ్యమైన అత్యవసర వైద్య సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత కల్పన, ఔషధాల అందుబాటు, సకాలంలో టీకాలను వేయించడం ప్రపంచ జనాభా ముంగిట ఉచితంగా అందించాలి. పేదరికం, పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు నేరుగా సంబంధాలను కలిగి ఉంటాయని, ఈ ప్రాథమిక సమస్యలకు సమాధానాలను వెతకడం మన కనీస ధర్మమని ప్రభుత్వాలు తెలుసుకోవాలి. సార్వత్రిక ఆరోగ్య అభద్రతకు కారణాలుగా అరకొర వైద్య సిబ్బంది, వైద్య వసతుల లేమి, వైద్య ఆరోగ్య శాఖల్లో నిధుల కొరత,




విపరీతంగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పని తీరు నిరాశాజనకంగా ఉండడం లాంటివి పేర్కొనబడ్డాయి. 2015లో ప్రపంచ ఆరోగ్యసంస్థ సర్వేవివరాలప్రకారం 38 శాతం ప్రపంచ జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు సురక్షిత నీటి వనరులు అందుబాటులో లేవని, 35శాతం జనాభా తమ చేతులను శుభ్రంగా కడుక్కోవడానికి అవసర సబ్బు లాంటి పదార్థాలు లేవని తెలుస్తున్నది. ఇలాంటి దయనీయ దుస్థితిలో అంటువ్యాధులు కమ్ముకోవడం, అనారోగ్యాలు ముసురుకోవడం జరుగుతుంది. నేటి అభాగ్య పేదరిక ప్రపంచ జనాభాకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పనకు ప్రభుత్వాలు రోగనిర్ధారణ కేంద్రాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి నిరుపేదల వైద్య ఖర్చులను తగ్గించడం ద్వారా పేదరికం కూడా తగ్గిపోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం, కుటుంబంలో సంతోషాల జల్లులు కురవడం, మొత్తంగా ప్రపంచ శాంతి నెలకొనడం ఫలిస్తుంది. అందరికీ సమానంగా వైద్య ఆరోగ్య వసతులు కల్పించిన సమాజంలో సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పించినట్లు అవుతుంది. వ్యక్తిగత, కుటుంబ వైద్య ఆరోగ్య ఖర్చులను తగ్గించినా సమాజంలో పేదరిక నిర్మూలన వేగం పుంజుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా నలుమూలల వైద్య సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు, ఔషధాల అందుబాటు, చవకైన ఆరోగ్య భీమా అవకాశాలు లాంటి సకారాత్మక చర్యలు తీసుకున్న సమాజంలో ప్రజారోగ్యభద్రత వర్ధిల్లుతుందని గమనించాలి. ఆరోగ్యకర కుటుంబాల నెలవుగా ప్రపంచం మారాలి.ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండడానికి ప్రతి ఒక్కరు కనీస పరిశుభ్రతను పాటించాలి. •

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట

మండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం డిసెం బరు 14న జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం జరుపు కుంటారు. 1991లో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం ప్రారంభించబడింది. 2001వ సంవత్సరంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. అను నిత్యం గృహోపకరణాలు అయిన లైటు, ఫ్యాను,టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తోంది. ఇంధనం లేకుండా ఒక్కక్షణం కూడా జీవనయానం సాగదంటే అతిశయోక్తి కాదు. నీరు,పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉప యోగపడుతున్నాయి. వృథాను అరికట్టడంపై అవగాహన పెంపొందించడం ప్రపంచ ఇంధన రక్షణ దినోత్సవంలక్ష్యం. ఇష్టారాజ్యంగా, ఇబ్బడి ముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. అవసరాలకు మించి వినియోగం చేస్తూ, పొదుపుపై అదుపు లేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగాచేసుకోవాల్సిన సమయం ఆసన్న మైంది. శక్తిరహితంగా ఏ పనీ సాధ్యం కాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియకుండానే మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. మనం ఇంట్లో వాడుకునే లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ,గ్రైండర్, పొయ్యిమొదలు రైలు, బస్సు,బైక్, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తుంది. ఇంధనంలేకుండా ఒక్క క్షణం కూడా గడవదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నోరకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన




ఇంధనాలు మనకు నిత్య జీవితంలో ఇంధనాలుగాఉపయోగపడుతున్నాయి. అలాంటి ఇంధనాలే లేకపోతే ముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడి ముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంజధన వనరుల రక్షణ ప్రతిఒక్కరి బాధ్యతగా మారింది. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూఅదుపూ లేకుండా పెరుగుతున్నది. జనాభా పెరుగుదలతో పాటే పెట్రోలు, డీజిల్, గ్యాసు, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రానురాను ఇంధనాలు సరిపోని క్లిష్టతర పరిస్థితులు రాబోతున్నాయి. ఒక రకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశం చేవే ఇంధన వనరులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మన దేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. ఫలితంగా సంప్రదాయ ఇంధన వనరులు హరించుకుపోతున్నాయి. ఇలాంటి ఇంధన వనరులను రక్షి ంచడమే నేడు ప్రధాన కర్తవ్యంగా మారింది. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. ప్రస్తుతం మనం చేస్తున్న వృధా, భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగులుస్తుంది. దీనికి మనమే బాధ్యత వహించాలి. అందుకోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, టైడల్ (సముద్ర కెరటాలు) విద్యుత్ వనరులపై ఆధారపడాలి. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయోగ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసిన వారం అవుతామని ఇకనైనా గ్రహించాలి. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్రమోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేషకృషి చేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇస్తున్నది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతోచేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశం చేస్తున్నది. స్వచ్ఛందంగా శిలాజఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం,తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం,అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతమై ఉంది. •

# 18వేల మంది భారతీయులకు డిపోర్టేషన్ ముప్పు?

## అక్రమ వలసదారుల జాబితా రూపొందిస్తున్న అధికారులు



వాషింగ్టన్, డిసెంబరు 13: అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయిన డొనాల్డ్‌ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే అక్రమ వలసదారులపై చర్యలుచేపడ తానని ముందే ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగానే అధికారిక ఆదేశాలు ఇచ్చేందుకు యంత్రాంగం సిద్ధం అవుతోంది. అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు కూడా అటువంటి వారి జాబితారూపొందించే పనిలో నిమగ్నం అయ్యారు. ఈక్రమంలో 18 వేల మంది ప్రవాస భారతీయులు అమెరికా డిపోర్టే షన్ ముప్పు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వారికి సంబంధించిన యుఎస్ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇటీవల గణాంకాలు విడుదల చేసింది. మొత్తంగా 14.45 లక్షలమంది ఈజా బితాలో ఉండగా 2,61,651 మందితో హోండు రాస్ మొదటిస్థానంలో ఉంది. గ్వాటెమాలా నుంచి రెండున్నరలక్షలమంది మెక్సికో, ఎల్ సాల్వెడార్‌దేశాలకు చెందినవారు మరింత ఎక్కువ ఉన్నారు. ఈ జాబితాలో 17,940 మంది భారతీయులు కూడా ఉన్నట్లు ఇఐసి నివేదికలో వెల్లడించింది. సుమారు 37 వేలమంది చైనీ యులు కూడా ఈ ముప్పుతో ఉన్నారు. అమెరికాలో లక్షలాదిమంది భారతీయులు అనధికారికంగా ఉంటున్నట్లు అంచనా. సరైన పత్రాలు లేని వీరంతా చట్టబద్ధతకోసం ప్రయత్నిస్తున్నారు. ఐసియునుంచి క్లియరెన్స్ వచ్చేందుకు ఏళ్ల సమయం పడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో గత మూడేళ్లలో అక్రమ మార్గాల్లో అగ్రరాజ్యంలో అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తూ వేలమంది భారతీయులు పట్టుబడటం ఆందోళనకర విషయం. అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమవుతున్న ట్రంప్ బాధ్యతలుచేపట్టిన వెంటనే భారీ స్థాయిలో డిపోర్టేషన్ ఆపరేషన్‌చేపడతానని స్పష్టంచేస్తున్నారు. ఈక్రమంలో భారత్‌వైపు నుంచి సహకారం అందడంలేదని అమెరికా అధి కారులు చెబుతున్నారు. ఈప్రక్రియను పరిష్కరించేందుకు భారత్, అమెరికా రెండూ కూడా దౌత్యపరంగా కృషిచేస్తున్నాయి. చట్టబద్దంగా వలసవచ్చేవారికి మార్గం సులభంచేస్తానని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. అమెరికాకు అక్రమంగా వలస వచ్చిన తల్లిదండ్రుల సంతానం (డ్రీమర్స్)లో చాలామంది ఇక్కడే పుట్టిపెరిగారని వారిలో అనేకమంది గొప్ప ఉద్యోగాలు వృత్తుల్లో ఉన్నారని ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. వారి సమస్యను పట్టించుకుంటానని ట్రంప్ చెప్పడం భారతీయులకు కొంత ఉపశమనం కలిగిస్తోంది.



## రాజ్యాంగం అంటే సంఘ్ రూల్‌బుక్ కాదు..

### పార్లమెంట్‌లో ప్రియాంక గాంధీ ధ్వజం

న్యూఢిల్లీ, డిసెంబరు 13: రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని దేశప్రజలకు దిశానిర్దేశంచేసే పవిత్ర గ్రంథం అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్లమెంటులో జరిగిన చర్చలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లపై విమర్శలుచేసారు. రాజ్యాంగం అంటే సంఘ్‌బుక్ కాదన్నారు. బిజెపి నిరంతరం గతం గురించే మాట్లాడుతుందని, దేశప్రగతికోసం ఇపుడేంచేస్తున్నారో మాట్లాడాలని దేశంలో జరిగే అన్నింటికీ నెహ్రూనే కారణమా, నెహ్రూపేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాలనుంచి తొలగించగలరేమోకానీ స్వాతంత్ర్య పోరాటంలో జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరని ప్రియాంక గాంధీ అన్నారు. 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమెప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఆదాని వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపి పరోక్షంగా విమర్శలు చేసారు. ఒక్కరిని కాపాడటంకోసం 142 కోట్లమంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారని, సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ప్రజల తరపున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగంచేసి విపక్షనేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రపంచంలోనే మరే దేశంలోను లేనివిధంగా మన స్వాతంత్ర్య పోరాటానికి ఒక ప్రత్యేకత ఉందని సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడామని మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్యగళం అని దానినుంచి ఉద్భవించిందే రాజ్యాంగమని ఇది కేవలం డాక్యుమెంట్‌కాదని, అంబేడ్కర్; మౌలానా ఆజాద్, రాజగోపాలాచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్లపాటు తమ జీవితాలను అంకితంచేసి దీన్ని రూపొందించారని అన్నారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు.

ఇది దేశ ప్రజలను కాపాడే సురక్షా కవచంలా ఉందని అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసిందన్నారు. గడచిన పదేళ్లలో ఈరక్షణ కవచాన్ని బలహీనపరిచిందని, లేటరల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చరనయలతో రిజర్వేషన్లను బలహీనపరిచేందుకు కేంద్రం యత్నిస్తోందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉరంటే రాజానయంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించిందని, అది జరక్కపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గిందన్నారు. ఇది సంవిధాన్, సంఘ్ రూల్‌బుక్ కాదని కాంగ్రెస్ ఎంపి దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు.



మహిళా డాక్టర్‌పై హత్యాచార కేసు..

## ఆర్జీకర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌కు బెయిల్

కోల్‌కతా, డిసెంబరు 13: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన లేడీ డాక్టర్ హత్యాచార కేసులో ఆర్జీకర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే మెడికల్ కాలేజీలో ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయన జైలులోనే ఉండనున్నారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ఆగస్టు 9న నైట్‌డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగింది. కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తును సిబిఐ చేపట్టింది. మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌తోపాటు కేసు నమోదులో ఆలస్యం వహించిన పోలీసు అధికారి అభిజిత్ మోండల్‌ను సిబిఐ అరెస్టు చేసింది. కాగా, నాటి నుంచి రిమాండ్ నిమిత్తం జైలులో ఉన్న వీరిద్దరికి సీల్దా కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 90 రోజుల వ్యవధిలో తప్పనిసరిగా చార్జిషీట్ దాఖలు చేయనందుకు కోర్టు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు వారి తరుపు న్యాయవాదులు తెలిపారు. మరోవైపు ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో కేసులో సిబిఐ విచారణను మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో బెయిల్ లభించినప్పటికీ ఆయన జైలులో ఉండనున్నారు.

# ఉక్రెయిన్‌పై భారీ వైమానిక డ్రోన్లతో రష్యా దాడి



కీవ్, డిసెంబరు 13: ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలపై రష్యా విరుచుకుపడింది. తాజాగా డజన్లకొద్దీ క్రూయిజ్ క్షిపణలు, వైమానిక డ్రోన్లతో కీవ్‌పై మాస్కో దాడులు కొనసాగిస్తోంది. శీతాకాలం కావడంతో ఉక్రెయిన్ వాసులను చలికి బలి చేయడానికే ఇక్కడి పవం గ్రిడ్‌ను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు చేస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. 'ఉక్రెయిన్‌పై శత్రువులు బీభత్సాన్ని కొనసాగిస్తున్నారు' అని ఆ దేశ ఇంధన మంత్రి హెర్మన్ హలుష్చెంకో పేర్కొన్నారు. అర్థరాత్రి దేశంలో పశ్చిమ ప్రాంతాలపై రష్యా వాయు ప్రయోగ బాలిస్టిక్ కింజాల్ క్షిపణులను కూడా ఉపయోగించిందని తెలిపారు. కాగా ఇటీవల వందలకొద్దీ గ్లైడ్ బాంబులను రష్యా తమ దేశంపై ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించిన సంగతి తెలిసిందే. 800 కెబి శ్రేణికి చెందిన 1500 కిలోల బరువు ఉన్న బాంబులతో దాడులు చేసినట్లు తెలిపారు.

ఈ క్రమంలోనే మరోసారి రష్యా భారీగా డ్రోన్లను ప్రయోగించింది. ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌పై ఆక్రమణకు పాల్పడిన రోజే తమ వద్ద ఉన్న అణ్వాయుధాలను యుద్ధంలో వాడేందుకు రష్యా సిద్ధంగా ఉందని రష్యా నుంచి పారిపోయిన ఓ సైనికుడు వెల్లడించాడు.

# టైమ్స్ పర్సన్ ఆఫ్‌ది ఇయర్‌గా 'ట్రంప్'




వాషింగ్టన్, డిసెంబరు 13: అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ను టైమ్ మ్యాగజైన్‌పర్సన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డుకు ఎంపికచేసింది. 2024లో వార్తల్లో వ్యక్తిగా ఆయన నిలిచారని ఆ పత్రికి వివరించింది. 2016లో ఒకసారి ట్రంప్ పర్సన్ ఆఫ్‌ది ఇయర్‌గా నిలిచారు. ఆ తర్వాత 2019 అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన జోబైడెన్; ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌లకు ఆగౌరవం లభించింది. గత ఏడాది ఈ టైటిల్‌ను పాప్‌స్టార్ టేలర్ స్విఫ్ట్ అందుకున్నారు. ముందురోజు న్యూయార్క్ స్టాక్ ఎక్చేంజిలో ఓపెనింగ్ బెల్‌ను ట్రంప్‌మోగించారు. ఉదయం 9.30 గంటలకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యకలాపాలు ప్రారంభించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరిలో బాధ్యతలు స్వీకరిం చనున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రమాణ స్వీకారనిధికి భారీగా విరాళాలు అందుతు న్నాయి. తాజాగా ఫేస్‌బుక్ ఇన్‌స్టాగ్రామ్‌ల యాజమాన్య కంపెనీ మెటా ఈ నిధికి ఎనిమిది కోట్లు విరాళంగా అందించనున్నట్లు వెల్లడించింది.

## రాజ్యాంగ నిర్మాణ కృషిని ఉద్దేశపూర్వకంగానే విస్మరించారు

### రాజ్యాంగంపై చర్చను ప్రారంభిస్తూ రాజ్‌నాథ్‌సింగ్



న్యూఢిల్లీ, డిసెంబరు 13: భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పార్లమెంటులో జరుగుతున్న ప్రత్యేక చర్చను కేంద్ర ప్రభుత్వం తరపున రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌షింగ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. రాజ్యాంగ నిర్మాణానికి కృషిచేసిన కొంతమంది ప్రయత్నాలను ఉద్దేశపూర్వకంగానే విస్మరించారని మంత్రి వ్యాఖ్యలుచేసారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్రపోషించిన కొందరి పాత్ర విస్మరణకు గురయిందని, స్వాతంత్ర్య ఉద్యమ పోరాటస్ఫూర్తినుంచి ఈ రాజ్యాంగం ఉద్భవించిందని మంత్రి వెల్లడించారు. అపుడు రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఏర్పాటయిన కమిటీలో భాగం కాక పోయినా ఈప్రక్రియలో కీలకపాత్ర పోషించారంటూ మదన్‌మోహన్ మాలవీయ, లాలాలజ్‌పాత్‌రాయ్, భగత్‌సింగ్; వీర్ సావర్కర్ వంటి ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నించిందని కాంగ్రెస్‌పై పరోక్ష విమర్శలు చేసారు. ఈ ప్రకటనతో దిగువసభలో తీవ్ర గం దరగోళం ఏర్పడింది. మంత్రి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. శనివారం వరకూ కొనసాగే ఈచర్చకు ముగింపుగా ప్రధానిమోడీ లోక్‌సభలో వివరణ ఇస్తారు.

## ఢిల్లీలో మరో నాలుగు స్కూళ్లకు బాంబు బెదరింపు



న్యూఢిల్లీ, డిసెంబరు 13: దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. పశ్చిమవిహార్‌లోని ఢిల్లీ పబ్లిక్‌స్కూలు, కేంబ్రిడ్జ్ పాఠశాల సహా పలు విద్యాసంస్థలకు శుక్రవారం తెల్లవారుజామున బెదిరింపు ఈమెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే ఢిల్లీపోలీసులకు ఫిర్యాదులు చేసింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, బాంబు నిర్వీర్య దళంతో అక్కడకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఇప్పటివరకూ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈమెయిల్ ఎక్కడినుంచి వచ్చిందన్న దానిపై పోలీసులు ఆరాతీస్తున్నారు. మెయిల్ ఐపి అడ్రస్ ఎక్కడిదనే కోణంలోదర్యాప్తుచేస్తున్నారు. ఢిల్లీలో పాఠశాలలకు బెదిరింపులు రావడం వారంలో ఇది రెండోసారి. నాలుగురోజుల క్రితమే 40కిపైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. వాటిని పేల్చకుండా ఉండాలంటే 30వేల డార్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరించారు. అయితే అది నకిలీదని తర్వాత ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఏడాది ఆరంభంనుంచి ఢిల్లీఇతరప్రాంతాల్లో పాఠశాలలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అక్టోబరులో రోహిణి ప్రాంలోని ఒక సిఆర్‌పిఎఫ్ స్కూలు బయట బాంబుపేలుడు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది.

# గగన్‌యాన్ కోసం మరో కీలక ఘట్టం

### సాలిడ్ మోటార్ సెగ్మెంట్ రూపకల్పన

### శ్రీహరికోటలో వేగంగా మానవ రహిత గగన్‌యాన్ ఏర్పాట్లు



అనుసంధాన భవనానికి గగన్‌యాన్ సాలిడ్ మోటారును తరలించిన దృశ్యం

శ్రీహరికోట (తడ), డిసెంబరు 13 ప్రభాతవార్త: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గగన్‌యాన్ పనుల్లో మరింత వేగం పెంచింది. ఇస్రో శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు గగన్‌యాన్ కోసం ఏదో ఒక కార్యక్రమాన్ని చేపడుతున్నారు. తాజాగా గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం రూపొందిస్తున్న భారీ రాకెట్ ప్రయాణానికి సంబంధించి మొదటి సాలిడ్ మోటారును లాంచ్ కాంప్లెక్స్‌కు తరలించారు. గతంలో ఎల్‌విఎం3గా నిర్మాణం జరుపుకున్న మన మార్క్3 రాకెట్లను గగన్‌యాన్ కోసం హెచ్‌ఎల్‌విఎం3 జి1గా రూపొందిస్తున్నారు. హెచ్ అంటే హ్యూమన్ జి1లో గగన్‌యాన్1 చేర్చి ఈ రాకెట్‌ను చకచకా రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా జనవరిలోనే మనుషులు లేకుండా గగన్‌యాన్‌ను ప్రయోగించడానికి శ్రీహరికోటలో రాకెట్ నిర్మాణం పనులు వేగం పుంజుకున్నాయి. ఈ రాకెట్‌కు మొదటి దశ అనుబంధంగా ఉండే సాలిడ్ మోటార్ సెగ్మెంట్‌ను హెచ్‌ఎంపిసి ప్రొడక్షన్ ప్లాంట్ నుంచి ఎఫ్‌ఇఎబి అనుసంధాన భవనానికి తరలించినట్లు ఇస్రో శుక్రవారం ప్రకటించింది. శ్రీహరికోటలోని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జెండా ఊపి ఈ సెగ్మెంట్‌ను అనుసంధాన భవనానికి వెళ్లేందుకు అధికారికంగా ప్రారంభించారు.



## లోక్‌సభలో ప్రియాంక గాంధీ తొలి ప్రసంగంపై రాహుల్ ప్రశంస

న్యూఢిల్లీ, డిసెంబరు 13: వయనాడ్ ఎంపిగా గెలిచి లోక్‌సభలో తొలిసారి అడుగుపెట్టారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా. తాజాగా రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా సభలో ఆమె తొలి ప్రసంగం చేశారు. దీనిపై ఆమె సోదరుడు, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ స్పందించారు. తన తొలి ప్రసంగం కంటే ప్రియాంక స్పీచ్ బాగుందంటూ ప్రశంసలు కురిపించారు. చాలా విషయాలపై ఆమె అద్భుతంగా మాట్లాడారని అన్నారు. ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరించారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేకచర్చ జరుగుతోంది. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె అధికార బిజెపి, ఆరెస్సెస్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. ఒక వ్యక్తి కోసం 142 కోట్ల మంది ప్రయోజనాలను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నించిందని, కానీ లోక్‌సభ ఫలితాలతో ఆ నిర్ణయంపై వెనక్కి తగ్గారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ రూల్ బుక్ కాదని మండిపడ్డారు.

## ముగ్గురు శక్తిమంతమైన

# భారతీయ మహిళలు

### ఫోర్బ్స్ జాబితాలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 13: ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన వంద మంది మహిళల జాబితాలో ముగ్గురు భారతీయ మహిళలు చేరారు. కేంద్ర ఆర్థికమంత్రి బిజెపి సీనియర్ నాయకురాలు నిర్మలా సీతారామన్ ఈజాబితాలో 28వ స్థానంలో నిలిచారు. వాణిజ్యం, వినోదరంగం, రాజకీయాలు, విధాన రూపకల్పన, భూరి విరాళాలపరంగా వీరిని ఎంపికచేసింది. ఈ ముగ్గురు మహిళలు వారివారి రంగాల్లో అనితర సాధ్యమైన సేవలందించినట్లు ఫోర్బ్స్ ప్రకటించింది. ఇక ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పరంగా కీలకమైన పోర్టుఫోలియోలను చేపట్టారు. నాలుగు లక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న భారత్‌కు ఆర్థికమంత్రిగా ఆమె మళ్లీ సారథ్యం వహిస్తున్నారు. జపాన్, జర్మనీలను కూడా దాటేసేవిధంగా జిడిపిని తీర్చిదిద్దే కృషిలో ఆమె కీలకంగా పనిచేసారు. 2027నాటికి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భారత్ ఉంటుందని ఫోర్బ్స్ అంచనా వేసింది. మహిళా సాధికారతపరంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, రుణపరపతి, ఆర్థిక అక్షరాస్యతను మహిళల్లో పెంపొందించే దిశగా ఆమె కృషిచేసింది. రాజకీయాల్లోకి రాకముందు సీతారామన్ యుకె, బిబిసి ప్రపంచ సేవల విభాగంలోను, బ్రిటన్‌లోని వ్యవసాయ ఇంజనీర్ల సంఘంలో కూడా సేవలందించారు. జాతీయ మహిళా కమిషన్‌కు సభ్యురాలిగా కూడా పనిచేసారు. ఇక ఫోర్బ్స్ జాబితాలో 81వ స్థానంలో రోష్నినాడార్ మల్హోత్ర నిలిచారు. ఆమె ప్రస్తుతం హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఐటి సేవల సంస్థకు హెచ్‌సిఎల్ కార్పొరేషన్‌కు సిఇఒగా వ్యవహరిస్తున్నారు. 12బిలియన్ డాలర్ల సంస్థను ఆమె తండ్రి శివ్‌నాడార్ స్థాపించారు. కార్పొరేట్ లక్ష్యాలతోపాటు మల్హోత్రా శివనాడార్ ఫౌండేషన్‌కు ట్రస్టీగా కూడా ఉన్నారు. హ్యాబిటాట్స్ ట్రస్ట్ స్థాపించారు. జర్నలిజంలో కూడా ఆమెకు ప్రవేశం ఉంది. కెల్లాగ్‌స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ డిగ్రీ తీసుకున్నారు. ఇక కిరణ్ మజుందార్ షా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. బయోటెక్నాలజీ రంగంలో ఆమె తనదైన ముద్ర వేసుకున్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలుగాను, బయో ఫార్మాస్యూటికల్ కంపెనీని 1978లో స్థాపించారు. అంతర్జాతీయ మార్కెట్లకు విస్తరించారు. ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ ఉత్పత్తి సంస్థగా ఎదిగిన బయోకాన్ మలేసియాలో కూడా ఉత్పత్తి కేంద్రాలున్నాయి. భారత్‌లో అత్యంత విజయవంతమైన మహిళా పారిశ్రామికవేత్తగా ఎదిగారు. ఆమె భర్త జాన్‌షా గ్లాస్గో యూనివర్సిటీకి 7.5 మిలియన్ డాలర్లను విరాళం ఇచ్చారు. కరోనా వైరస్‌కు యాంటీ బాడీ థెరపీలపైనా కృషి జరుగుతోంది.

## దక్షిణ మధ్య రైల్వేకు రెండు ప్రతిభా పురస్కారాలు

### రైల్వే 69వ వారోత్సవాలు

గుంతకల్లు రైల్వే,డిసెంబరు 13,ప్రభాతవార్త: భారతీయ రైల్వే 69వ జాతీయస్థాయి వారోత్సవ వేడుకలను ఈ నెల 21న నిర్వహించనున్నట్లు రైల్వే బోర్డు సంయుక్త కార్యదర్శి ప్రకటించారు. రైల్వే శాఖలో 2023-24ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన విభాగాలను గుర్తించి,ఎంపికైన విభాగాలకు ఈ నెల 21న న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం,భారత్ మండపంలో జరిగే 69వ రైల్వే వారోత్సవ వేడుకలలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేస్తారన్నారు.

**జాతీయ స్థాయి పురస్కారాలకు ఎంపికైన రైల్వేజోన్ విభాగాలు :** ఆరోగ్య సంరక్షణ సమగ్ర పురస్కారాన్ని సదరన్,నార్త్ వె స్టన్ రైల్వే కైవసం చేసుకోగా సెక్యూరిటీ పురస్కారాన్ని సదరన్ రైల్వే,సివిల్ ఇంజనీరింగ్ షీల్డ్‌ను దక్షిణ మధ్య రైల్వే,పశ్చిమ,సదరన్ రైల్వే జోన్‌లు సంయుక్తంగా,రోలింగ్ స్టాక్ షీల్డ్‌ను సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే,విద్యుత్ ఇంజనీరింగ్ షీల్డ్‌ను సెంట్రల్,తూరు ్ప కోస్తా రైల్వే జోన్‌లు సంయుక్తంగా, సిగ్నల్,టెలికాం షీల్డ్‌ను నార్థన్,సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేలు సంయుక్తంగా, స్టోర్స్,ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్ షీల్డ్‌లను సెంట్రల్ రైల్వేలు,అకౌంట్స్,ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను వెస్ట్ సెంట్రల్ రైల్వే,కమర్షియల్ షీల్డ్‌ను ఈష్టన్ రైల్వే,సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాలు విభాగం షీల్డ్‌ను సెంట్రల్,దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ సెంట్రల్ రైల్వే జోన్‌లు సంయుక్తంగాను, పర్సనల్ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను పశ్చిమ మధ్య రైల్వే,ఉత్తమ ఉత్పత్తి పురస్కారాన్ని ఆర్‌సిఎఫ్, సిఎల్‌డబ్ల్యూలు సంయుక్తంగా,పర్యావరణ, పరిశుభ్రత పరిరక్షణ షీల్డ్‌ను సెంట్రల్ రైల్వే, ఉత్తమ వర్క్‌షాప్ షీల్డ్‌ను సదరన్ రైల్వేలోని గోల్డెన్ రాక్ వర్క్‌షాప్,ఉత్తమ రన్నింగ్ రూమ్ పురస్కారాన్ని నార్త్ సెంట్రల్ రైల్వేలోని అలహాబాద్ రన్నింగ్ రూమ్‌కు,విక్రయ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను ఈష్టన్ రైల్వే,భద్రతాకు సంబంధించి లెవెల్ క్రాసింగ్,ఆర్‌ఓబి,ఆర్‌యుబి షీల్డ్‌ను పశ్చిమ రైల్వే,భద్రతా షీల్డ్‌ను ఈశాన్య రైల్వే, గోవింద్ వల్లభ్ పంత్ పురస్కారాన్ని ఈశాన్య ,సెంట్రల్ రైల్వేలు సంయుక్తంగా రైల్ మదత్ పురస్కారాన్ని ఈశాన్య రైల్వే,ఎన్‌ఎఫ్‌ఆర్ పురస్కారాన్ని పశ్చిమ రైల్వే జోన్‌లు దక్కించుకున్నాయి. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పురస్కారాలను ఈ నెల 21న న్యూఢిల్లీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆయా రైల్వే జనరల్ మేనేజర్‌లకు, ఆయా విభాగాల సంబంధిత ప్రిన్సిపల్ ప్రధానాధికారులకు ప్రధానం చేస్తారు.

## టేస్ట్ అట్లాస్ వంటకాల్లో బట్టర్ చికెన్‌కు 12వ ర్యాంక్, హైదరాబాద్ బిర్యానీకి 31వ స్థానం

న్యూఢిల్లీ, డిసెంబరు 13: ప్రపంచ వ్యాప్తంగా టేస్ట్ అట్లాస్ అనే ఆహార రుచులు సర్వేచేసే సంస్థ ఎంపికచేసిన టాప్ 100 వంటకాల జాబితాలో భారత్ వంటకానికి 12వ స్థానం దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా నోరూరించే హైదరాబాద్ బిర్యానీ ఈ జాబితాలో 31వ ర్యాంకును మాత్రమే సాధించింది. ప్రపంచంలో అత్యధికశాతం ఎక్కువగా బట్టర్ చికెన్ ఇష్టపడతారు. టేస్ట్ అట్లాస్ అనే ట్రావెల్‌గైడ్;ఫుడ్ టేస్టింగ్ సంస్థ 2024-25కుగాను టాప్ 100 వంటకాలను విడుదలచేసింది. ప్రపంచంలోని వంద వంటకాల్లో కొన్ని భారతీయ రుచులు కూడా ఈసారి చేరాయి. ముర్గ్ మఖాని 29వ ర్యాంకులోను, హైదరాబాద్ బిర్యాని 31వ ర్యాంకులోను, చికెన్ 65, కీమా వంటివి 97వ స్థానం, వందవ స్థానంలో నిలిచాయి. భారత్ వంటకాన్ని 12వ స్థానంలో ఉంచినా టేస్ట్ అట్లాస్ విభిన్న భారతీయ రుచులను కూడా ప్రస్తావించింది. అమృతసర్ కుల్చా , బట్టర్ గార్లిక్ నాన్, ముర్గ్ మఖని, హైదరాబాద్ బిర్యానిలను ప్రత్యేకించి ప్రస్తావించింది. కొలంబియా డిష్ లెచోనాకు ఫస్ట్‌ర్యాంకు లభించింది. పందిమాంసంతోపాటు పచ్చబీన్స్, ఆకుపచ్చ ఆనియన్లు, మసాలాలు వేసి ఇటుకలు అమర్చిన పొయ్యిలో ఈ వంటకం చేస్తారు. కొన్ని గంటలపాటుచేసే ఈ వంటకానికి మొదటిస్థానం వచ్చింది. ఇటలీ పిజ్జా నాపోలేతానా,బ్రెజిల్ ఫిచాన్హా, అల్జీరియా రెచ్తా, థాయ్‌లాండ్ ఫానెంగ్ కూర, అర్జంటీనా అసాదో, టర్కీ కోకర్టమేకెబాబ్, ఇండోనేసియా రావాన్, టర్కీ కాగ్‌కెబాబ్, ఇథియోపియాకు చెందిన టిబ్స్ వంటివి టాప్ పది కూరల జాబితాల్లో చేరాయి.





## సచివాలయ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

### పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం సెక్రటేరియట్ చర్చిలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ అనిల్, క్రిస్టియన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, క్రిస్టియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రదర్ అనిల్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆశీర్వచనం ఇచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ లోక కల్యాణం కోసం అందరూ సుఖంగా ఉండాలనీ, ఏసు ప్రభువు కీర్తనలు ప్రవచనాలు, ఆలోచనలతో ముందుకు పోవాలని ఆకాంక్షించారు. త్యాగానికి మారుపేరుగా సమాజంలో క్షమాగుణం ఉండాలి అందరికీ మారుపేరుగా ఏసు ప్రభువు నిలిచారని పేర్కొన్నారు. ప్రార్థనా మందిరాల దేవాలయాలు వాళ్ల భావాలకు స్వేచ్ఛగా అందరినీ సమానంగా చూసుకునే సెక్యులర్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమనీ, పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రైతులు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సస్యశ్యామలంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ఆకాంక్షించారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో 26న ఆంగ్లో ఇండియన్ క్రిస్మస్ వేడుకలు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఆంగ్లో ఇండియన్ సంక్షేమ అసోసియేషన్ సంయుక్తంగా డిసెంబరు 26న క్రిస్మస్ వేడుకలు నిర్వహించబోతున్నట్లు అసోసియేషన్ నాయకులు ఐక్రిస్టీన్ లాజరెస్, కార్మెల్ తెలిపారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఆ ప్రతినిధులు మాట్లాడుతూ వేడుకలు జరుపుకోవడానికి సహకరిస్తున్నం దుకు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క ఐఎసిసిసి మైనార్టీ సెల్‌వైస్ చైర్మన్ అనిల్ థామస్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రామిక మహిళ అంటే అంత చులకనా?

### తెలంగాణతల్లి రూపాన్ని మార్చింది మీరే

### రాష్ట్ర మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఢిల్లీలో లిక్కర్ దందాచేసి తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టిన కల్వకుంట్ల కవిత తెలంగాణ తల్లి రూపం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటని రాష్ట్ర మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. తెలంగాణ కోసం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతే వచ్చిన తెలంగాణలో రాజభోగాలు అనుభవించినది కెసిఆర్ కుటుంబం కదా అని ఆమె ప్రశించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. జాగృతి పేరుతో మీటింగ్‌పెట్టి ప్రభుత్వంపై కవిత చేస్తున్న విమర్శలు చూస్తే గురువింద సామెత గుర్తొస్తుందని విమర్శించారు. నీలాగా బతుకమ్మను రాజకీయ బతుకుదెరువు కోసం వాడుకోవటం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న అమరుల కుటుంబాలను ఏనాడైనా పరామర్శించారా? అని శోభరాణి ప్రశ్నించారు. సగటు తెలంగాణ శ్రామిక మహిళ రూపంలో ఉన్న తెలంగాణ తల్లిని అవమానిస్తున్నారా? అని ధ్వజమెత్తారు. శ్రామికరూపం అంటే ఎందుకంత చులకనా అని ఆమె ప్రశ్నించారు. మొదట తెలంగాణ తల్లి రూపాన్ని మార్చింది బిఆర్ఎస్ నాయకులే అని ఆమె అన్నారు. తెలంగాణ గడీల ముందు బహుజనులను బతుకమ్మను ఆడించిన చరిత్ర మీది అని కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు

### విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన.. పోలీసులకు ఫిర్యాదు

**ధారూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త:** విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు విషయం పాఠకులకు విదితమే. ఈ విషయమై విద్యార్థినుల తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. తల్లి దండ్రులు ఫిర్యాదులో తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థినులను తయారుచేస్తుండగా తాము స్కూలుకు వెళ్లమని భీష్మించుకు కూర్చున్నారు.



కిష్టయ్య (ఫైల్)

ఎందుకు పాఠశాలకు వెళ్లరని తల్లిదండ్రులు ఆరా తీశారు. పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న గొల్ల కిష్టయ్య మద్యం సేవించి, స్కూల్‌కు వచ్చి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తి స్తున్నాడని, విద్యార్థినులపై ఎక్కడపడితే అక్కడ చెయ్యి వేయడం, పలురకాలుగా ఇబ్బందులు పెట్టేవాడని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లగా, అక్కడి నుంచి కిష్టయ్య వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. ఉపాధ్యాయుడు ఇంకా ఎవరైనా విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించాడా..అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుడు గురించి పోలీసులు గాలిస్తున్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 441

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 13, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 441 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖకు సంబంధించి 110 దరఖాస్తులు, మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించి 76, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 71, విద్యుత్ శాఖకు సంబంధించి 57, హోంశాఖకు సంబంధించి 23, ఇతర శాఖలకు సంబంధించి 104 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# గాలి నాణ్యత క్షీణిస్తే ఆరోగ్య సమస్యలు

### కాలుష్య నియంత్రణకు అన్ని శాఖలు సహకరించాలి

### మంత్రి కొండా సురేఖ పిలుపు

**హైదరాబాద్ డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టే కార్యక్రమాలకు సంబంధిత అన్ని శాఖలు సహకరించాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలోని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌పై సుదీర్ఘ సమీక్ష సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, టిజి పిసిబి మెంబర్ సెక్రటరి రవి, సిఈఈ రఘు, జెసిఈఎస్ సత్యనారాయణతో పాటు పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వ్యక్తికి ఆరోగ్యంగా జీవించే హక్కు ఉన్నదనీ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అనేక కార్యక్రమాలను చేపడుతున్నదని చెప్పారు. దేశవ్యాప్తంగా 131 అత్యంత కాలుష్య నగరాలను గుర్తించగా, తెలంగాణ నుంచి హైదరాబాద్, నల్గొండ, సంగారెడ్డిలను గుర్తించారని అధికారులు మంత్రికి వివరించారు. పీఎమ్ 10 ప్రమాణాలను వరుసగా 5 సంవత్సరాల పాటు మించి పోయినందున తెలంగాణ నుంచి ఈ నగరాలను నాన్ అట్టెయిన్‌మెంట్ నగరాల జాబితాలో చేర్చినట్లు అధికారులు స్పష్టం చేశారు.

పిఎం 10 లెవల్స్‌ను 30 నుంచి 40 శాతానికి తగ్గించే లేదా జాతీయ ప్రమాణాల ప్రకారం 60 మైక్రోగ్రామ్ క్యూబిక్ మీటర్ సాధించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు మంత్రికి వివరించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తచెదారాన్ని ఇష్టం వచ్చినట్లు కాలుస్తుండటం వల్ల గాలి నాణ్యత దెబ్బతిని ఊపిరితిత్తులకు తీవ్రమైన హాని జరుగుతున్నదని మంత్రి సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. ఒపెన్ బర్నింగ్‌ను చూడటానికి చిన్న విషయంగా కనిపించినా ఇది కలుగజేసే కీడు తీవ్రమైందని పేర్కొన్నారు.

జీహెచ్ఎంసి పరిధిలో ఈ సమస్యను చాలా తీవ్రంగా పరిగణించాలనీ, చలికాలంలో జరిగే బర్నింగ్ సమస్య వల్ల కాలుష్య సమస్య మరింత తీవ్రమవుతుందన్నారు. ముఖ్యంగా గాలిలో నాణ్యత క్షీణిస్తున్న కారణంగా ఓపెన్ బర్నింగ్‌ను పూర్తి స్థాయిలో నివారించే దిశగా కార్యాచరణను అమలు చేయాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో బిసిలకు 50 శాతం ఇవ్వాలి

### దీనిపై అసెంబ్లీలో చట్టం చేయాలి

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు బిసి సంక్షేమ సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నియమిస్తున్న నామినేటెడ్ పదవులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, పాలన విభాగాలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50 శాతం వాటా కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఇందుకోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రత్యేకంగా చట్టం తీసుకురావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం హైదరాబాదులోని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కి విజ్ఞప్తి చేశారు. ఆయన క్యాంప్ కార్యాలయంలో బీసీ ప్రతినిధుల బృందం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు నాయకులు తాటికొండ విక్రమ్, ఐలి వెంకన్న, ఎలికట్టే విజయ్ కుమార్, ఇంద్రరజక, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. మంత్రివర్గంలో, నామినేటెడ్ పోస్టులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, ఇతర పరిపాలన విభాగాలలో అధికారిక పోస్టుల్లో బీసీలకు జనాభా ప్రకారం వాట కల్పించడం లేదని, ఒకటి, రెండు సామాజిక వర్గాలకు పెద్ద పీట వేస్తూ మెజార్టీగా ఉన్న బీసీలను విస్మరిస్తున్నారని జాజుల టీపీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం తప్పని సరిగా ఉండేలా.. ప్రస్తుతం జరిగే అసెంబ్లీలో చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సమగ్ర కులగణనలో నేటి వరకు పాల్గొనలేకపోయిన వారికి మళ్లీ అవకాశం కల్పించడానికి ప్రత్యేకంగా వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు.. హైదరాబాదు లాంటి మహానగరంలో ఇప్పటికీ సంపూర్ణంగా సమగ్ర కులగణన సర్వే జరగలేదని .. ఇలాంటి సమయంలో వందకు 100 శాతం సమగ్ర కులగణన జరగాలంటే తక్షణమే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సంపూర్ణంగా సమగ్ర కుటుంబ సర్వే విజయవంతం చేసేలా ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# ధాన్యం దారిమళ్లితే ఉపేక్షించం.. కఠినంగా వ్యవహరిస్తాం

### రైసుమిల్లుల్లో నిల్వలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ స్పెషల్‌డ్రైవ్

### 4 రోజుల్లో 11 మందిపై క్రిమినల్ కేసులు నమోదు

### పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చవాన్

**హైదరాబాద్ డిసెంబరు 13, ప్రభాతవార్త:** సిఎంఆర్ కోసం ఇచ్చిన ధాన్యంను దారిమళ్ళిస్తే ఎంత మాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర పౌర సరఫ రాల శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ డి.ఎస్.చౌహాన్ హెచ్చరించారు. అటువంటి సంఘటనలు ఉత్పన్నమయితే చర్యలు కఠినాతి కఠినంగా ఉంటాయని అన్నారు. .శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్ల వద్దకు చేరిన ధాన్యం నిలువలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.నాలుగు రోజుల వ్యవధిలోనే 11 మంది పై క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయని ఆయన తెలిపారు.అంతే గాకుండా పలువురిని అరెస్ట్ చేసినట్లు చౌహాన్ పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తూన్నామన్నారు. ముందు ముందు గానే డిఫాల్టర్ లుగా ముద్ర పడిన వారిని దూరం పెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పైగా ధాన్యం దారి మళ్లింపుకు అవకాశం ఉండదని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తో పాటు ఆయా జిల్లాల అసోసియేషన్లు ప్రభుత్వానికి మాట ఇచ్చామన్నారు.ధాన్యం మిల్లింగ్ తో పాటు సి.యం.ఆర్ బియ్యం డెలివరీ లతో ఇటు కార్పొరేషన్ అటు మిల్లర్లు పరస్పరం లబ్ధి పొందవచ్చన్నారు.అయితే అందుకు భిన్నంగా కొందరు రైస్ మిల్లర్లు మాత్రం ఈ తరహా అవకతవకలకు పాల్పడుతూ దారి మళ్లిస్తున్నారన్నారు.అటువంటి వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.

# ఎక్సైజ్ శాఖ అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేయాలి

### సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ఎక్సైజ్ శాఖ అభివృద్ధికి అధికారులు సమిష్టిగా పని చేసి మంచి ఫలితాలు సాధించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆబ్కారీ భవన్‌లోని సమావేశ మందిరంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ఏఎం రిజ్వి, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చెవ్వూరు హరికిరణ్, ఓఎస్‌డి రాజేందర్ ఉన్నారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలన్నింటిలో ఎక్సైజ్ శాఖ కీలకమనీ, ముఖ్యంగా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే దిశగా ఎంతో ముఖ్యమైందని పేర్కొన్నారు . ఉద్యోగులు ఎంత నిబద్ధతతో పనిచేస్తే అంత వేగంగా ఎక్సైజ్ శాఖ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

ఉద్యోగుల ప్రమోషన్లు బదిలీలు ఇతర అంశాలపై ఎక్సైజ్ అడిషనల్ కమిషనర్ అజయ్ రావు, ఐఎంఎల్ సెల్స్ వ్యవహారాలపై జాయింట్ కమిషనర్ హెడ్‌క్వార్టర్స్ కెవిబి శాస్త్రి,తో మద్యం తయారీ కంపెనీల వ్యవహారంపై జాయింట్ కమిషనర్ డిస్టిలరీస్ మద్యం అమ్మకాలు మద్యం నిల్వలపై బేవరీస్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ అబ్రహం, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పురోగతిపై జాయింట్ కమిషనర్ ప్రణవిలతో విడివిడిగా సమావేశమయ్యారు.

# ప్రైవేటు స్కూళ్లు రెండో శనివారం సెలవు ఇవ్వాలి

### పాఠశాల విద్య డైరెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ, టిపిటిఎల్ఎఫ్, డివైఎఫ్ఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ రెండవ శనివారం తప్పక సెలవు ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీటీ ఎల్ఎఫ్), స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ), డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( డీవైఎఫ్ఐ) సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సంఘాల నేతలు శుక్రవారం పాఠశాల విద్య డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ విజయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్‌లు మాట్లాడుతూ తెలంగాణలో చాలా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రతి నెల రెండవ శనివారం సెలవు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని.. అయినప్పటికీ ప్రైవేట్ స్కూల్స్ సెలవు ఇవ్వడం లేదని మండిపడ్డారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, స్టేట్ సిలబస్ పేరుతో నడుస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ రెండవ శనివారం సెలవు ఇవ్వకుండా.. అటు విద్యార్థులను, ఇటు టీచర్లను వేధిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఆ ఒక్కరోజే ఏదో సమయం సరిపోనట్లు యాజమాన్యాలు నటిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూల్స్ ప్రభుత్వ ఉత్తర్వులు పాటించవా? తెలంగాణ విద్యాశాఖ ఆదేశాలను అమలు చేయవా? అవి తెలంగాణ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ కింద పని చేయడం లేదా? వారికీ సెపరేట్ బోర్డు ఉందా?అంటూ నాయకులు మండిపడ్డారు. వారికి ప్రత్యేక రూల్స్ ఏమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వ పరిధిలో ఉండి.. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, లేకపోతే తెలంగాణలోనీ విద్యార్థులను చేర్చుకోవద్దని వారు ప్రైవేట్ స్కూల్స్‌నీ డిమాండ్ చేశారు. ప్రైవేట్ స్కూల్స్ లో పని చేసే టీచర్స్ ప్రతీ రోజు 8 గంటల నుండి 9, 10 గంటలు విరామం లేకుండా పనిచేస్తున్నారని.. అంతే కాక పరీక్ష పేపర్స్, ఇతర వర్క్ కోసం ఇంటి వద్ద కొంత పని చేస్తూనే ఉంటున్నారని.. ఎంతో పని వత్తిడితో ప్రతీ టీచర్ పనిచేస్తుండగా వారికి దొరికిన ఒక్క రెండు సెలవులు కూడా ఇవ్వకుండా పిండి పిప్పి చేయడం అన్యాయమన్నారు. కాబట్టి ప్రైవేట్ పాఠశాలలు రెండవ శనివారం తప్పకుండా సెలవులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. డైరెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఆర్డర్స్ ఇస్తామని నాయకులకు తెలిపారు.

# భార్యపై అనుమానమే ముగ్గురి ఉసురు తీసింది!

### ఆమెను, చిన్నకుమారుడిని హతమార్చి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన భర్త!

### నాలుగేళ్ల కుమారుడు సురక్షితం



**హైదరాబాద్ (బేగంబజార్), డిసెంబరు 13, ప్రభాతవార్త:** భార్యపై అనుమానంతో భర్త ఏకంగా కట్టుకున్న భార్యతోపాటు కుమారుడ్ని హత్య చేసి భర్త కూడా ఆత్మహత్యకు పాల్పడిన దారుణ సంఘటన శుక్రవారం తెల్లవారుజామున బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎండి.సిరాజ్ (38), కొన్నేళ్లుగా క్రితమే ఉపాధి నిమిత్తం నగరానికి వలసవచ్చాడు. బేగం బజార్ తోఫ్‌ఖానాలో అద్దె ఇంట్లో ఉంటూ గాజుల దుకాణంలో పని చేస్తున్నాడు.

రెండు రోజుల క్రితమే ఇంటి ఖాళీ చేసి సమీపంలోనే గదిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి నుంచి భార్యపై అనుమానంతో భర్త, భార్యలు గొడవ పడుతున్నారు. కోపోద్రిక్తుడైన సిరాజ్ కత్తితో భార్య హెలియా (35), గొంతు కోసి హత్య చేశాడు. అక్కడే ఉన్న చిన్న కుమారుడు హైజాన్(3)ను గొంతు నులిమి హత్య చేశాడు. తండ్రి, తమ్ముడిని చంపుతున్న సమ యంలో భయంతో అరుస్తూ నాలుగేళ్ల వయస్సు ఉన్న పెద్ద కుమారుడు ఆమెజాన్ వదిలి వేశాడు. నిద్రనుంచి లేచి చూసేసరికి బయటకు వెళ్లిపోయాడు.

స్థానికులు చూసేసరికి సిరాజ్ ఉరివేసుకున్న సమయంలో భయంతో అరుపులు వేస్తూ, నాలుగేళ్ల వయస్సు ఉన్న పెద్ద కుమారుడు బయటకు వెళ్లిపోయారు. స్థానికులు వచ్చి చూసేసరికి సిరాజ్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతని భార్య కుమారుడు చనిపోయి విగత జీవులుగా పడి ఉన్నారు. స్థానికులు 100 డయల్ ఫోన్‌చేసి సమాచారం అందిం చారు. బేగంబజార్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్‌టీం ఘటనాస్థలానికి చేరు కున్నారు. మృతదేహాలను పోలీసులు ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వ హించారు. అనంతం మృతదేహాలను ఉత్తర ప్రదేశ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సూసైడ్ నోటిసును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనా స్థలానికి అబిడ్స్ ఎసిపి చంద్రశేఖర్ కూడా పరిశీలించారు. ఈ కేసును బేగంబజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కాంట్రాక్ట్ ఎఎన్‌ఎంలకు ఉద్యోగ భరోసా

### అదనంగా మరో 323 పోస్టులు పెంపు

### వెయిటేజీ కింద 30 మార్కులు కొనసాగింపు

### మంత్రి దామోదర రాజనర్సింహ హామీ



**హైదరాబాద్ డిసెంబరు 13, ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ఉద్యోగాలకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ భరోసా ఇచ్చారు. రెగ్యులర్ ఎంప్లాయిస్ వచ్చినప్పటికీ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ఉద్యోగం నుంచి తొలగించబోమని స్పష్టం చేశారు. ఈమేరకు శుక్రవారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తనను కలిసిన ఏఎన్ఎంలతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు కోరగా, ఆ అంశం కోర్టు పరిధిలో ఉందని వివరించారు. ఏఎన్ఎం రెగ్యులర్ పోస్టుల భర్తీకి ఈనెల 29న జరుగుతున్న పరీక్ష యథావిధిగా నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు 30 మార్కులు వెయిటేజీ ఇస్తున్నామనీ, ఎగ్జామ్‌కు ప్రిపేర్ కావాలని సూచించారు. పోస్టుల సంఖ్యను పెంచాలని ఏఎన్ఎంలు కోరగా, సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చిన 1931 పోస్టులకు అదనంగా మరో 323 పోస్టులను కూడా ఇదే నోటిఫికేషన్‌లో భర్తీ చేస్తామన్నారు. రెగ్యులర్ ఉద్యోగం రాని వారిని చివరి వరకూ కాంట్రాక్ట్ ఉద్యోగంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఏఎన్ఎంలు కోరగా సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు.

## సుగంధ ద్రవ్యాల సాగులో వెనుకబడిన రాష్ట్రం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** సుగంధ ద్రవ్యాల సాగులో తెలంగాణ వెనుకబడిపోయింది. చింతపండు, అల్లం, వెల్లుల్లి, ధనియాలు, జీలకర్ర తదితర 11 రకాల మసాలా దినుసులకు తెలంగాణలో కొరత ఏర్పడింది. రాష్ట్రంలో లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, జాపత్రి, జీలకర్ర వంటి విలువైన సుగంధ ద్రవ్యా లను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుటున్నారు. అయితే చింతపండు, అల్లం, వెల్లుల్లి కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, వరంగల్ రూరల్, మహబూబాబాద్ జిల్లాల్లో పసుపు ఎక్కువగా సాగవుతోంది. మొత్తంగా రాష్ట్రంలో 56 వేల ఎకరాల్లో 1.74 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తి అవుతున్నట్లు ఉద్యానవన శాఖ లెక్కలను వెల్లడిస్తున్నాయి. ఇక రాష్ట్రం లో రోజు వారీగా పసుపు వినియోగం 56.25 టన్నులు కాగా, ఏటా రాష్ట్ర అవసరాలకు 23 వేల టన్నులు సరిపోతుందని అంచనా. మిగిలిన పసుపు ఎగుమతి అవుతోంది. అలాగే రాష్ట్రంలో సుమారు 2.78 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారు. తద్వారా ఏటా 5.73 టన్నుల ఎండు మిరప ఉత్పత్తి అవుతోంది. మిరప ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ తర్వాత తెలంగాణ రెండో స్థానంలో ఉంది. రాష్ట్రంలో రోజు వారీగా కారం వినియోగం 93 టన్నులు కాగా, ఏటా రాష్ట్ర అవసరాలకు వాడేది 39 వేల టన్నులు పోను మిగిలిన 5.34 లక్షల టన్నులు ఎగుమతి చేస్తున్నారు. మరోపక్క ఏటా 61,564 టన్నుల చింతపండు, 47,930 టన్నుల అల్లం, 39,417 టన్నుల వెల్లుల్లి, 10 వేల టన్నుల ధనియాలను దిగుమతి చేసుకుంటున్నారు.

# 40 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలుచేయాలి

### పాత పెన్షన్ స్కీమ్‌ను కొనసాగించాలి

### తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్

### రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులకి 40 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీని అమలు చేయాలని.. అలాగే పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసి యేషన్(టీఈఏ) డిమాండ్ చేసింది. అసోసియేషన్ అత్యవసర రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం రాష్ట్ర అధ్యక్షురాలు జి నిర్మల అధ్యక్షతన హైదరాబాద్‌లో జరిగింది. అత్యవసర కార్యవర్గ సమావేశంలో అసోసియేషన్ చైర్మన్ చిలగాని సంపత్ కుమార స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏజే సుగంధిని, వాస సత్యనారాయణ, కొంకటి మల్లేష్, వెంకటయ్య లోకాయుక్త, గౌతమ్ తత్వనంద చారి, శ్రీనివాస్, మురళీ తదితరులు పాల్గొన్నారు. పాత పెన్షన్ పథకం అమలు చేయాలని సమావేశం తీర్మానం చేసినట్టు తెలిపారు. జీ ఓ 317 బాధితులకు ముచువల్ మరియు స్పౌస్ కేసెస్‌కి అనుమతి ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానికత నష్ట పోకుండా చూడాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డిఎలు విడుదల చేయాలని.. ఎంప్లాయిస్‌కు అన్ని హాస్పిటల్స్‌లో నగదు రహితంగా పనిచేసే విధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. జలమండలి చీఫ్ జనరల్ మేనేజర్ రవీందర్‌రెడ్డిని అసోసియేషన్ రాష్ట్ర క్రీడాకార్యదర్శిగా నియమించినట్టు తెలిపారు.



శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న రంగసాయి, జంపాల రాజేష్, రఘురామ్ తదితరులు

## అధికారుల అలసత్వం.. రాష్ట్ర శకటం ప్రదర్శనకు దూరం

### విశ్రాంత ఐఅండ్‌పిఆర్ డిప్యూటీ డైరెక్టర్ రంగసాయి బట్

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** అధికారుల అలసత్వంతో గణతంత్ర వేడుకల సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో రాష్ట్ర శకటం ప్రదర్శ నకు అవకాశం లేకుండా పోయిందని విశ్రాంత ఐఅండ్‌పిఆర్ డిప్యూటీ డైరెక్టర్ రంగసాయి బట్ అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగ సాయి బట్ రాష్ట్ర అధికారుల తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర తరపున ఒక్క శకటం కూడా పాల్గొనకపోవడం తమను తీవ్రంగా కలిసివేస్తుందని అన్నారు. 2025 గణతంత్ర వేడుకల కోసం ఆరు నమూనాలను తయారు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసినట్లు చెప్పారు. తాను రూపొందించిన రామప్ప దేవాలయ నమూనా మొదట అనుమతి లభించిందని ప్రస్తుత సమాచార పౌర సంబందాల శాఖ డైరెక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఆ ఫైల్ సీఎం వద్దకు చేరలేదని అనంతరం దాన్ని కూడా నిరాకరించినట్లు తెలిసి ఆశ్చర్యపోయినట్లు చెప్పారు. సమాచార శాఖ అధికారులు ఏ స్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నదానికి ఇది నిదర్శనం అని అన్నారు.కావున నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఈసారి అవకాశం వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ జంపాల రాజేష్, జర్నలిస్ట్ రఘురామ్ పాల్గొన్నారు.

# నేటి నుంచి 31 వరకు సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్

## గ్రూప్-ఎ టీములు, గ్రూప్-బి టీముల మధ్య పోటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** శనివారం నుండి 31 వరకు ఆల్ ఇండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 78 వ సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. 57 సంవత్సరాల తర్వాత సంతోష్ ట్రోఫీ ఫుట్ బాల్ మ్యాచ్‌లు హైదరాబాద్ లో జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఫుట్ బాల్ మ్యాచ్‌ల నిర్వహణకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అన్ని ఏర్పాట్లు చేసింది. శనివారంనుండి 24 వరకు అజీజ్ నగర్ లోని శ్రీనిధి ఫుట్ బాల్ క్లబ్‌లో గ్రూప్ 'ఎ', గ్రూప్ 'బి' టీముల మ్యాచ్‌లు జరగనున్నాయి. తేదీ 26, 27 తేదీల్లో శ్రీనిధి ఫుట్ బాల్ క్లబ్‌లో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయి. గచ్చిబౌలి జిఎంసి బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో తేదీ 29న సెమీ ఫైనల్స్, 31 న ఫైనల్ మ్యాచ్ జరుగుతాయి. గ్రూప్ -ఎ టీములు 1) సర్వీసెస్, 2) వెస్ట్ బెంగాల్, 3) మణిపూర్, 4) తెలంగాణ, 5) జమ్ము కాశ్మీర్, 6) రాజస్థాన్. గ్రూప్-బి టీములు. 1) గోవా, 2) ఢిల్లీ, 3) కేరళ, 4) తమిళనాడు, 5) ఒడిస్సా, 6) మేఘాలయ పోటీ పడుతాయి. జాతీయ ఫుట్ బాల్ మ్యాచ్‌లను విజయవంతం చేయాలని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.



## యాదాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మజాగరణ కార్యక్రమాలు మొదలుపెట్టాలి

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని అభివృద్ధి పరిచి గ్రామగ్రామాన దేవస్థానం తరుపున ధర్మజాగరణ కార్యక్రమాలు మొదలు పెట్టాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న గవర్నర్‌కు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకస్వాములు గవర్నర్‌కు పూర్ణకుంభం అందజేసి, తలకు వరివట్టం కట్టి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ సాదర స్వాగతం పలికారు. ముందుకు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని గవర్నర్‌కు వివరించారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని ముఖ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు శాలువాతో సన్మానించి శ్రీస్వామి వారి ప్రసాదం, మెమోంటోను బహూకరించారు. అనంతరం గవర్నర్ దత్తత్రేయ పాత్రికేయులతో మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. దేవస్థానం ఖ్యాతి దేశానికి గుర్తింపు తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయాలను పవిత్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఆర్థిక ప్రగతి పెరుగడం సంతోషకరం అన్నారు. ప్రజల్లో ధార్మిక భావాజాలాలు, నైతిక విలువలు, నీతినిజాయతీ ఇలాంటివి పెరిగితే దేశం మొత్తం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. డ్రగ్గ్ మాఫియా నుంచి యువతను కాపాడాలని, ఇటీవల మహిళలపై జరిగే అత్యాచారాలు దిగ్ర్భాంతిని కలిగిస్తున్నాయని, ఒకపక్క చట్టం, ఒకపక్క ప్రభుత్వం ఉన్నాయి కానీ, ప్రజల్లో ధార్మిక సాంప్రదాయాలపై వివరించి నైతిక సంపద పెంచాలని అన్నారు. అది లేకుంట సమాజ పతనానికి దారి తీస్తుందని ఉద్ఘాటించారు. యాదగిరిగుట్ట దేవస్థానం తరుపున ధర్మజాగరణ కార్యక్రమాన్ని గ్రామగ్రామ మొదలు పెట్టడానికి కార్యచరణ ప్రారంభిస్తామని అన్నారు.

# కెటిఆర్‌ను అరెస్టు చేస్తే అల్లకల్లోలమే

### మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

### కెటిఆర్‌ను విచారించేందుకు గవర్నర్ ఎసిబికి అనుమతించారనే ప్రచారం!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** కెటిఆర్‌ను అరెస్ట్ చేస్తే అల్లకల్లోలమేనని, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌కు 60లక్షల మంది కార్యకర్తల సైనం ఉందని అందర్నీ జైల్లో వేస్తారా అంటూ ప్రశ్నించారు. మేం ఎలాంటి త్యాగాలకైనా సిద్దమేనని ప్రకటించారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను అరెస్ట్ చేస్తామంటూ రేవంత్ ప్రభుత్వం గత రెండు నెలలుగా పుకార్లను వ్యాప్తి చేస్తోందన్నారు. ఫార్ములా కార్ల రేసింగ్‌కు సంబంధించి కెటిఆర్‌ను విచారించేందుకు గవర్నర్ ఏసీబీకి అనుమతించారనే వార్తలు వస్తున్నాయని, కెటిఆర్ ఏం తప్పు చేశారని అరెస్ట్ చేస్తారన్నారు. ప్రపంచంలో ప్రముఖ నగరాలకు పరిమితమైన ఫార్ములా కార్ల రేసింగ్‌ను హైదరాబాద్‌కు తేవడమే కెటిఆర్ చేసిన తప్పా అని ప్రశ్నించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడమే కెటిఆర్ చేసిన తప్పా అంటూ ధ్వజమెత్తారు. ఫార్ములా కార్ల రేసింగ్ ఈవెంట్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని, హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందని అనేక సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయన్నారు. పారిశ్రామిక, ఉపాధి రంగానికి ఊతమిచ్చే ఫార్ములా కార్ల రేసింగ్‌ను కొనసాగించకుండా రద్దు చేయడమే రేవంత్ ప్రభుత్వం చేసిన తప్పు. ఫార్ములా ఈ సంస్థను ప్రోత్సహించేలా కెటిఆర్ తీసుకున్న నిర్ణయం తప్పు కాదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను రద్దు చేయడానికి రాష్ట్రంలో ఏమైనా రాచరిక పాలన నడుస్తోందా? బిఆర్ఎస్ పాలించిన పదేళ్ల కాలంలో పాత పథకాలను రద్దు చేయకుండా కొనసాగించిందన్నారు. రాష్ట్రంలో పాలన గాలికి పోయిందని, ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని జైలు పంపాలని రేవంత్ కంకణం కట్టుకున్నారని, తాను జైలుకు వెళ్లినందున కెటిఆర్ కూడా జైల్లో ఉండాలని రేవంత్ కుట్రలకు తెర లేపారన్నారు.

## కనీసవేతన సలహా మండలిలో కొత్తగా సభ్యుల నియామకం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ కనీస వేతనాల సలహా మండలిలో కొత్తగా సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. ఉద్యోగులు/కార్మికుల తరఫున ఎర్రం పిచ్చిరెడ్డి, ఎస్.నర్సింహారెడ్డి (ఐఎన్‌టీయూసీ), మహ్మద్ యూసఫ్ (ఏఐటీయూసీ), ఎన్.రాజు ముదిరాజ్ (తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం), కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి (హైదరాబాద్ హోటల్ వర్కర్ల సంఘం), యాజమాన్య వర్గాల నుంచి మీలా జయదేవ్ (ఎఫ్‌టీసీసీఏ), కశ్యపరెడ్డి, దాట్ల మహిమా (ఫిక్కి), నర్రా రవికుమార్ (డిక్కి), బి.చంద్రప్రకాష్ (బీడీ కంపెనీల యాజమాన్యం)తో పాటు, స్వతంత్ర సభ్యులుగా ప్రొఫెసర్ సి.రవి (సెస్), ప్రొఫెసర్ వాసంతి (నల్సార్ యూనివర్సిటీ)లను ప్రభుత్వం ఎంపికచేసింది. ఈ మండలి రెండేళ్లపాటు ఉంటుంది.

# కాజీపేటలో ఇంటెగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి

## రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును పేర్కొన్న విష యాన్ని కేంద్రమంత్రికి సీఎం గుర్తు చేశారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ తాను లేఖ రాశానని సీఎం వివరించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అనేది కాజీపేట వాసుల కల మాత్రమే కాదని.. యావత్ తెలంగాణ స్వప్నమని సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. వికారాబాద్‌కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలు మార్గం నిర్మించాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూలన వెనుకబడి ఉన్న పరిగి, కొడంగల్, చిట్లపల్లె, టేకల్ కోడ్, రావులపల్లి, మాటూరు, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణపేట్, మక్తల్ అభివృద్ధి చెందడంతో పాటు తాండూర్ సమీపంలోని సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమలు అభివృద్ధికి అవకాశం ఉంటుందని వివరించారు. ఈ మార్గంతో వికారాబాద్ జంక్షన్ నుంచి కృష్ణా స్టేషన్ల మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని తెలిపారు. కల్వకుర్తిమాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రిని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు, కందుకూరు, దేవరకొండ, చలకుర్తి, తిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాల డోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల మార్గాలను అనుసంధానిస్తుందని సీఎం వివరించారు. ఈ మార్గం నిర్మిస్తే సిమెంట్ పరిశ్రమలతో పాటు అటవీ ఉత్పత్తుల విక్రయానికి ప్రయోజనం కలుగుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ మార్గంతో సికింద్రాబాద్, గుంటూరు, డోన్ సెక్షన్ల మధ్య అనుసంధానత కలిగి శ్రీశైలం వెళ్లే భక్తుల సులభతర ప్రయాణానికి అవకాశం కల్పిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. డోర్నకల్‌మిర్యాలగూడ (పాపటపల్లి జాన్ పహాడ్), డోర్నకల్ గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు రైలు మార్గాలు ఖమ్మం జిల్లాలోని సారవంతమైన భూములు, చెరకు పరిశ్రమలు, గ్రానైట్ పరిశ్రమలు, సైబరియన్ వలస పక్షుల కేంద్రం, భారతదేశంలోని అతి పెద్ద బౌద్ధ స్తూపం, పాలేరు రిక్రియేషన్ ప్రాంతాల మీదుగా ఉన్నాయని సీఎం తెలిపారు. పాలేరు శాసనసభ నియోజకవర్గంలోని ఈ ప్రాంతంలో భూముల ధరలు భారీగా ఉన్నాయని, అత్యధికులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన రైతులేనని సీఎం వివరించారు. ఇక్కడ విలువైన భూముల సేకరణ రైల్వే శాఖకు భారంగా మారుతుందని.. ఆ ప్రతిపాదిత మార్గాలను మార్చి డోర్నకల్ నుంచి వెన్నారం, మన్నెగూడెం, అబ్బాయిపాలెం, మరిపెడ మీదుగా మోతె వరకు రైల్వే లైన్లను మార్చాలని సీఎం కోరారు. ఈ ప్రాంతాలు పూర్తిగా వెనుకబడి ఉన్నాయని.. రైలు మార్గాలు కూడా లేవని తెలిపారు. పైగా గతంలోని మార్గాలతో పోలిస్తే 19 కి.మీ. దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. ఈ రెండు మార్గాల అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, సురేశ్ షెట్కార్, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు.

# జనాభా ఆధారంగానే రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు

### సర్వేలో పాల్గొనని వారు ఇప్పటికైనా సమాచారం ఇవ్వాలి

### కుల, బిసి సంఘాలు సహకరించాలి

### బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జనాభా ఆధారంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు అమలు జరుగుతాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయ ప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తాజా పరిస్థితిపై చర్చించారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ఇంకా ఎవరైనా సమాచారం ఇవ్వని వారి సమాచారం సేకరించేలా కుల సంఘాలు చొరవ తీసుకోవాలని మంత్రి సూచించారు. పట్టణ ప్రాంతంలో సమాజాన్ని ప్రభావితం చేసే రాజకీయ నాయకులు, అధికారులు, వ్యాపారస్తులు వివిధ రంగాల వారు ఇంకా సమాచారాన్ని ఇవ్వని వారు ఉంటే.. సమాచారాన్ని ఇవ్వాలన్నారు. కులాల వారిగా సంఖ్య తెలియకపోతే .. వాళ్ళకి రావాల్సిన పథకాలు, రిజర్వేషన్ల సంఖ్య తగ్గే అవకాశం ఉంటుందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటింటి కుటుంబ కుల సర్వేలో పల్లె ప్రాంతాల్లో ప్రజలు ఉత్సాహంగా భాగస్వాములై సమాచారాన్ని ఇచ్చారన్నారు. పట్టణ ప్రాంతంలో ఇప్పటి వరకు కుల సర్వే లో సమాచారాన్ని ఇవ్వలేదో వారికి విజ్ఞప్తి చేస్తున్నామని.. తప్పకుండా అన్ని కులాలకు సంబంధించిన సంఖ్య తేలాలన్నారు. జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ పథకాలు వారికి న్యాయబద్ధంగా అందాలంటే పూర్తి సమాచారం ఉండాలన్నారు. సమాచారాన్ని ఇవ్వడం సామాజిక బాధ్యతగా భావించి ఇవ్వాలని.. సమాజానికి మార్గదర్శకత్వం వహించే ప్రజా ప్రతినిధులు, ఐఎఎస్, ఐపీఎస్‌లు సమాజాన్ని ప్రభావితం చేసే ముఖ్యమైన వారు సర్వేలో భాగస్వాములు కావాలన్నారు. గతంలో అనేక సందర్భాల్లో కుల సర్వేపై డిమాండ్ చేసిన కుల సంఘాలు దళిత, గిరిజన, బీసీ సంఘాలు ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన తీసుకొని సమాజంలో భాగస్వామ్యులయ్యే సంచార జాతులు, అన్ని వర్గాల వారు సమాచారం ఇచ్చే విధంగా భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం కూడా సమాచార సేకరణ ద్వారానే నూతన పథకాలు ఇవ్వాలనుకుంటుందని మంత్రి పొన్నం తెలిపారు. వారి సమాచారం లేకపోతే భవిష్యత్‌లో పథకాలకు కూడా ఇబ్బంది అవుతుందన్నారు.

బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ..తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల సర్వే జరుగుతుందని.. ప్రభుత్వం అనేక వ్యయప్రయాసలతో సుమారు 85 వేల మంది ఎన్యుమరెటర్స్‌తో సర్వే నిర్వహిస్తుందన్నారు. ఇందులో ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలన్నారు. ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో అయితే ఈ సర్వేను జరుపుతుందో .. ప్రజలందరూ వివరాలను అందిస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. బీసీ లకు సంబంధించి ఏ నిర్ణయం తీసుకోవాలన్న సర్వే ఒక ప్రధాన ఆధారం అవుతుందన్నారు. నగరంలో అన్ని కాలని సంఘాల వారు కూడా సర్వే లో పాల్గొనాలని.. కొన్ని కాలనిల్లో కొందరు సర్వేలో సమాచారం ఇవ్వడానికి వెనకడుగు వేస్తున్నారని..ఆయా సంఘాలు అసోసియేషన్ వారు ప్రజలకు అవగాహన కల్పించి ఈ సర్వేలో పాల్గొనేలా చూడాలని నిరంజన్ కోరారు.

# ప్రజలను అవమానించేలా తెలంగాణతల్లి విగ్రహం ఏర్పాటు జిఒ

### ఇందిరా, సోనియా బతుకమ్మ ఎత్తుకుని శుభాకాంక్షలు తెలిపారు: ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** తెలంగాణ తల్లి ఏర్పాటుపై రేవంత్‌రెడ్డి సర్కార్ గెజిట్ ఇవ్వడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వారి విగ్రహాలు పెట్టుకుంటామని జీవో ఇస్తేనే అవి పెడతామా? అని ప్రశ్నించారు. ప్రజలను అవమానించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై జీవో ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ, సోనియా గాంధీ బతుకమ్మ ఎత్తుకొని తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారని, ఎన్నికల సమయంలో ప్రియాంకా గాంధీ, రాహుల్ గాంధీ బతుకమ్మ ఎత్తుకొని శుభాకాంక్షలు చెప్పారని గుర్తు చేశారు. 1978లో వరంగల్ మహిళలతో కలిసి ఇందిరా గాంధీ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనడం ఒక మధుర స్మృతి అని ప్రియాంకా గాంధీ ట్వీట్ చేశారని చెప్పారు. భారత్ జోడో యాత్రతో తెలంగాణకు వచ్చిన రాహుల్ గాంధీ.. రేవంత్ రెడ్డితో పాటు ఇతర నాయకులతో కలిసి బతుకమ్మ ఆడారని చెప్పారు. అంటే.. ఓట్లు ఉన్నప్పుడు మాత్రం కాంగ్రెస్ నాయకులకు బతుకమ్మ గుర్తుకొస్తుందని, ఓట్ల కోసం ఎన్ని ఆటలైనా ఆడుతారని విమర్శించారు. ఓట్లు అయిపోయిన తర్వాత బతుకమ్మ ఎవరిదని, తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకు ఉండాలని కాంగ్రెస్ నాయకులు వెర్రి ప్రశ్నలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించారని, మరి రాష్ట్ర పండుగను అవమానించే విధంగా మాట్లాడుతున్న మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఏం చర్యలు తీసుకుంటారో, ఏం శిక్ష వేస్తారో చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవమైన బతుకమ్మను అవమానిస్తూ, కించపరుస్తూ మాట్లాడిన మంత్రులు, కాంగ్రెస్ నాయకులకు ఏం శిక్ష వేస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో సమైక్యాంధ్రను కోరుకున్న కాంగ్రెస్ నాయకులు ఎత్తుకున్న వాదనలను ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కొనసాగిస్తున్నారని విమర్శించారు. వాళ్లు కాంగ్రెస్ వాదులు.. తెలంగాణవాదులు కాదు. వాళ్లకు ఎప్పుడూ కాంగ్రెస్ ప్రయోజనాలే ముఖ్యం తప్పా తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యం కాదని స్పష్టం చేశారు. ఆంబోతులను వదిలిట్లు తెలంగాణ ఆడబిడ్డలపై మాట్లాడటానికి మంత్రులను, కాంగ్రెస్ నాయకులను వదిలిపెట్టారా అన్నది ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. బతుకమ్మను తాము విశ్వవ్యాప్తం చేసే ప్రయత్నం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని మరుగున పడేసే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు.



## రాజ్‌భవన్‌లో ఘనంగా ప్రీ-క్రిస్మస్ వేడుకలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 13:** రాజ్ భవన్‌లో ప్రీ-క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఆధ్యాత్మికత, ఆనందభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం క్రిస్మస్ పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించడంతో పాటు రాజ్ భవన్ పరివార్ సభ్యులను ఒక ఆత్మీయమైన ఉత్సాహపూరితమైన వాతావరణంలో ముంచెత్తింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ వేడుకలో పాల్గొని, క్రిస్మస్ పండుగకు గల ప్రత్యేకమైన ఐక్యత, సద్భావన సారాంశాన్ని నొక్కిచెప్పారు. రాజ్‌భవన్ పరివార్ సభ్యులు, చిన్నారులతో కలిసి ఆయన పండుగ వేడుకలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో హైదరాబాద్‌కు ప్రఖ్యాతి చెందిన సంగీత బృందం 'ఫెస్టివల్ కోరిస్టర్స్' వారి క్రిస్మస్ గానంతో కార్యక్రమం మరింత ఆహ్లాదకరంగా జరిగింది. గవర్నర్ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ సామరస్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. రాజ్‌భవన్ కుటుంబంతో ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# భారత్‌కు ఎంఎఫ్ఎన్ హోదా వెనక్కి తీసుకున్న స్విట్జర్లాండ్




**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ఐరోపా దేశం అయిన స్విట్జర్లాండ్ భారత్‌కు ఇచ్చిన అత్యంత అనుకూల దేశం (ఎంఎఫ్ఎన్) హోదాను వెనక్కి తీసుకుంది. నెస్లే కంపెనీ కేసుపరంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆదేశంనుంచి ఈ నిర్ణయం వచ్చింది. వచ్చే ఏడాది అంటే 2025 జనవరి 1వ తేదీనుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. దీనివల్ల ఆదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న భారత కంపెనీలపై అధికపన్ను భారం పడనుంది. భారత్‌లోని స్విట్జర్లాండ్ కంపెనీలకూ ఇదే వర్తించనున్నది. ద్వంద్వ పన్నులు నివారించేందుకు స్విస్ కాన్ఫెడరేషన్ రిపబ్లిక్ ఆఫ్ ఇండియా మధ్య 1994లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా మోస్ట్‌ఫేవర్డ్ నేషన్ హోదాను ఇచ్చింది. అయితే స్విస్‌కు సంబంధించిన నెస్లేకంపెనీకి సంబంధించిన ఒక కేసులో భారత సుప్రీంకోర్టు ఆదాయపు పన్ను చట్టంలో ద్వంద్వపన్నుల అంశంప్రస్తావనలేదని పేర్కొంది. ఈనేపథ్యంలో ఎంఎఫ్ఎన్ హోదాను ఉపసంహరించుకుంటున్నట్లు స్విట్జర్లాండ్ తెలిపింది. దీనితో స్విట్జర్లాండ్‌లో భారత కంపెనీలు ఆర్జించే డివిడెండ్‌పై 10శాతం పన్ను పడు తుంది. ఇదే నియమం స్విట్జర్లాండ్ కంపెనీలకూ వర్తించనుది. అయితే భారత్ ఐరోపా స్వేచ్ఛా వాణిజ్యసంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. రానున్న 15 ఏళ్లలో మన దేశంలోకి రూ.8.3 లక్షలకోట్ల పెట్టుబడులకు హామీ లభించినట్లయింది. ఈఎఫ్‌టిఏలో స్విట్జర్లాండ్, ఐస్లాండ్, లిక్టన్‌స్టైన్, నార్వే సభ్య దేశాలుగా ఉన్నాయి. స్విస్ తాజా నిర్ణయంతో ఈపెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందని వాణిజ్యనిపుణులు పేర్కొంటున్నారు.

## బంగ్లాలోని హిందువుల రక్షణకు ఏ చర్యలు తీసుకుంటున్నారు?

### పార్లమెంట్‌లో ప్రకటించాలని డిమాండ్ చేసిన ఉద్ధవ్ థాకరే

**ముంబయి, డిసెంబరు 13:** బంగ్లాదేశ్‌లోని హిందువుల రక్షణకు భారత్ తీసుకుంటున్న చర్యల గురించి ప్రధాని పార్లమెంట్‌కు తెలియజేయాలని శివసేన అధ్యక్షుడు, మాజీ సిఎం ఉద్ధవ్ థాకరే కోరారు. ముంబయిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పాటించే హిందుత్వం కేవలం ఓట్ల కోసం మాత్రమేనని మండిపడ్డారు. బంగ్లాదేశ్‌లో హిందువులు అణచివేతకు గురవుతున్నారు. ఇస్కాన్ కార్యాలయాలను తగుల బెట్టారు. అయినా ప్రధాని మోడీ మౌనంగానే ఉన్నారు. ఒక్క ఫోన్‌కాల్‌తో రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగే శక్తి ఉన్న ప్రధాని బంగ్లాదేశ్‌లో హింసను మాత్రం ఆపలేరా? అని ఉద్ధవ్ ఠాకరే ప్రశ్నించారు. బంగ్లాలో జరుగు తున్న ఘటనలకు వ్యతిరేకంగా నిలబడాలని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులందరి తరఫున మోడీని అభ్యర్థిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఐక్యత గురించి మనదేశంలో ప్రసంగాలు చేయడంతో ఉపయోగం లేదని భారతీయులను హింసకు గురి చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో సురక్షితంగా ఉన్నారని మరి ఆ దేశంలో కష్టాలు పడుతున్న హిందువుల సంగతి ఏంటి? అని ప్రధానిని ప్రశ్నించారు.

# ధాన్యం రాశులు!

>> బ్యాంకు పూచీకత్తు ఇవ్వాల్సిన మిల్లులు రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో ఇప్పటికి ఇవ్వలేదు. బ్యాంకులో ప్రాసెస్‌లో ఉందని చెబుతూ ప్రభుత్వంను మభ్యపెడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి మొదలుకొని గద్వాల జిల్లావరకు డబ్బులు ఇస్తేనే మిల్లులకు ధాన్యం కేటాయింపులు జరుగుతున్నాయని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కరీంనగర్ జిల్లాలో ఒక అధికారిణి హస్తలాఘవంతో డబుల్‌షిఫ్టింగ్ ప్రయోగంచేసున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మిల్లుకు లక్షన్నర చొప్పన వసూలుచేసి డబుల్ షిఫ్టింగ్ పేరుతో ధాన్యం కేటాయింపులు చేస్తున్నట్లు తెలిసింది. గతంలో కరీంనగర్‌లోనే లీజులపేరుతో మిల్లర్లు టోకరావేసిన సంఘటనలకు అధికారులు చేతనైనంత ఉడుతాభక్తి సహాయం అందజేసి ఫామ్‌హౌజ్‌లు నిర్మించుకొన్న ఉదాంతాలు ఉన్నాయి. ప్రస్తుతం డబుల్‌షిఫ్టింగ్ తెరపైకి తెచ్చారు. డబుల్‌షిఫ్టింగ్‌అంటే ఒక రైస్ మిల్లు నుంచి మరో రైసుమిల్లుకు అదీకూడా బకాయిలు ఉండి బ్యాంకు గ్యారెంటీలు తదితర ఫార్మాల్టిలు పాటించని డిఫాల్టర్లకు ధాన్యం బదలాయించడంకు ఈ పేరుతో ధాన్యం ఇస్తున్నారని తెలిసింది. దీనిని అధికారులు ధృవీకరించి కొత్తధాన్యం ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తంచేశారని తెలుస్తోంది. డిఫాల్టర్ల రైస్‌మిల్లులకు మరో ఏడాది కూడా ధాన్యం చెల్లించడానికి దొంగదారులు అధికారులన సౌజన్యంతో పడుతోన్నది. డబుల్ షిఫ్టింగ్ కోసం 290 కింటాళ్ళకు 75వేల వరకు చెల్లిస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలో ఎసికెకు (290క్వింటాళ్ళ ధాన్యం/ బియ్యం) 55 వేలు వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వరంగల్ జిల్లాలో ఒక రైసుమిల్లరు ఏకంగా 350 ఎసికెల ధాన్యం కెటాయించారని ప్రచారం జరుగుతోంది. అత్యధిక ప్యాడికొనుగోలు కేంద్రాలనుంచి ధాన్యం సదరు మిల్లరు'కే' కేటాయిస్తున్నారని అతను బకాయిల చరిత్ర వర్ణనాతీతం కానీ అధికారులు గులాములైనారని ప్రచారం జరుగుతోంది. వనపర్తి జిల్లాలో 40 మిల్లులు, జోగులాంబ జిల్లాలో 28, మహబూబ్‌నగర్ జిల్లాలో 31 మిల్లర్లు అండర్‌టేకింగ్ ఇచ్చారు. వనపర్తి జిల్లాలో డబుల్‌షిఫ్టింగ్‌కు లక్ష రూపాయలు రేటు నడుస్తున్నట్లు తెలిసింది. డిపాల్ట్‌లేని యజమాను నుంచి 25శాతం బ్యాంకుగ్యారెంటీ తీసుకొన్నా వారి నుంచి అండర్ టేకింగ్ తీసుకోకుండా డబుల్‌కోటా కేటాయించి డిఫాల్టర్ మిల్లులకు వయా ధాన్యం రవాణా చేయడానికి దారులు వేశారని తెలుస్తోంది. జిల్లాలోని ఒక ధాన్యం సామర్థ్యం కేవలం 75వేల ధాన్యం బస్తాలు కాగా అతనికి లక్షా50వేల బస్తాలు కేటాయించారు. కస్టమ్‌మిల్లింగ్‌బియ్యం 90రోజుల్లో తిరిగి ఇవ్వాలి. దినం మొత్తం మరాడించినా ఒక ఎసికె మాత్రమే సిద్ధం చేయగలరు కానీ 150ఎసికెలు సదరు మిల్లరుకు ఇచ్చి డిఫాల్టర్ మిల్లులకు ధాన్యం ఇచ్చేలా ఒప్పొందాలు చేసుకోవడం జరుగుతోందని తెలిసింది. వరిపంట ఎక్కువ పండిన జిల్లాలోని ధాన్యం పొరుగు జిల్లావారికి కేటాయించాలని పౌరసరఫరాలశాఖ కమీషనర్ ఉత్తర్వులను చాలా చోట్ల జిల్లాలో అధికారులు వారి అక్రమార్జనకు ఉపయోగించుకొటున్నారు. జోగులాంబ, గద్వాల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నిర్మల్, జగిత్యాల, సూర్యపేట, జనగామ జిల్లాలోని ధాన్యం పొరుగు జిల్లా కేటాయించాలనే ఆదేశాలను ఆయా జిల్లాల మిల్లర్ల అవసరాలను గుర్తించి సొమ్ముచేసుకొంటున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

# 'సరిహద్దు గోడ' మెటీరియల్ గుట్టుగా అమ్మకం!

### డొనాల్డ్ ట్రంప్ హామీల అమలుకు బైడెన్ సర్కారు బ్రేకులు

**వాషింగ్టన్, డిసెంబరు 13:** జనవరిలో డొనాల్డ్ ట్రంప్ అమెరికా ప్రెసిడెంట్‌గా మరోసారి ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ తరుణంలో ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ అనూహ్య నిర్ణయాలు తీసుకుంటున్నారు. నూతనంగా అధికారంలోకి రాబోతున్న డొనాల్డ్ ట్రంప్‌నకు అడ్డుపుల్ల వేసే మాదిరిగా తన పదవీకాలం చివరి రోజుల్లో నిర్ణయాలు తీసుకుంటున్నట్లు రిపబ్లికన్లు ఆరోపిస్తున్నారు.

**సరిహద్దు గోడను తుక్కు కింద అమ్మేస్తున్న బైడెన్..**

అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిరోజే దాదాపు 25 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను జారీ చేసేందుకు ట్రంప్ సిద్ధమవుతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అమెరికా-మెక్సికో సరిహద్దులో గోడను పునర్నిర్మించడం కూడా అందులో ఒకటని సమాచారం. ఈ తరుణంలో ఓ విషయం వెలుగులోకి వచ్చింది. వాడుకలో లేని దక్షిణం వైపున్న సరిహద్దు గోడ మెటీరియల్‌ను గప్‌చుప్‌గా అమ్మేస్తున్నట్లు కథనాలు వచ్చాయి. ప్రతిరోజు అరమైలు మేర విలువైన భాగాలను తొలగిస్తున్నట్లు ఆ కథనాల సారాంశం. యుఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ఏజెంట్ తీసిన ఫుటేజీ ఆధారంగా పేర్కొన్నాయి. ఇప్పటికే ఈ మెటీరియల్‌ను అరిజోనాకు తరలించినట్లు తెలుస్తోంది.

# 'సంక్రాంతికి వస్తున్నాం' స్పెషల్ పోస్టర్ రిలీజ్



విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో అలరించబోతున్నారు. ఇది వారి సక్సెస్ ఫుల్ కొలాబరేషన్ లో హ్యాట్రిక్ మూవీ. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. విక్టరీ వెంకటేష్ బర్త్ డే సందర్భంగా ఆయనకు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ మేకర్స్ మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. వెంకటేష్ డైనమిక్ అండ్ స్టైలిష్ అవతార్‌లో కనిపించిన ఈ బ్రాండ్ న్యూ పోస్టర్ అదిరిపోయింది. వెంకటేష్ బర్త్ డే సందర్భంగా రేపు సంక్రాంతికి వస్తున్నాం సెకండ్ సింగిల్ ప్రోమోని అభిమానులకు కానుకగా ఇవ్వబోతోంది టీం. ఈ చిత్రం ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇటివలే రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ ట్రైయాంగిల్ క్రైమ్ కథలో వెంకటేష్ సరసన మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదలకానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్ ప్రకాష్ ఎడిటర్: తమ్మి రాజు, కోరైటర్స్: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి వెంకట్, విఎఫ్ఎక్స్: నరేంద్ర లోగిసా, పీఆర్వో: వంశీ శేఖర్, డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్: నాని.

# 'సంబరాల ఏటిగట్టు' కార్నేజ్ లాంచ్ ఈవెంట్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ విరూపాక్ష, బ్రో బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్‌డిటి18లో కంప్లీట్ న్యూ, యాక్షన్‌ప్యాక్డ్ ఇంటెన్స్ రోల్‌లో కనిపించనున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కార్నేజ్ టీజర్‌ను లాంచ్ చేశారు. కార్నేజ్ వీడియో సాయి దుర్గ తేజ్ విధ్వంసక, ఇంటెన్స్ క్యారెక్టర్‌కు స్నీక్ పీక్ అందిస్తోంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ముఖ్య అతిధిగా పాల్గొన్న కార్నేజ్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రానికి ఎస్‌వైజి (సంబరాల ఏటిగట్టు) అనే పవర్ ఫుల్ టైటిల్‌ని ఖరారు చేశారు. టైటిల్‌ని కార్నేజ్ వీడియో ద్వారా రివిల్ చేశారు. ఇది శక్తివంతమైన, విభిన్నమైన వాయిస్ ఓవర్స్‌తో ఓపెన్ అయ్యింది. పవర్ ఫుల్ వాయిస్ సాయిదుర్గ తేజ్ మ్యాసీవ్ ఇంట్రడక్షన్‌కి స్టేజ్‌ని సెట్ చేసింది. ఒక అద్భుతమైన సీక్వెన్స్‌లో అతను రక్తం కారుతున్న తన వీపులో ఉన్న కత్తిని తీసి శత్రువులని ఊచకోత కోశారు. టీజర్ ఎస్‌డిటి పవర్ ఫుల్ డైలాగ్‌తో ముగుస్తుంది, అతని ఫెరోషియస్, లార్జర్ దెన్ లైఫ్ క్యారెక్టర్ పై మరింత ఎక్సయిట్మెంట్‌ని పెంచింది. ఈ పాత్ర కోసం ఎస్‌డిటి ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అద్భుతంగా వుంది. ఇది ఒక వారియర్ లాంటి ఫిజిక్‌ని సాధించడానికి అతని అంకితభావం, కృషిని సూచిస్తోంది. రాయలసీమ యాసలో డైలాగ్స్ క్యారెక్టర్ కి మరింత కంప్లీట్ నెస్‌ని తీసుకొచ్చాయి. డెబ్యూ డైరెక్టర్ రోహిత్ కెపి గ్రిప్పింగ్ విజన్‌తో ఎస్‌డిటి పాత్రను లార్జర్ దెన్ లైఫ్ మేనర్‌లో ప్రజెంట్ చేశారు. డైలాగ్‌లు పవర్ ఫుల్‌గా వున్నాయి. ప్రతి ఫ్రేమ్ ప్రొడక్షన్ గ్రేట్ స్కేల్‌ని ప్రజెంట్ చేస్తున్నాయి. సినిమాటోగ్రాఫర్ వెట్రివేల్ పళనిసామి బ్రెత్ టేకింగ్ విజువల్స్ నెక్స్ట్ లెవల్‌లో వున్నాయి. సంగీత దర్శకుడు బి అజ నీష్ లోక్‌నాథ్ పల్స్ టింగ్ స్కోర్ కథనాన్ని సరికొత్త స్థాయికి తీసుకువెళు తుంది. నవీన్ కట్స్ ఎడిటింగ్ క్రిస్ప్‌గా ఉంది. కార్నేజ్ వీడియో ఎస్‌వైజి గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తూ సినిమా పైభారీ అంచనాలని పెంచింది. ఈ చిత్రం పాన్ ఇండియా సెప్టెంబర్ 25, 2025న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలో విడుదల కానుంది. కార్నేజ్ లాంచ్ ఈవెంట్‌లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. వేదికపై ఉన్న డైరెక్టర్స్, యాక్టర్స్, ప్రొడ్యూసర్స్‌కి, అలాగే మేము ఎంతగానో గుండెల్లో పెట్టుకొని ప్రేమించే మా అభిమానులందరికీ పేరుపేరునా నమస్కారం. ముందుగా తేజ్‌కి కంగ్రాచ్యు లేషన్స్. ఒక ఫైటర్ లా ఈ టెన్ ఇయర్స్‌ని పూర్తి చేశాడు. ఇది బ్యూటిఫుల్ జర్నీ. తను ప్రతి క్యారెక్టర్‌కి తపన పడతాడు. కష్టపడతాడు. మీ అందరి సపోర్ట్ వల్లే తను ఇక్కడ ఉన్నాడు. తేజు ఈరోజు ఇక్కడ ఎలా నిలిచి ఉండటానికి కారణం అభిమానుల బ్లెస్సింగ్స్. ఇది తనకి పునర్జన్మ. ఈ జన్మ అభిమానులే ఇచ్చారు. ఆ సమయాన్ని మళ్లీ గుర్తు చేసుకోవాలని నాకు లేదు. కానీ ఆ మూడు నెలలు మాకు చాలా కష్టమైన సమయం. అంత పెద్ద యాక్సిడెంట్ తర్వాత తేజు మళ్లీ ఇక్కడ నిల్చున్నాడు అంటే తిను మా తేజ్ కాదు మీ తేజు. మీ అందరికీ తేజ్ తరఫున, మా విజయ అక్క తరఫున పేరుపేరునా ధన్యవాదాలు. ఇది తేజుకి 18 ఫిల్మ్. సంబరాల ఏటిగట్టు. అందరికీ ఒకటే మాట చెబుతున్నా. తేజు ఊచకోత ఎలా ఉంటుందో ఈ సినిమాతో చూడబోతున్నారు. ఔట్ స్టాండింగ్ విజువల్స్. రోహిత్ గారికి ప్రత్యేకంగా థాంక్స్ చెప్తున్నాను. తను ఫస్ట్ సినిమా చేస్తున్నట్టుగా లేదు. చాలా అద్భుతంగా ఉంది. తేజ్ మీద ఇంత పెద్ద బడ్జెట్ పెడుతున్నందుకు నిర్మాతలు నిరంజన్, చైతన్యకి ఆల్ ది వెరీ బెస్ట్. ఇది సినిమా పట్ల వారికి ఉన్న ప్యాషన్‌ని తెలియజేస్తుంది. ఐశ్వర్యకి, ఈ సినిమాలో పని చేస్తున్న టెక్నీషియన్స్‌కి ఆల్ ది వెరీ బెస్ట్. ఇది ఇది బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తేజు ప్రేమ చాలా బండ ప్రేమ. ఒక్కసారి పట్టుకుంటే ఊపిరి కూడా ఆడదు. అంత గట్టిగా ప్రేమిస్తాడు. ఈ సినిమాతో చాలా పెద్ద బ్లాక్ బస్టర్ కొట్టి మంచి న్యూస్ కూడా వినిపించాలని కోరుకుంటున్నాను.



# 'పుష్ప-2' ప్రెస్‌మీట్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల పుష్ప 2 ది రూల్.. చిత్రం ఇండియన్ బాక్సాఫీస్‌పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్స్ నుంచే సన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫీదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే మొదటి రోజు, రెండవ రోజు, మూడవ రోజు.. నాలుగవ రోజు.. ఐదవ రోజు.. ఆరవ రోజు, ఏడవ రోజు వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన ఈ చిత్రం తాజాగా ఆరు రోజుల్లో రూ.1000 కోట్లు వసూలు ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత వేగవంతగా రూ.1000 కోట్లు కలెక్ట్ చేసిన తొలి చిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. తాజాగా ఈ చిత్రం థాంక్యూ ఇండియా ప్రెస్‌మీట్ ఢిల్లీలో జరిగింది. ఈ సందర్భంగా కథానాయకుడు అల్లు అర్జున్ మాట్లాడుతూ నాపై ఇంత ప్రేమ చూపిస్తున్న భారతీయులందరికి నా కృతజ్ఞతలు. ముఖ్యంగా అన్ని




రాష్ట్రాల ప్రజలకు నా థాంక్స్. భారతీయులందరూ ఈ సినిమాను ఆదరిస్తున్నారు. గ్లోబల్‌గా ఉన్న సినీ ప్రేమికులందరూ ఇండియా సినిమాను ఇంతగా ఆదరిస్తున్నందుకు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఇది నా విక్టరీ కాదు. ఇండియా విక్టరీ. ఒక సినిమాను అన్ని రాష్ట్రాల ప్రజలు సెలబ్రేట్ చేశాయి. ఇదనే నా దేశం గొప్పతనం. ఇక ఈ సినిమాను ఆదరిస్తున్న అన్నిరాష్ట్రాల సినీ పరిశ్రమలకు, అక్కడికి సినీ ప్రముఖులకు, ప్రభుత్వాలకు, పోలీసులకు, మీడియా వాళ్లకు నా థాంక్స్. ముఖ్యంగా పుష్ప 2 సినిమాను మరింత ప్రేమతో, అత్యధిక వసూళ్లతో ఆదరిస్తున్న హిందీ సినీ ప్రేక్షకులకు నా మనస్ఫూర్తిగా థాంక్స్, ఇక ఈ సినిమా సక్సెస్‌కు ప్రధాన కారణం.. ఇండియన్ బాక్సాఫీస్‌ను రూల్ చేస్తున్న దర్శకుడు బండ్రెడ్డి సుకుమార్‌దే. ఆయన విజన్, ఆయన కష్టానికి ప్రతిఫలం ఈ చిత్రం. ఇక ఈ చిత్రం రూ.1000 కోట్లు కలెక్ట్ చేయడం, భవిష్యత్‌లో మరింత వసూళ్లు సాధించడం ఒకెత్తు అయితే నంబర్స్ అనేవి వాళ్ల ప్రేమకు నిదర్శనం.

# యష్ ఫిల్మ్స్ బ్యానర్‌పై 'మర్దానీ3'

రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన బ్లాక్ బస్టర్ చిత్రం మర్దానీ. ఈ సినిమా విడుదలై 10 ఏళ్లు అవుతుంది. 2014లో ఈ చిత్రం విడుదలైంది. 2019లో దీనికి సీక్వెల్‌ను రూపొందించారు. ఈ రెండు చిత్రాలు సూపర్ హిట్ చిత్రాలుగా బాక్సాఫీస్ దగ్గర రాణించాయి. అలాగే ఈ సినిమాలకంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ అయ్యింది. నేటికి మర్దానీ2 రిలీజ్ యానివర్సరీ సందర్భంగా మర్దానీ3కి సంబంధించిన మేకింగ్ వీడియోను యష్‌రాజ్‌ఫిల్మ్స్ విడుదల చేసింది. ఇందులో రాణి ముఖర్జీ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ శివానీ శివాజీ రాయ్ పాత్రలో నటించారు. రాణి ముఖర్జీ గురించి మన ప్రేక్షకులకు ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోన్న మర్దానీ ఫ్రాంచైజీలను ప్రేక్షకులకు ఎంతో గొప్పగా ఆదరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాణి ముఖర్జీ మాట్లాడుతూ 2025 ఏప్రిల్ నుంచి మర్దానీ3 చిత్రానికి సంబంధించిన షూటింగ్‌ను ప్రారంభించబోతున్నామని తెలియజేయటానికి ఎంతో సంతోషంగాఉంది. పోలీస్ డ్రెస్ వేసుకుని ఓ అద్భుతమైన పాత్రను చేయటం నాకెప్పుడూ ప్రత్యేకమనే చెప్పాలి. ఈ పాత్రను చేయటం ద్వారా మీ నుంచి నాకు అపరిమితమైన ప్రేమాభిమానాలు లభించాయి. మర్దానీ3 సినిమాలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండటం ఎంతో గర్వంగా ఉంది. మనల్ని కంటికి రెప్పలా కాపాడుతూ, డ్యూటీలో ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడని ధైర్యవంతులైన పోలీస్ ఆఫీసర్స్‌కి ఈ సినిమా అంకితం. గత ఫ్రాంచైజీలను మించేలా మర్దానీ3లో గూజ్ బమ్స్ తెప్పించే గొప్ప సన్నివేశాలున్నాయి అన్నారు. మర్దానీ గత ఫ్రాంచైజీలు ఎంతో పెద్దహిట్స్‌గా నిలిచాయో అందరికీ తెలిసిందే. వాటిని మించేలా స్క్రిప్ట్ ఉండాలని వెయిట్ చేసి మర్దానీ3ని స్టార్ట్ చేస్తున్నాం. అది మా బాధ్యత. ఈ ఫ్రాంచైజీపై అంచనాలుంటాయి. వాటిని అందుకునేలా సినిమా ఉండాలి. అలాగే డార్క్, ప్రేక్షకులు ఆశ్చర్యపోయే అంశాలతో మర్దానీ ఉంటుంది. నాకు ఎంతో ఎగ్జయిటింగ్‌గా ఉంది. ఆడియెన్స్ కూడా సినిమాను థియేటర్స్‌లో చూసి అంతే ఎగ్జయిట్‌మెంట్ ఫీల్ అవుతారని భావిస్తున్నాను. మర్దానీ3 కోసం ఆదిత్య చోప్రా రెండు ప్రతిభావంతులైన టీమ్స్‌ను ఒక్కటిగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. అవే డైరెక్షన్ టీమ్, రైటింగ్‌టీమ్. ఈ ఫ్రాంచైజీ వారసత్వాన్ని వీరు ముందుకు తీసుకెళతారని ఆయన భావిస్తున్నారు. రైల్వే మెన్ ఫేమ్ ఆయుష్ గుప్తా మర్దానీ3 స్క్రిప్ట్‌ను అందించారు. రైల్వే మెన్‌తో పరిచయం అయిన ఆయుష్.. స్క్రీన్ ప్లే, స్టోరీ రైటింగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాకు ఘన విజయాన్ని దక్కించుకుంది. ఇండియాలో బెస్ట్ సిరీస్‌గా ఇది పేరు తెచ్చుకుంది. యష్ రాజ్ ఫిల్మ్స్‌కు సంబంధించిన అభిరాజ్ మినవాలా, మర్దానీ3 చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. బ్యాండ్ బాజా భారత్, గూండే, సుల్తాన్, జబ్ తక్ హై జాన్, టైగర్3 చిత్రాలకు అభిరాజ్ అసిస్టెంట్‌గా వర్క్ చేశారు. ప్రస్తుతం ఇదే బ్యానర్‌లో రూపొందుతోన్న వార్2 చిత్రానికి ఆయన అసోసియేట్ డైరెక్టర్‌గానూ వర్క్ చేస్తున్నారు. ఇప్పుడు మర్దానీ3ని తెరకెక్కించబోతున్నారు.



# 'డ్రింకర్ సాయి' లిరికల్ సాంగ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈచిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవ రాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. డ్రింకర్ సాయి సినిమా నుంచి డ్రింకుస్, డ్రింకుస్, డ్రింకుస్.. లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. డ్రింకుస్, డ్రింకుస్, డ్రింకుస్.. లిరికల్ సాంగ్ ను శ్రీ వసంత్ మంచి బీట్‌తో కంపోజ్ చేయగా, చంద్రబోస్ క్యాచీ లిరిక్స్ అందించారు. రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్‌గా పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే, లక్ష్మీ వైన్సు, దుర్గ వైన్సు, సాయి బాబ వైన్సు, శ్రీనివాస వైన్సు, బాలాజీ వైన్సు, భార్గవి వైన్సు, శ్రీకృష్ణ వైన్సు, శివగణేశ వైన్సు, దేవుళ్లే చెబుతుంటే వెల్ కమ్సు, మీరెందుకు పెడతారు టోల్ గేట్సు, డ్రింకుస్, డ్రింకుస్, డ్రింకుస్..స్వర్గానికి మనకు లింకుస్, డ్రింకుస్, డ్రింకుస్, డ్రింకుస్..మన బాడీకి పెట్రోల్ బంకుస్, డ్రింకుస్, డ్రింకుస్, డ్రింకుస్..కనిపెట్టిన వాడికి థ్యాంకుస్.. అంటూ సాగుతుంది పాట. నటీనటులు: ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు. టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ, స్టిల్స్ రాజు వైజాగ్, వీఎఫ్ఎక్స్: సుమరామ్ రెడ్డి.ఎన్ ఆర్ట్: లావణ్య వేములపల్లి కొరియోగ్రఫీ: భాను, మోయిన్ డీవోపీ: ప్రశాంత్ అంకిరెడ్డి ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ మురారి మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్).



# 'హరికథ' స్ట్రీమింగ్

సరికొత్త కంటెంట్‌ను ఎప్పటికప్పుడు ఓటీటీ లవర్స్‌కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ హరికథ అనే మరో సరికొత్త వెబ్ సిరీస్‌ను తీసుకొచ్చింది. హాట్ స్టార్ స్పెషల్స్‌గా నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. హరికథ వెబ్ సిరీస్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. మ్యాగీ హరికథ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మైథాలజీ టచ్‌తో ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన హరికథ వెబ్ సిరీస్‌లో వైవిధ్యమైన కథా కథనాలు, యాక్షన్ ఎపిసోడ్స్, సీజీ వర్క్, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్ వంటి మెయిన్ లీడ్ యాక్టర్స్ ఫర్ ఫార్మెన్స్ హైలైట్‌గా నిలుస్తున్నాయి. హాట్ స్టార్‌కు మరో సక్సెస్ ఫుల్ వెబ్ సిరీస్‌ను అందిస్తూ హరికథ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. నటీనటులు:దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు. టెక్నికల్ టీమ్: ఆర్ట్: కిరణ్ మామిడి, ఎడిటర్: జునైద్ సిద్ధిఖీ, డీవోపీ: విజయ్ ఉలగనాథ్, మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి, రైటర్: సురేష్ జై, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: రామ్మోహన్ రెడ్డి, సుజిత్ కుమార్ చౌదరి కొల్లి, శశికిరణ్ నారాయణ, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), కో ప్రొడ్యూసర్: వివేక్ కూఛిబొట్ల, ప్రొడ్యూసర్: టీజీ విశ్వప్రసాద్. డైరెక్షన్: మ్యాగీ.



# ఫ్యామిలీ ఎమోషనల్ మూవీ 'బచ్చల మల్లి'

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చల మల్లి కథ ఎప్పుడు విన్నారు? ఈ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

ఇట్లు మారేడుమిల్లి సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు బచ్చలపల్లి కథ విన్నాను. కథ వినగానే బాడీలో ఒక ఎనర్జీ క్రియేట్ అయింది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ యాక్షన్ డ్రామా. నా మైండ్‌లో ఈ కథ ఉండిపోయింది. ఎక్కడికి వెళ్లినా ఈ కథే గుర్తుకొచ్చేది. నరేష్‌కి కథ చాలా నచ్చింది. అయితే అప్పటికి నరేష్ వేరే సినిమాలు కమిట్ అవ్వడం వల్ల ఆయన కోసం రెండేళ్లు వెయిట్ చేసి ఈ సినిమా చేశాం. బచ్చలమల్లి క్యారెక్టర్ డ్రివెన్ సినిమా. 1980లో జరిగే కథ.

**ఇది రియల్ లైఫ్ స్టోరీనా?**

మా డైరెక్టర్‌ది తుని. అదే ఊర్లో బచ్చలపల్లి అనే ఒక వ్యక్తి ఉన్నారు. కేవలం ఆయన పేరుని మాత్రమే ఈ సినిమా కోసం తీసుకున్నాం. ఇది ఫిక్షనల్ స్టోరీ.

**బచ్చలపల్లి ఎలాంటి క?**

లైఫ్‌లో తప్పులు చేయొచ్చు. కానీ సరిదిద్దుకోలేని తప్పులు చేస్తే ఎలా ఉంటుందో బచ్చలపల్లి చూపించాం. మూర్ఖత్వం బోర్డర్ దాటేసిన క్యారెక్టర్ ఇది. సినిమాలో ఎమోషన్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. డైరెక్టర్ సుబ్బు చాలా కసితో సినిమా చేశాడు.

**మీ సినిమాలన్నిటికీ చాలా మంచి పేరు వచ్చింది. కథల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు?**

నేనొక ఆడియన్‌గానే కథ వింటాను. ఫస్ట్ అఫ్ ఎక్సయిట్ చేస్తేనే సెకండ్ హాఫ్ వింటాను. ఒకే తరహాలో కాకుండా డిఫరెంట్ డిఫరెంట్ సబ్జెక్టులు చేయాలని భావిస్తాను. నా సినిమాలు మీరు గమనిస్తే ఒక దానికి ఒకటి పోలిక లేకుండా అన్ని డిఫరెంట్ జోనర్స్‌లో ఉంటాయి.

**విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ గురించి?**

ఈ సినిమాలో విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ వన్ అఫ్ ది హైలెట్. పాటలు ఇప్పటికే జనాల్లోకి వెళ్ళాయి. సినిమా చూసిన తర్వాత ఇంకా బాగా కనెక్ట్ అవుతారు. బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా చేశారు. ఆర్‌ఆర్‌తో నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారు. డిఓపి రిచర్డ్ ఎం నాథన్ కూడా చాలా అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించారు.





# ఆత్మవిశ్వాసంతో వ్యవస్థాపకురాలుగా..



జీవితంలో ఎదురయ్యే ప్రతి మలుపుని స్వాగతించడం అందరి వల్లకాదు. అందుకు చాలా ధైర్యం కావాలి. కొన్ని చేదు అనుభవాల్ని ఇచ్చినా, మరి కొన్ని విజయతీరాలకు చేరుస్తాయి. 'యాంట్ మస్కట్' వ్యవస్థాపకురాలు ఆభాగుప్తా ప్రయాణం కూడా అలాంటిదే. ఆత్మవిశ్వాసంతో

**ఆమె అందుకున్న విజయమేంటంటే...**

నేను పుట్టి పెరిగింది ఝార్ఖండ్లోని బొకారో స్టీల్ సిటీ. డాక్టర్ అవ్వాలనుకున్నా, డెంటల్ పట్ట సీటూ తెచ్చుకున్నా. ఆర్థిక ఇబ్బందుల వల్ల బీఎస్సీలో చేరాల్సి వచ్చింది. తరవాత ఎలాగో ఎంబీఏ పూర్తిచేశా. బెంగళూరులోని ప్రముఖ ఆసుపత్రిలో మేనేజ్మెంట్ ట్రైనీగా ఉద్యోగమొచ్చింది. ఈలోగా పెళ్లికావడం, వెంటనే బాబు పుట్టడంతో కెరియర్కి బ్రేక్ పడింది. బాబా కాస్త పెరిగాక మళ్లీ ఉద్యోగంలో చేరా.. అయితే వ్యాపారంలోకి అడుగు పెడతానని ఎప్పుడూ అనుకోలేదు అంటారు ఆభా.

**ఆలోచన ఎలా వచ్చిందంటే...**

ముందు పనిచేసిన ఆసుపత్రిలోనే హెచ్ఆర్ డిగ్రీ చేరా. మా హాస్పిటల్ వార్షికోత్సవం... ఉద్యోగులందరికీ బహుమతులు ఇచ్చే బాధ్యత నాపై పడింది. ఆన్లైన్లో వెతికితే అన్నీ ఒకేచోట దొరికాయి. చేసేదేమీ లేక స్థానిక సంస్థల్ని ఆశ్రయించా. నా భర్తతో ఇదంతా చెప్పినప్పుడు ఆయనకూ ఇలాంటి ఎదురైంది అన్నారు. మనమే ఒక గిఫ్టింగ్ సంస్థను పెడదామా అన్నా. ఆలోచన బాగుంది కానీ వ్యాపారమంటే కష్టం. చాలా ఒత్తిళ్లు ఎదుర్కోవాలి. వద్దు అన్నారు. పర్వాలేదు నేను అన్నీ చూసుకుంటానని హామీ ఇచ్చాను. నా విశ్వాసం చూసి కాదనలేకపోయారు. అలా మొదలైందే యాంట్ మస్కట్.

. ఆ పేరెందుకంటే... చీమలు కష్టజీవులు తమ కన్నా 50 రెట్లు ఎక్కువ బరువును మోస్తాయి. అందుకే వాటినే సంస్థ లోగోగా ఎంపిక చేసుకున్నా.. 2018లో నేను పొదుపు చేసిన రూ. పదిలక్షలతో వ్యాపారం. ఆఫీసు అవసరాలకు సంబంధించిన వస్తువులన్నీ మా దగ్గర దొరుకుతాయి. బహుమతులు బట్టిలోనూ మా దగ్గర కొనొచ్చు. ముద్రణ ప్యాకింగ్ లాంటి వాటికి అవసరమైన సంస్థలను సంప్రదించాల్సిన పని లేదు. అన్నీ మేమే సమకూరుస్తాం. ఇప్పటి వరకూ ఏ ఆన్లైన్ వేదికలోనూ ఈ సదుపాయం లేదు. అందుకే వ్యాపారం విజయవంతం అవుతుంది. అనుకున్నా కాదీ రెండు నెలలైనా అర్డర్లు రాలేదు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశా. ఒక్కో కుపెనీ తిరిగి. మా సుష్ట గురించి చెప్పే క్రమంగా విక్రయాలు ప్రారంభమయ్యాయి. లాభాల బాట పడుతున్న సమయానికి బాక్స్ ఉత్పత్తులన్నీ మా దగ్గరే ఉండిపోయాయి. భారీ నష్టం. కోలుకోవడానికి ఏడాది పట్టింది. ప్రస్తుతం మా సంస్థ టర్నోవర్ రూ.16కోట్లకు చేరుకుంది. 350 రకాల ఉత్పత్తులను అందిస్తాం. దాన్ని రూ. 25కోట్లకు పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నారు. అలా కోరుకున్నది దొరికింది. అనుకున్నది జరగడం లేదంటూ చిన్నవాటికే నిరాశ. నిస్పృహల్లోకి వెళ్తే ఈతరానికి అలా ప్రయాణం స్ఫూర్తిదాయకమే కదూ. □

# అందాల రాణి ఆర్మీలో శిక్షణ..



**కశిశ్ మెద్వానీ... ఆర్మీలో చేరబోతోంది అనగానే చాలామంది పొకయ్యారు అందాల కిరీటం దక్కించుకున్న అమ్మాయి... సైన్యంలో చేరుతోందంటే ఆశ్చర్యమేగా మరి అయితే ఆ జాబితాలో ఆమె కుటుంబసభ్యులు కానీ... స్నేహితులు కానీ లేరు. పైగా కలిక్ తీరు అంతే అనుకుంటారు. ఆసక్తిగా ఉంది కదూ... ఈమె గురించి ఇంకా తెలుసుకుదాం ..** చిన్న జీవితం దాన్ని ఏదోలా జీవించేస్తే ఎలా? ఫలానా వ్యక్తి అనగానే అశ్చర్యపడేలా ఎదగాలి! అంటుంది కాశీ అలాగని ఒక్క రంగంలోనే కొనసాగడమూ ఈమెకి ఇష్టం ఉండదు. 'తోచినవన్నీ చేస్తూ వెళ్లాలి... ప్రతిదానిలోనూ గుర్తింపు సాధించాలి' అన్నదీమె పిలాసఫీ పుట్టింది ముంబయిలో తరువాత షిల్లాంగ్ ఢిల్లీ... ఇలా తల్లిదండ్రుల వృత్తిరీత్యా చాలా చోట్ల పెరిగి చివరకు పుణెలో స్థిరపడింది. ఎనిమిదేళ్లు ఉంటాయేమో ఆ వయసులో తొలిసారి అందాల ప్రపంచం పరిచయమైంది. స్కూల్లో సరదాగా పోటీలు నిర్వహించే పాల్గొంది. అందరి మధ్య ర్యాంప్ మీద నడవడం.... మిరుమిట్లు గొలిపే లైట్లు, అడుగడుగునా క్లిక్ మనిపించే కెమెరాలు ఆ వాతావరణం తనకు బాగా నచ్చింది. ఎక్కడ అందాల పోటీలు జరుగుతున్నా యన్నా పాల్గొనేది. చిన్నతనం నుంచి స్కూలు, కాలేజ్, జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో బోలెడు కిరీటాలూ గెలుచుకుంది, మోడల్ గానూ రాణించింది. ఇవన్నీ కాదు.. దేశానికి ప్రాబల్యం వహించేలా గెలవాలని లక్ష్యం పెట్టుకుంది అనుకున్నట్టుగానే 2022లో 'మిస్ ఇంటర్నేషనల్ ఇండియా' కిరీటాన్ని గెలుచుకుంది..చదువు,

**మోడలింగ్ అనుకుంటే...** కశివనతబలా బాగా వాయించగలను భరత నాట్యం చేస్తుంది. జాతీయస్థాయి పిస్టోల్ షూటర్. టేబుల్ టెన్నిస్, బాస్కెటీనాచీ క్రీడల్లోనూ పత్తా చాటి... బహుమతులూ గెలుచుకుంది చర్చల్లోనూ నిపుణురాలే. పోటీలో ఉంటే విజయం తనవే అనేస్తారంతా. 'క్రిటికల్ రాజ్' అనే ఎన్పోఓనీ పురం ప్లాస్మా, అవయవ దానం వాటిపై పనిచేస్తుంది సంస్థ. పేదలకు విద్య చేరువ అవ్వడానికి ప్రోగ్రామ్ కొనసాగుతోంది. అన్నట్టు తను టెనీ స్పీకర్ కూడా, వీటన్నింటిలోపడే చదువుని పట్టిన పెట్టేసింది అనుకుంటున్నారేమో ఇండియన్ ఇన్ డిగ్రీ ఆఫ్ పెన్స్ వెంగళూరు నుంచి ఎంఎస్సీ న్యూరోసైన్స్ కిసిస్సీ పూర్తిచేసింది. తన ప్రతిభకు గుర్తింపుగా హార్వర్డ్ యూనివర్సిటీలో పీహెచ్డి చేసే అవకాశాన్నీ పొందింది. మోడల్గా కాలగనమా వైచదువులకు హార్వర్డ్ వెళ్లడమో చేస్తుంది. అనుకున్నారంతా. ఎప్పట్లాగే చదువుతూనే మోదలింగి చేస్తుందని భావించారు కొందరు. కానీ రెండూ కాదని ఆర్మీలోకి అనుగు పెడతానంది.



24 ఏళ్ల కశిశ్.


**ఫైటర్ పైంట్ అన్నాలని...** చిన్నతనంలో ఆర్మీ స్కూల్లో చదువుకుంది, ఎన్సీపీ క్యాడెట్ కూడా, గణతంత్ర వేడుకల్లో విద్యార్థులకు నాయకత్వం వహించి ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా బెస్ట్ క్యాడెట్ అవార్డులో ప్రతి ఒక్కరికీ కలదు. వాటిని సాధించడానికి వైద్యంతోపాటు క్రమశిక్షణ కూడా కావాలి. నాకు వాటిని అందించింది, నన్ను ప్రతిదశలో ముందుకు తీసుకెళ్లింది అక్కడి శక్తే బందుకే నాకు బాగా దేశసేన చేయాలనుకున్నాను. నా కోసం నేను బతకదను నలుగురికి సాయపడాలి తోటివారికీ, రాబోయే తరాలకూ స్ఫూర్తిగా నిలవాలి అనుకునేదాన్ని పైగా ఫైటర్ ఫైలట్ అవ్వాలన్నది నా కలల్లో ఒకటి. ఆర్మీలో చేరడం ద్వారా దేశసేవ చేస్తూనే కన్నీ నెరవేర్చుకుంటోందిఖి అంటోంది కలిక్ ఇందు కోసం కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ (సీడీఎస్) పరీక్ష రాసింది. అఖిల భారత స్థాయిలో రెండో ర్యాంకునీ సాధించి... చెన్నై ఆఫీసర్స్ ట్రేమింగ్ అకాడమీలో శిక్షణ తీసుకుంటోంది. చాలామంది ఈమెని టాలెంట్ ప్యాక్, ఆత్మవిశ్వాసం.. సేవకు ప్రతిరూపం అంటారు. తను శిక్షణ, ప్రణాళికతో సాగడం క్రమంగా. అలవర్చుకుంటే ఎవరైనా, విజేతలేనంటుంది. ఏదేమైనా కశిశ్ ప్రయాణం మాత్రం ఈ తరానికి స్ఫూర్తిదాయకం.

# అజ్రక్ చీరెలు అదరహో












అజ్రక్ మోడాల్ చీరలు తాజాగా అతివల మనసులను దోచుకుంటున్నాయి. మిలమిల మెరిసిపోతూ, మృదువుగా ఉండే ఈ చీరల ప్రత్యేకత వినూత్నమైన అజ్రక్ డిజైన్లలో దాగి ఉంటుంది. అదరగొట్టేస్తున్న అలాంటి కొన్ని అజ్రక్ చీరలు నవ్య పాఠకుల కోసం... మోడాల్ సిల్క్ మీద అజ్రక్ ప్రింట్లు అద్దుకున్న చీరలే అజ్రక్ మోడాల్ చీరలు. మోడాల్ అనే రయాన్ వస్త్రానికి పట్టును జోడిస్తే తయారయ్యే వస్త్రం మన్నిక ఎక్కువ. సుతిమెత్తగా, సౌకర్యవంతంగా ఉండే ఈ వస్త్రానికి పట్టును జోడించి, విలాసవంతమైన, మెరుపులీనే అందమైన చీరలను రూపొందిస్తూ ఉంటారు. అజ్రక్ అనే ప్రాచీన చేనేత నైపుణ్యం గుజరాత్, రాజస్థాన్లలో రూపం పోసుకుని భారతదేశమంతా విస్తరించింది. ఈ చీరల మీద అద్దే కుర్రచ్ అద్దకాలు విభిన్నంగా ఉండి, చీరలకు సరికొత్త హంగులను తెచ్చిపెడతాయి. ఎరుపు మెరుపు అజ్రక్ చీరల్లో ఎరుపు రంగే ఎక్కువగా ఆకట్టుకుంటూ ఉంటుంది. కాబట్టే ఈ రంగు చీరలు ఎక్కువగా రూపొందుతూ ఉంటాయి. ఎరుపుతో పాటు నలుపు, నీలం రంగుల చీరలు, మిశ్రమ రంగులు చీరలు కూడా మహిళలను ఆకట్టుకుంటున్నాయి. చేనేత పనితనం, అందమైన అద్దకాల సమ్మేళనం వల్ల సృజనాత్మకతతో కూడిన అజ్రక్ చీరలు రూపొందుతున్నాయి. కలకాలం చెక్కుచెదరని రంగులు, అద్దకాలు, మెరుపు కోల్పోని జరీ ఈ చీరల ప్రత్యేకతలు. ఇలా సింగారించాలిఅజ్రక్ చీరలతో పాటు కుట్టించే జాకెట్టుతోనే చీర మొత్తానికి ఆకర్షణ చేకూరుతుంది. కాబట్టి సాదాసీదాగా కాకుండా, వినూత్నమైన తరహాలో జాకెట్లను కుట్టించుకోవాలి. జరీ అంచు చేతుల మీదకు వచ్చేలా, వెనకవైపు దోరీలు ఉండేలా కుట్టించుకోవాలి. కుందన్, పోల్కీ హారాలు, సంప్రదాయ ఆభరణాలు ఈ తరహా చీరలకు ఎంతో బాగా నప్పుతాయి.

ఫ్యాషన్ ఫ్యాషన్

# కళ్లకింద నలుపా.. తగ్గిద్దామిలా!



సమస్య చిన్నదైనా, పెద్దదైనా పరే.. కాస్త ఆలోచించడం మొదలుపెడితే ఓ పట్టాన నిద్రరాదు. ఇలా ఒకటి రెండు రాత్రులు సరిగా విద్రపోకపోతే చాలు... కళ్ల కింద నల్లటి వలయాలు వస్తాయి. ఇదే కాదు, ఒక్కోసారి పోషకాహార లేమి కూడా దీనికి కారణం కావొచ్చు. కానీ, ఒకసారి వస్తే మాత్రం ఓ పట్టాన తగ్గుముఖం పట్టవు. ఇలాంటప్పుడు సులువుగా పోయే ఈ సహజ చిట్కాలు పాటించండి. మీ సమస్య పరిష్కారం కావొచ్చు.

**బాదం నూనె:** విటమిన్‌క ఎక్కువగా ఉండే బాదం నూనె యాంటిల్ ఇన్ఫ్లమేటరీగా పనిచేసి కళ్లకింద వాపు తగ్గుతుంది. క్రమంగా చర్మ రంగునీ మెరుగుపర ుస్తుంది. అందుకే రోజూ నిద్రపోయే ముందు.... రెండు చుక్కలు రాసి మృదువుగా రెండు మూడు నిమిషాలైనా మర్దన చేయండి చాలు. ఫలితం కనిపిస్తుంది.

**టొమాటో,** నల్లటి వలయాల్ని తగ్గించే గుణం టొమాటోలకు ఉంది. సమాన పరిమాణంలో నిమ్మరసం, టొమాటో గుజ్జుని తీసుకుని కలుపుకోవాలి. ఈ రసాన్ని కళ్లకింద రాసుకుంటే నల్లటి వలయాలు దూరమవుతాయి. ఇలా రోజుకి రెండు సార్లు చేయగలిగితే మంచి ఫలితం కనిపిస్తుంది.

**టీ బ్యాగులు:** వాడేసిన టీ బ్యాగులను మరోసారి గోరువెచ్చని నీళ్లలో ముంచి తీసి వాటిని మూసిన కళ్లపై ఉంచుకోవాలి. ఇలా చేయడం వల్ల వాపు తగ్గుతుంది. నల్లటి వలయాలు దూరమవుతాయి. హాయిగానూ నిద్రపోవచ్చు. ఇలానే కీరదోస ముక్కల్ని ఉంచుకున్నా ఇన్స్టంట్గా ఉపశమనం లభిస్తుంది. □

# శ్వాసకోశ వ్యాధులు - క్షయ


ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

క్షయ అనే పదం లాటిన్ పదం. ఇది ట్యూబర్క్యులా మైకోబాక్టీరియం. ట్యూబర్కులోసిస్ అనే బాసిల్లైద్వారా కలిగే ఒక అంటువ్యాధి. ఇది ఊపిరితిత్తుల్ని ప్రభావితం చేయడమే కాకుండా ఇతర శ్వాసకోశవ్యాధుల్లో కూడా కన్పిస్తుంది. 33% మందిలో గుప్త క్షయవ్యాధిగా ఉండి. శ్వాసకోశవ్యాధులు వచ్చినపుడు అంటువ్యాధిగా మారే ప్రమాదం ఉంది. శ్వాసకోశ వ్యాధులు 10% మందిలో వస్తే ఇన్ఫెక్షన్స్ శ్వాసకోశవ్యవస్థలోని ఏదైనా భాగాన్ని ప్రభావితం చేయడం వల్ల అధిక మరణాలకి కారణమవుతుంది. ఇది దీర్ఘకాలిక శ్వాసకోశవ్యాధిగా కూడా మారవచ్చు. ప్రపంచవ్యాప్తంగా శ్వాసకోశవ్యాధిగా అనేక వ్యాధుల్లో ఇది ఒక సాధారణ మరియు ముఖ్యమైన కారణంగా పరిణమిస్తుంది. ఇది గాలి ద్వారా రోగులతో సన్నిహితంగా ఉన్నప్పుడు తుమ్మడం, దగ్గడం ద్వారా, ఉమ్మివేయడం ద్వారా కఫం ద్వారా వ్యాప్తిస్తుంది. ఇది స్త్రీలలో కన్నా పురుషుల్లోనే ఎక్కువగా కన్పిస్తుంది. ఇతర శ్వాసకోశ వ్యాధుల్లో క్షయ ఏవిధంగా పరిణమిస్తుందో తెలుసుకుందాం.

**.క్రానిక్ బ్రాంకైటిస్ :** ఇది పిల్లల్లో మరియు పెద్దల్లో కన్పించే సాధారణమైన వ్యాధి. బ్రాంకియల్ ట్యూబ్స్ యొక్క జిగురుపొరల వాపుని బ్రాంకైటిస్ అంటారు. దీన్నే ఛాతీ జలుబు అని అంటారు. దీనివల్ల శ్వాసనాళాల్లో అబ్స్ట్రక్షన్ ఏర్పడుతుంది. ఇది ఎక్కువగా పల్మోనరీ టి.బి.తో కలిసివస్తుంది. ఇది ధదూపపానం చేసేవారిలో వాతావరణ కాలుష్యంలో నివశించేవారిలో ఎక్కువగా కన్పిస్తుంది. దీని వల్ల ఎంఫైసిమా, సెకండరీ ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశముంది.



**ఎంఫైసిమా :** వీరిలో ఆల్వియోలై ఓవర్ ఇన్ఫ్లేట్ అయి ఉంటుంది. అల్వియోలై గోడల్లో డిస్ట్రక్టివ్ ఛేంజ్స్ ఉంటాయి. బ్రాంకోస్టెనోసిస్ వల్ల బ్రాంకస్లో అబ్స్ట్రక్షన్: ఏర్పడినపుడు టి.బి. వల్ల లోకలైజ్డ్ అబ్స్ట్రక్టివ్ ఎంఫైసిమా వస్తుంది. దీనివల్ల లంగ్ కొలాప్స్, ఫైబ్రోసిస్, నాన్ అబ్స్ట్రక్టివ్ పల్మోనరీ ఓవర్ ఇన్ఫ్లమేషన్ వంటి విషమ పరిస్థితులు ఏర్పడతాయి.

**బ్రాంక్టెక్టసిస్ :** ఇన్ఫెక్షన్ వల్ల బ్రాంఖియల్ వాల్స్ వీక్ కావడం వల్ల ప్లైరల్ ప్రెషర్ పెరిగి బ్రాంకియల్ వాల్స్ సాగినట్లవుతుంది. ఇది కోలప్స్, ఫైబ్రోసిస్ వల్ల జరిగే అవకాశముంది అంతేగాకుండా నరబాంభీయల్ స్ట్రిక్టర్, పారెన్కైమల్ డిసీజ్, ఎండో నరబాంబి.యల్ డిసీజ్ వచ్చినప్పుడు నరబాంక్టెక్టసిస్తో క్షయవ్యాధి ఉన్న ప్పుడు వస్తుంది. ఇది ఎక్కువగా ఊపిరితిత్తుల పైభాగంలో కన్పిస్తుంది.

**క్రానిక్ కార్పల్మోనెల్ :** పరైన్కైమల్ (ఊపిరితిత్తుల కణజాలం) వచ్చిన్నం వల్ల పల్మోనరీ వాస్కులారిటీ (రక్త సరఫరా తగ్గుతుంది. దీనివల్ల కుడి వెంట్రికిల్పై వత్తిడి ఏర్పడి పల్మోనరీ హైపర్టెన్షన్ వస్తుంది.

**బ్రాంకోజెనిక్ కార్సినోమా:** పల్మోనరీ ట్యూమర్స్ టి.బితో కలిసి వస్తాయి.

**న్యూమోనియా:** న్యూమోనియా రావడానికిదాదాపు 30 కారణం దీనివల్ల లంగ్అబ్సెస్ రెస్పిరేటరీ ఫెయిల్యూర్, సెప్సిస్ వంటి విషమ పిరిసనతులు ఏర్పడతాయి.

**సార్కయడోసిస్:** ఇది క్రానిక్ ఎపిథిలియాడ్ సెల్ గ్రాన్యులోనూ ఇది ఊపరిరితిత్తులు, లింఫ్నోడ్స్, లివర్ స్లీఎన్, ఎముకలు, చర్మంలో వస్తుంది. □

# ఆత్మస్తుతి..పరనింద

శ్రీమహావిష్ణువు అంశతో పృధువు, లక్ష్మీ ృదేవి అంశతో ఆయన అర్ధాంగిగా అర్చి ఆవిర్భవించారు.. పురోహితులు పృథువుకు చక్రవర్తిగా రాజ్యాభిషేకం చేశారు. ఆ రాజదంపతులకు శ్రీమహావిష్ణువు సుదర్శన చక్రాన్ని, పరమేశ్వరుడు అర్ధచంద్రాకార ఒరతో కూడినఖడ్గాన్ని, బ్రహ్మదేవుడు వేదమయ కవచాన్ని, సరస్వతీదేవి ముత్యాల హారాన్ని, వాయుదేవుడు స్వచ్ఛమైన తెల్లని వింజామరలను, ఇంద్రుడు కిరీటాన్ని, యముడు రాజదండాన్ని..

ఇలా దేవతలందరూ విశేష కానుకగా నిలిచారు. ఆ వైభోగాలతో పృథు చక్రవర్తి, ఆయన ధర్మపత్ని సింహాసనంపై రాజఠీవితో భాసిస్తున్నారు. ఇంతలో నందిమాగధులు సభలో ప్రవేశించారు. పొగడ్తలే పనిగా పెట్టుకొని పృథుచక్రవర్తిని అనేక విధాలుగా ప్రస్తుతించారు.

స్థితప్రజ్ఞుడైన ఆ చక్రవర్తి ఆ స్తోత్రాలను అలకించి చిరునవ్వు నవ్వుతూ వందిమాగధుల్లారా! నాలో సద్గుణాలు ఉంటే మీరు పొగడవచ్చు. కానీ అటువంటివి ఏవీ నాలో లేవు. మీ స్తుతులకు నేను అర్హుడిని కాను. ఇకముందు నాలో సద్గుణాలు కనిపిస్తే అప్పుడు కీర్తించండి అయితే భగవంతుడైన శ్రీమహావిష్ణువు సుగుణాలు అన్ని లోకాల్లో సుప్రసిద్ధాలు. మొదట ఆయన గుణాలను గానం చేయండి. సర్వ స్తోత్రాలకు అర్హుడు ఆయనే! పైస్థానంలో ఉన్నవారు సామాన్యులే అయినప్పటికీ.. వారికి మహాత్ములు ఆపాదించి పొగుడుతారు మీలాంటి వారు కానీ లేని గుణాలను చూపించడం ఎలా అనిపిస్తుందో? ఎదుటివారి మాటలు విని ఏ వ్యక్తి అయినా తనలో లేని గొప్పతనాన్ని గుర్తించి భ్రమపడితే, గర్వపడితే, అలాంటి మందమతిని చూసి అందరూ లోలోన నవ్వుకుంటారు. ఆ విధంగా అభాసుపాలవుతారు ఎప్పుడు కూడా నిర్మల మనసుతో ఉంటారు. అందరి పట్ల అభిమానం చూపిస్తారు. ఉదాత్తచిత్తులైన వారు ఆత్మస్తుతి, పరనింద దోషమని గుర్తించి వాటికి దూరంగా ఉంటారు. ఈ రెండు భగవంతుణ్ణి మనకు దూరం చేస్తుంది అంటూ వివరించాడు. శ్రీమద్భాగవతంలో సాక్షాత్తు పరమాత్ముడు పృథుచక్రవర్తి రూపంలో పలికిన

ఆధ్యాత్మికం

# ఆరోగ్యానికి అశ్వగంధ-టీ

టీ అంటే తేయాకుతో చేసేదే అనే రోజులు పోయాయి. ఆరోగ్య స్పృహ పెరగడంతో హెర్బల్ చాయ్లకు ప్రాధాన్యత పెరిగింది. వాటిలో ఈ అశ్వగంధ టీ ఒకటి. చిటికెడు అశ్వగంధ పొడి, రెండు తులసి ఆకులు, కాసిన్ని నీళ్ల తీసుకుని వేడి చేసి బాగా మరిగించాలి. అది కప్పు అయ్యాక వడకట్టి కాస్త తేనె కలిపి గోరువెచ్చగా తాగితే సరి. ఈ టీలో ఉండే ఔషధగుణాలు రోగనిరోధక శక్తిని పెంచి మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని ఆయుర్వేదశాస్త్రం చెబుతోంది. ముఖ్యంగా ఒత్తిడినీ, వాపుల్ని తగ్గించగలదట. జలుబు, శ్వాసకోస ఇబ్బందుల నుంచి తక్షణ ఉపశమనమూ కలిగిస్తుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ అధ్యయనం రుమటాయిడ్ ఆర్థరైట్స్తో బాధపడేవారికి చక్కటి పరిష్కారమని తెలియజేస్తోంది.



మరో పరిశోధన... దీన్ని తీసుకున్నవారిలో రక్తంలో గ్లూకోజ్ నిల్వలు తగ్గాన్ని గుర్తించింది. థైరాయిడ్, అడ్రినల్ గ్రంథుల పనితీరు మెరుగుపరిచి హార్మోన్ల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచగలదని చెబుతోంది. ఫైటో మెడిసిన్ జర్నల్లో ప్రచురితమైన మరో రిసెర్చ్... ఆశ్వగంధ టీని రోజూ తీసుకుంటూ ఉంటే.. ఆందోళన, డిప్రెషన్ అదుపులోకి వస్తుందని అంటోంది. ఇక, దీన్ని రాత్రిపూట తీసుకుంటే.. మంచి నిద్ర పడుతుందట. ఈ టీలో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల రక్తహీనత నివారణకూ సాయపడు తుందట. □

# తెలుసుకుందాం..

గర్భ ధారణ సమయంలో పిండ కోల్పోయినను బాగు కణాల (ఫేటల్ సెల్స్) తల్లి రక్తప్రవాహంలోకి, కణజాలాల్లోకి ప్రవేశిస్తా యట. అవే స్టెమ్ సెల్స్ పనిచేసి, పాడైపోయిన చేస్తాయట. మెదడు, రక్తం, చర్మం, కాలేయం... వంటివాటిల్లో ఈ కణాలు ఏళ్లతరబడి ఉండగలవట. దీన్నే 'ఫేటల్ మైక్రోచిమిరిణం' అంటారు. □

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
★ ఇటీవల తీసుకున్న పాస్పోర్ట్సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
★ ముగ్గులు క్లియర్గా, రంగులతో కనిపించాలి.
★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

Gmail: cheli@vaartha.com

# వణికించే పేస్ బౌలర్లు




బుమ్రా



రబడా



హర్షల్



దీపక్ చాహార్

## టైటిల్‌పైనే ఫ్రాంచైజీల లుక్

## ఐపిఎల్ కోసం పేస్ బౌలింగ్ బలోపేతం

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 టైటిల్ సాధించే దిశగా ఫ్రాంచైజీలు కసరత్తు చేస్తున్నాయి. ఇందులో భాగంగా పేస్ బౌలింగ్‌పైనే దృష్టిసారించాయి. 2025 సీజన్‌కు సిద్ధమైన జట్లు తమ బలహీనతలను తగ్గించుకునేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాయి. అయితే, కొన్ని జట్లు ప్రత్యేకంగా పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంలో సఫలమయ్యాయి. పేస్ బౌలర్లు భాగస్వామ్యాలను విడదీయడం, డెత్ ఓవర్లలో నియంత్రణను కల్పించడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఈ కారణంగా పేస్ అటాక్ పటిష్ఠత ఐపీఎల్ విజయానికి ఎంతో కీలకం కానుంది. ఐపీఎల్-2025 సీజన్‌కు గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తమ పేస్ బౌలింగ్ విభాగాలను గణనీయంగా బలోపేతం చేశాయి. గుజరాత్ సిరాజ్, రబడా, కృష్ణలతో ముందడుగు వేసింది. ముంబై, బుమ్రా, బౌల్ట్, చాహర్‌లతో పటిష్ఠతను అందుకుంది. హైదరాబాద్ కమిన్స్, షమీ, హర్షల్‌లతో తమ దాడిని సమతుల్యంగా ఉంచింది. వచ్చే ఐపీఎల్ టోర్నమెంట్‌లో వీరి ప్రదర్శన కీలకంగా మారనుంది. గుజరాత్ ఈ సీజన్‌లో పేస్ విభాగాన్ని గణనీయంగా మెరుగుపరిచింది. గత సీజన్‌లో వారి పేస్ బౌలింగ్ విభాగం బలహీనంగా కనిపించగా, ఈసారి మహ్మద్ సిరాజ్, కగిసో రబడా, ప్రసిద్ధ్ కృష్ణల చేరికతో దాన్ని బలపరిచింది. అదనంగా గెరాల్డ్ కోయెట్జీ, ఇషాంత్ శర్మ, అర్షద్ ఖాన్‌లను బ్యాకప్‌లుగా తీసుకుని మరింత దృఢంగా కనిపిస్తోంది. సిరాజ్, రబడా పవర్‌ప్లేలో ముమ్మర దాడిని ప్రారంభిస్తే, కృష్ణ మద్దతుగా నిలుస్తారు. డెత్ ఓవర్లలో కూడా ఈత్రయం బాగా రాణించగలదు, అందువల్ల గుజరాత్ పేస్ దాడి సమతుల్యంగా ఉంటుంది. అలాగే గతంలో జస్ప్రీత్ బుమ్రాపై ఎక్కువగా ఆధారపడ్డ ముంబై, ఈసారి ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్‌లను జట్టులో చేర్చింది.

హార్దిక్ పాండ్యా కూడా పేస్ విభాగానికి సమతుల్యతను అందించి, బలాన్ని పెంచాడు. రీస్ టోప్లీ, లిజాద్ విలియమ్స్ వంటి బ్యాకప్‌లతో జట్టు మరింత పటిష్ఠంగా ఉంది. బుమ్రా, బౌల్ట్, చాహర్ పవర్‌ప్లేలో అద్భుతంగా రాణించగలరు, ఇక డెత్ ఓవర్లలోకూడా వారి ప్రదర్శన విశ్వసనీయంగా ఉంటుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే ఐపిఎల్‌లో బౌలింగ్ ఎటాక్ అనగానే గుర్తొచ్చే మొదటి పేరు హైదరాబాద్. ఈ సీజన్‌లో దూకుడు బ్యాటింగ్ లైనప్‌తో పాటు గట్టి పేస్ అటాక్‌ను రూపొందించింది. పాట్ కమిన్స్‌ను నిలుపుకుని, మహ్మద్ షమీ, హర్షల్ పటేల్‌లను జట్టులో చేర్చింది. షమీ, కమ్మిన్స్ పవర్‌ప్లేలో కీలక పాత్ర పోషిస్తే, డెత్ ఓవర్లలో హర్షల్ పటేల్ కీలకంగా వ్యవహరిస్తారు. షమీ, హర్షల్ ఇద్దరూ గతంలో పర్పుల్ క్యాప్ విజేతలు కావడం, జట్టుకు గొప్ప అనుభవాన్ని తెచ్చిపెట్టింది.

బ్రైడాన్ కార్సే, జయదేవ్ ఉనద్కట్, సిమర్‌జీత్ సింగ్ వంటి బ్యాకప్‌లతో సన్‌రైజర్స్ పేస్ అటాక్ మరింత బలంగా కనిపిస్తోంది. ఈ మూడు జట్లు తమ పేస్ బౌలింగ్ విభాగాలను పటిష్టం చేయడం ద్వారా ఐపీఎల్ 2025లో విజయవంతమైన ప్రదర్శన కోసం సిద్ధంగా ఉన్నాయి. టోర్నమెంట్‌లో ఈజట్ల పేస్ బౌలింగ్ ఎలా ప్రభావం చూపుతుందో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది.



## జూనియర్ మహిళల ఆసియా కప్

# భారత్ జట్టు ఖరారు


### తెలంగాణ, ఆంధ్ర అమ్మాయిలకు చోటు

### 15న తొలి పోరులో పాకిస్థాన్‌తో ఢీ

**న్యూ ఢిల్లీ:** జూనియర్ మహిళల ఆసియా కప్‌లో పాల్గొననున్న భారత అండర్-19 జట్టును ఖరారు చేస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. కౌలాలంపూర్ వేదికగా ఈ నెల 15 నుంచి 22 వరకు జూనియర్ మహిళల ఆసియా కప్ జరగనుంది. ఈ జట్టులో తెలంగాణకు చెందిన గొంగడి త్రిష, కేసరి ధృతి, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి షబ్నమ్ చోటు దక్కించుకున్నారు. సెలెక్షన్ కమిటీ 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. నికీప్రసాద్ భారత జట్టుకు సారథ్యం వహించనుండగా, తసనికా చాల్కె వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. అండర్-19 ప్రపంచ కప్‌లో ఆడిన అనుభవం ఉన్న త్రిషతో పాటు మహిళల ఐపిఎల్లో గుజరాత్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న షబ్నమ్ ఇందులో చోటు దక్కించుకున్నారు. కాగా బంగ్లాదేశ్, శ్రీలంక, మలేసియా గ్రూప్-బిలో ఉన్నాయి. టోర్నీ ఆరంభ పోరులో ఆదివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత జట్టు తలపడుతుంది. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన రెండేసి జట్లు సూపర్-4కు అర్హత సాధించనున్నాయి. అందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఈ నెల 22 జరగనున్న ఫైనల్లో తలపడనున్నాయి. ఇక భారత జట్టులో నికీప్రసాద్ (కెప్టెన్), సనికా చాల్కె (వైస్ కెపెన్ట్), గొంగడి త్రిష, కమలిని, భావిక అహిరె, ఈశ్వరి అవాసరె, మిథిలా వినోద్, జోషిత, సోనమ్ యాదవ్, పరుణిక సిసోడియా, కేసరి ధృతి, ఆయుషి శుక్లా, అనందిత కిషోర్, షబ్నమ్, నందన. స్టాండ్‌బైలుగా హర్లీగాలా, హ్యాపీ కుమారి, గగులోత్ కావ్యశ్రీ, గాయత్రి ఉన్నారు.

## జనవరిలో ఐఎస్‌పిఎల్ సీజన్ 2

### వేలంలో 20.50 లక్షలతో అభిషేక్ ముంబై సొంతం



**న్యూ ఢిల్లీ:** ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐఎస్‌పిఎల్)-2025, రెండో సీజన్‌కు రంగం సిద్ధమైంది. వచ్చే జనవరి 26 నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జరిగే టోర్నీ కోసం ముంబైలో ఆటగాళ్ల వేలంపాట నిర్వహించారు. ఇందులో లుధియానాకు చెందిన అభిషేక్ కుమార్ దాల్హోర్‌ను రికార్డు స్థాయిలో 20.50 లక్షల రూపాయలకు ముంబై మాజీ జట్టు సొంతం చేసుకుంది. లీగ్‌కు ఎంపికైన అతి పిన్న వయసు (15 ఏండ్లు) ప్లేయర్‌గా శ్రీనగర్‌కు చెందిన షరిక్ యాసిర్ నిలిచాడు. దేశంలోని 55 నగరాల నుంచి దాదాపు 30 లక్షలకు పైగా ప్లేయర్లు దరఖాస్తు చేసుకోగా, 350 మందికి వేలంలో అవవకాశం లభించింది. ఇందులో నుంచి 96 మంది ప్లేయర్లను ఆయా ఫ్రాంచైజీలు ఎంపిక చేసుకున్నాయి. హైదరాబాద్ నుంచి ప్రముఖ సినీ నటుడు రామ్‌చరణ్ యాజమాన్యంలో ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్ పోటీపడుతున్నది.



## గెలిచి నిలిచిన గాయత్రి-ట్రెసా జోడీ

**న్యూ ఢిల్లీ:** బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత్ జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ తొలి విజయం నమోదు చేసుకుంది. మొదటిసారి ఈ టోర్నీకి అర్హత సాధించిన గాయత్రి-ట్రెసా జంట తొలి లీగ్ మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ జోడీ చేతిలో ఓడినా, రెండో మ్యాచ్‌లో తిరిగి పుంజుకుంది. గ్రూప్ ఎలో భాగంగా చైనాలోని హాంగ్జౌలో జరిగిన పోరులో గాయత్రి-ట్రెసా ద్వయం 21-19, 21-19తో ప్రపంచ ఆరో ర్యాంకర్, మలేసియాకు చెందిన పియర్లీటాన్-థీనా మరళీధరన్ జంటపై గెలుపొందింది. 46 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో మలేసియా జోడీ ఒకదశలో వరుసగా 6 పాయింట్లు సాధించి ఆధిక్యం కనపర్చే ప్రయత్నం చేయగా, భారత్ జంట కీలక సమయాల్లో విజృంభించి గేమును సొంతం చేసుకుంది. అలాగే రెండో గేమ్‌లోనూ ఆధిక్యం చేతులు మారుతూ సాగినా, చివరకు గాయత్రి-ట్రెసా జంటనే విజయం వరించింది

## ప్రొ కబడ్డీలో తెలుగు టైటాన్స్ ఓటమి

### 27-33 తేడాతో దబంగ్ ఢిల్లీ గెలుపు



**న్యూ ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ సీజన్లో తెలుగు టైటాన్స్ జట్టు ఖాతాలో మరో పరాజయం చేరింది. పూణేలో జరిగిన పోరులో తెలుగు టైటాన్స్ 27-33 పాయింట్ల తేడాతో దబంగ్ ఢిల్లీ చేతిలో ఓటమిపాలైంది. టైటాన్స్ తరఫున విజయ్ మలిక్ 10 పాయింట్లు, ఆశిష్ నర్వాల్ 8 పాయింట్లు సాధించారు. దబంగ్ ఢిల్లీ తరఫున స్టార్ రెయిడర్ నవీన్ కుమార్ 11 పాయింట్లతో రాణించగా, ఆశు మలిక్ 9 పాయింట్లతో అతడికి సహకరించాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లోన ఢిల్లీ 21 రెయిడ్ పాయింట్లు సాధించగా, టైటాన్స్ 20 రెయిడ్ పాయింట్లు సాధించింది.

అయితే టైటాన్స్ రెండుసార్లు ఆలౌటై ప్రత్యర్థికి 4 పాయింట్లు సమర్పించుకోగా ఢిల్లీ జట్టు ఒకేసారి ఆలౌటైంది. తాజా సీజన్లో 19 మ్యాచ్ ఆడిన టైటాన్స్ 10 విజయాలు, 9 పరాజయాలతో 55 పాయింట్లు ఖాతా లో వేసుకొని ఆరో స్థానంలో నిలిచింది. ఇక దబంగ్ ఢిల్లీ 18 మ్యాచ్‌లు ఆడగా, 9 విజయాలు, 5 పరాజయాలు, 4 టైలతో 61 పాయింట్లు సాధించి రెండో స్థానానికి ఎగబాకింది.

కాగా యూపీయోధాస్, బెంగాల్ వారియర్స్ మధ్య జరిగిన మరో మ్యాచ్ 31-31 పాయింట్లతో టైగా ముగిసింది. యూపీ యోధాస్ తరఫున గగన్ గౌడ 11 పాయింట్లతో రాణించగా, బెంగాల్ వారియర్స్ తరఫున ప్రణయ్ 10 పాయింట్లతో సత్తాచాటాడు. పాయింట్ల పట్టికలో యూపీ యోధాస్ 59 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరగా, బెంగాల్ వారియర్స్ 40 పాయింట్లతో 9వ స్థానంలో ఉంది.

# ఆరోసారి ఫోర్బ్స్ జాబితాలో నిర్మలమ్మ

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. 2024 సంవత్సరానికి గానూ ప్రపంచంలోనే అత్యంతశక్తిమంతమైన మహిళల జాబితాను ఫోర్బ్స్ తాజాగా ప్రకటించింది. ఇందులో వరుసగా ఆరోసారి నిర్మలమ్మకు చోటు లభించింది. భారత్ నుంచి మొత్తం ముగ్గురు మహిళలు ఈ జాబితాలో ఉండగా, వారిలో ఆర్థిక మంత్రి (నిర్మలా సీతారామన్) అగ్రస్థానంలో ఉండటం విశేషం. ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. ఆమె 32వ స్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇక, భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ చైర్పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా (రోష్నీ నాడార్ మల్హోత్రా) ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. ఈమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజూందర్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. ఆమె కూడా శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు. ఇక, ఈ జాబితా కమీషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ మరోసారి అగ్ర స్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. బిలేట్స్ మాజీ భార్య మిలిందా. ఫ్రెంచ్ గేట్స్ (8వ స్థానం), అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి స్కాట్ (3వ స్థానం), ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ (23వ స్థానం) వంటి వారు ఈ జాబితాలో ఉన్నారు.



భారత్‌ని తొలి, పూర్తిస్థాయి ఆర్థికమంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాక ముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివన్‌దార్ కుమార్తె రోష్నీ నాడార్ మల్హోత్రా, జులై 2020లో హెచ్‌సీఎల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వ్యూహాత్మక నిర్ణయాలతో కంపెనీని ఆగ్ర పదంలో నడిపిస్తున్నారని ఫోర్బ్స్‌ని ప్రకటించింది. 1978లో కిరణ్ మజుందర్ షా బయోకాన్ను నెలకొల్పారు. ఆ తర్వాత కాలంలో ఆమె భారత్‌లో అత్యంత సంపన్న మహిళల్లో ఒకరుగా ఎదిగారు. బయోకాన్కు మలేషియాలోని జోహార్‌లో ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ పరిశ్రమ ఉంది.

## మహిళల కోసం 'ఉబేర్ మోటో ఉమెన్'

**వాషింగ్టన్, డిసెంబరు 13:** అమెరికన్ కంపెనీ ఉబేర్ తాజాగా మహిళలకు ఒక గుడ్ న్యూస్ అందించింది. బెంగళూరులో మహిళలకు మాత్రమే బైక్ రైడ్స్ అందించడం ఇదే తొలి సారి. ఉబేర్ ఒక ప్రకటనలో ఈఆన్‌డిమాండ్ టూవీలర్ సర్వీస్ మహిళలను మహిళా డ్రైవర్లతో కలుపుతుందని ఇంకా మహిళల భద్రత అలాగే అవసరాలను తీర్చడానికి రూపొందించారు. దీనితో పాటు మహిళా డ్రైవర్లకు డబ్బు సంపాదించడానికి ఒక అవకాశం కూడా లభిస్తుంది అని తెలిపింది. మహిళా రైడర్లు, డ్రైవర్ల నుండి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ సర్వీస్ ప్రారంభించినట్లు కంపెనీ తెలిపింది. ఉబేర్ మోటో ఉమెన్ అనేది మహిళా డ్రైవర్‌లతో ప్రయాణించడానికి ఇష్టపడే మహిళలకు సురక్షితమైన, అనుకూలమైన అప్షన్. ఉబేర్ ఇండియా అండ్ దక్షిణాసియా రీజినల్ బిజినెస్ ఆపరేషన్స్ హెడ్ అభిషేక్ పాధ్యే మాట్లాడుతూ ఉబేర్ మోటో ఉమెన్‌తో మేము మహిళలకు సురక్షితమైన ఇంకా సౌకర్యవంతమైన రైడ్ అప్షన్ అందించడమేకాకుండా భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగంలో పోటీపడేలా మహిళా డ్రైవర్‌లకు అవకాశం కల్పిస్తున్నాము. అలాగే మొబిలిటీసెగ్మెంట్లలో డబ్బు సంపాదించే అవకాశాన్ని కూడా అందిస్తోందని అన్నారు. బెంగళూరులోని అన్ని ప్రముఖప్రాంతాల్లో 'ఉబేర్ మోటో ఉమెన్' అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది. ఉబర్‌రైడర్స్ ప్రయాణ వివరాలను రియల్‌టైం ట్రాకింగ్ చేసేందుకు ఐదు కాంటాక్ట్స్‌కి షేర్ చేయవచ్చు. అయితే యూజర్ ప్రైవసీ రక్షించడానికి ఫోన్ నంబర్స్ అలాగే డ్రాప్‌ఆఫ్ లొకేషన్‌లు గుర్తించకుండా చేస్తుంది. ఉబేర్ ప్రోయాక్టివ్ సెక్యూరిటీ రైట్ చెక్స్, లాంగ్ స్టెప్స్, మిడ్‌వే డ్రాప్స్ లేదా రూట్ చేంజెస్ వంటి సమస్యలని మాని టర్ చేస్తుంది అలాగే అవసరమైనప్పుడు సహాయం అందిస్తుంది. మహిళా రైడర్లు ఇంకా డ్రైవర్లు ఉబేర్ 24/7 సేఫ్టీ హెల్ప్‌లైన్‌కు యాక్సెస్ పొందుతారు, ఇంకా అవసరమైతే మహిళలకు అత్యవసర సహాయాన్ని కూడా అందిస్తుంది. మరోవైపు ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై సహా హైదరాబాద్ వంటి ఇతర ప్రముఖ నగరాల్లో కూడా ఈ సర్వీస్ తీసుకురావాలని కంపెనీ చూస్తుంది. మహిళల భద్రత ఉబేర్ మోటో విమెన్ సురక్షి తమైన ప్రయాణాన్ని అందించడానికి కంపెనీ లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన సేఫ్టీ ఫీచర్స్ ఉపయోగిస్తుంది.



## భారీ లాభాల్లోకి స్టాక్ సూచీలు

**ముంబై, డిసెంబరు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం భారీ నష్టాల్లోకి జారుకున్న సూచీలు, మళ్లీ అంతే బలంగా పుంజుకొన్నాయి. ఉదయం 1100 పాయింట్లకుపైగా నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్ చివరికి 840 పాయింట్లు పెరిగి 82,133.12 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 219.60పాయింట్లు పెరిగి 24,768.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.79గా ఉంది. టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్ టెల్, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌ధర 73.94డాలర్లు, బంగారంఔన్సు 2,688డాలర్ల వద్ద కొనసాగింది.



# అమెజాన్ రూ.8.3 కోట్లు విరాళం

# వాణిజ్యం

**వాషింగ్టన్, డిసెంబరు 13:** కొద్ది రోజుల్లో అమెరికా అధ్యక్ష పీఠాన్ని అధిరోహించనున్న డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకార నిధికి అమెజాన్ ఒక మిలియన్ డాలర్లు(రూ.8.3 కోట్లు) విరాళంగా ఇవ్వాలని యోచిస్తోంది. తన ప్రైమ్ వీడియో సర్వీస్లో ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కూడా ప్రసారం చేయనుందని కంపెనీ ప్రతినిధి ఇప్పటికే ధ్రువీకరించారు. ఇందుకోసం అమెజాన్ మరో రూ.8.3 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ నేపథ్యంలో త్వరలో దికోస్ ట్రంపును కలవబోతున్నట్లు కూడా వార్తలొస్తున్నాయి. ఇప్పటికి ఛైర్మన్ మార్క్ జూకర్‌బర్గ్ ఇటీవల ట్రంప్ నివాసంలో కలిసి తన ప్రమాణ స్వీకార నిధికి ఒక మిలియన్ డాలర్లను విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. కాబోయే అధ్యకుడితో తమ సంబంధాలను మెరుగుపరచుకునేందుకు ప్రధాన టెక్ కంపెనీలు ప్రయత్నిస్తున్నట్లు తెలిస్తుంది. కాగా, ట్రంప్ తన మొదటి పదవీకాలంలో అమెజాన్ను విమర్శించారు. గతంలో బెజోస్కు చెందిన వాషింగ్టన్ పోస్ట్ రాజకీయ కవరేజీపై ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. 2019లో ట్రంప్ మొదటి హయాంలో పెంటగాన్ కాంట్రాక్టుకు సంబంధించి అమెజాను విరుద్ధంగా వ్యవహరించారనే వాదనలున్నాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బిజోస్ న్యూయార్క్‌లో జరిగిన డీల్ బుక్ సమ్మిట్లో మాట్లాడుతూ ట్రంప్ రెండోసారి అధికారంలోకి రావడంపై సంతోషంగా ఉన్నానని చెప్పారు. ప్రస్తుతం ఆయన అనుసరిస్తున్న ప్రణాళికలను సమర్థిస్తున్నట్టు తెలిపారు. 2021జనవరి 6న అమెరికా కేపిటల్ భవనంపై జరిగిన దాడి తర్వాత ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను నిలిపేస్తున్నట్లు మెటా ప్రకటించింది. 2023 ప్రారంభంలో కంపెనీ తన ఖాతాను పునరుద్ధరించింది.



## ఐదేళ్లలో 8వేల మారుతి సర్వీసింగ్ కేంద్రాలు

**ముంబై, డిసెంబరు 13:** వాహన తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా దేశవ్యాప్తంగా సర్వీసింగ్ కేంద్రాలను విస్తరిస్తోంది. 2030-31 నాటికి మొత్తం 8,000 టచ్ పాయింట్లు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా చేసుకున్నట్టు సంస్థ ఎండీ, సీఈవో హిసాటీ టాకేయూచీ తెలిపారు. నెక్సా 500వ టచ్ పాయింట్‌ను కంపెనీ తాజాగా ప్రారంభించింది. నెక్సా, అరీనా బ్రాండ్లలో మారుతీ సుజుకీ ఇండియాకు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5,240 సర్వీసింగ్ కేంద్రాలు ఉన్నాయి. కస్టమర్లకు సౌలభ్యం, ఉత్తమ కారు యాజమాన్య అనుభవాన్ని స్థిరంగా అందించడమే మా లక్ష్యం. వినియోగదార్లకు దగ్గరవ్వాలి. అక్కడ మారుతీ సుజుకీ సర్వీస్ టచ్‌పాయింటిని కనుగొనగలమన్న భరోసా వారికి ఉంటుంది. వార్షిక తయారీ పథకం, అమ్మకాలను ప్రణాళికలు పెంచడానికి ప్రణాళిక చేస్తున్నందున సర్వీస్ నెట్‌వర్కు ఏకకాలంలో బలోపేతం చేస్తాం అని టాకీయూచీ వివరించారు. మారుతీ సుజుకీ తన మొదటి నెక్సా సర్వీస్ సెంటర్‌ను 2017 జూలైలో ప్రారంభించింది. 2023-24లో 90 కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఒక సంవత్సరంలో ఇదే అత్యధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కంపెనీ కొత్తగా 78 నెక్సా సర్వీస్ టచ్‌పాయింట్లను తెరిచింది. 500ల సర్వీస్ టచ్పాయింట్ల మైలురాయిని 7 సంవత్సరాల 5 నెలల వ్యవధిలో చేరుకుంది.




## ఆర్‌బిఐకి బాంబు బెదరింపులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరోసారి బాంబు బెదరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదరింపులు వచ్చాయి. మెయిల్‌లోని సందేశం మొత్తం రష్యన్ భాషలో ఉందని ఆర్‌బిఐ తెలిపింది. నెల వ్యవధిలో ఇలాంటి సంఘటన జరగడం ఇది రెండోసారి. బెదరింపులకు పాల్పడిన వ్యక్తిపై ముంబైలోని మాతా రమాబాయి మార్గ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. నిందితుడిని పట్టుకొనేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని బ్యాంకు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, ఈ యేడాది నవంబరు 16న ఆర్‌బిఐకి కస్టమర్ కేర్ నంబర్‌కు బాంబు బెదరింపు కాల్ వచ్చింది. ఆ సమయంలో కాల్ చేసిన వ్యక్తి లష్కరే తోయిబా సిఇఒగా తనను తాను పేర్కొన్నారు. బెదరించే ముందు ఫోన్‌లో పాట పాడినట్లు తెలిసింది. లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ 2008లో ముంబైలో దాడులకు పాల్పడిన విషయం విదితమే. ఇది భారత్‌లోనే అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.